

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

3-2-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 3 పేజీలు: 12 వెల: 6.50



తిరుమలలో రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు 3లో

ఢిల్లీలో ఆప్, బిజెపి పోటా పోటీ నిరసనలు 5లో


# కేన్సర్ కలవరం ..భారత్‌లో 14 లక్షలు పైగా కొత్త కేసులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** భారత్‌లో 2022 కేన్సర్‌కు సంబంధించిన 14 లక్షలకు పైగా కొత్త కేసులు నమోదైనట్లు 'డబ్ల్యూ హెచ్‌వో' గణాంకాలు చెబుతున్నాయి. అదే ఏడాదిలో ఈ వ్యాధి కారణంగా 9లక్షల మంది పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తేలింది. మెత్తం కేసుల్లో రొమ్ము క్యాన్సర్లు ఎక్కువగా(1.92)గా వెలుగు చూశాయి. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా రెండు కోట్ల కేసులు నమోదు కాగా, 97 లక్షల మరణాలు సంభవించాయి. భారత్‌లో పురుషుల్లో పెదవి, నోరు, ఊపిరితిత్తులు అన్నవాహిక క్యాన్సర్లు ఎక్కువగా నమోదయ్యాయి. మహిళల విషయంలో రొమ్ము, గర్భాశయ ముఖద్వారా (సర్వైకల్), అండాశయానికి సంబంధించినవి అధికంగా వెలుగు చూశాయి. అత్యధిక మరణాలకూ ఈ రకాలే కారణమైనట్లు డబ్ల్యూహెచ్‌వోకు చెందిన 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్‌రిసెర్చ్ ఆన్ కాన్సర్ అంచనావేసింది. దేశంలో 75 ఏళ్లలోపు వారు ఈ వ్యాధి బారిన పడే ప్రమాద 10.6 శాతంగా తేలింది. మరణాల ముప్పు7.2గా నమోదైంది. ప్రపంచ వ్యాప్తంగా 20 శాతం, 9.6శాతంగా ఉన్నాయి.ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురిలో ఒకరు దీని బారిన పడే అవకాశం ఉంది. తొమ్మిది మంది పురుషుల్లో ఒకరు ,12 మంది మహిళల్లో ఒకరు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. 2022లో ప్రపంచ వ్యాప్తంగా మూడింట రెండొంతుల కొత్త కేసులకు, మరణాలకు ప్రధానంగా 10రకాలే కారణమయ్యాయి. మొత్తం దేశాల్లో 185దేశాల్లో 36 రాకల కాన్సర్ల డేటాను ఐఏఆర్‌సీ విశ్లేషించింది. ప్రపంచ వ్యాప్తంగా ఊపిరితిత్తుల క్యాన్సర్లు ఎక్కువగా సంభ వించాయి. మొత్తం కొత్త కేసుల్లో ఇవే 12.4 శాతం మర ణంలో 19శాతం. కొత్త కేసులో 11.6శాతం తో రెండోస్థానం రొమ్ము క్యాన్సర్ ఉంది. 'సర్వైకల్ 'ఎనిమిదో స్థానంలో ఉంది. మరణాల్లో ఈ రకానిది తొమ్మిదో స్థానం 3.48 లక్షలు. క్యాన్సర్, పాలియేటివ్ సంరక్షణ సేవలకు ప్రభుత్వం తగినంత తోడ్పాడు అందించడం లేదని డబ్ల్యూహెచ్‌వో ఆరోపించింది.



శుక్రవారం న్యూఢిల్లీలో దీక్ష చేస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల, నాయకులు

# ప్రత్యేక హోదా ఇకనైనా ఇవ్వండి

## ఢిల్లీలో షర్మిల దీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా,విభజన హామీల అమలు కోరుతూ ఏపీపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో దీక్ష చేపట్టారు.ఏపీ భవన్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట రాష్ట్ర కాంగ్రెస్‌నేతలతో కలిసి దీక్ష చేసారు.ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ ఏపీకి 10యేళ్ళ పాటు ప్రత్యేక హోదా కొనసాగిస్తున్నారు.తిరుపతిలో జరిగిన సభలో ప్రధాని నరేంద్రమోడీ ఈ మాట చెప్పారు.విభజనచట్టంలోని హామీలను ఎందుకు ఇప్పటికీ నెరవేర్చలేదన్నారు.దుగ్గరాజపట్టణం పోర్టు నిర్మిస్తామన్నారు. సీమాంధ్రను స్వర్ణాంధ్ర చేస్తామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రజలకు మాటిచ్చారు.ఇచ్చిన హామీలన్ని ఏమయ్యాయని కాంగ్రెస్ పార్టీ,ఏపీ ప్రజలు తరపున తాను అడుగుతున్నా,ఇవాళ రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిం దన్నారు. కేవలం ఓటు బ్యాంకు కోసం ఏవేవె మాయ మాటలు చెప్పి, వాటిలో ఏ ఒక్కటి నేరవేర్చ లేదన్నారు.చివరకు విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తూ మరోసారి ఏపీ >>2

# ఎస్సీ, ఎస్టీలకు వెన్నుదన్నుగా ఉంటాం



## అత్యాచారం, హత్యకు గురైనవారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం

## బాధితులకు రూ.10లక్షల పరిహారం

## ఎస్సీ, ఎస్టీల కాలనీల పరిశీలనకు కలెక్టర్లు, ఎస్పీలు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ.ఎస్టీ వర్గాల సామాజిక పరిరక్షణ కోసం పూర్తి స్థాయి కార్యచరణను ప్రభుత్వం చేపట్టింది.ఈ విషయంలో అత్యంత పకడ్బందిగా వ్యవహరించాలని సీఎం జగన్ పోలీసుశాఖ,సాంఘిక సంక్షేమశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ చట్టానికి సంబంధించి ఆయన అధికారులతో మౌఖికంగాను,వర్చువల్‌గాను పలు అంశాలపై చర్చించారు.రాజ్యాంగం పట్ల మనం అపారగౌరవంతో ఉన్నామన్నారు.బాబా సాహేబ్ అంబేద్కర్ స్పూర్తితో మనం రాజ్యాంగ నిర్దేశిత చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. విజయ వాడలోని అంబేద్కర్ శిలాశిల్పం స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ మన పాలనా విధానాలకు నిదర్శనమన్నారు.గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మ గౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు. వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా,నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు.ఎస్సీ ఎస్టీ అతా  ్యచార నిరోధక చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు.ఎస్సీ,ఎస్టీల పట్ల అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు.ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.అయితే తమ ప్రభుత్వం ఇకపై ఈ శోచనీయ పరిస్థితులుండవన్నారు. జరిగిందేదో జరిగిపోయిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామనా న్నరు.ఇప్పటికి విపక్షం బుద్ధి మారలేదన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పుటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్ర క్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లును సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు.ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు.ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలనా న్నరు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్ధం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో బాధితులకు రూ.10లక్షల నష్ట పరిహారం ఇస్తున్న ఎకైక ప్రభుత్వం దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ అని ప్రశంసించారు.ఆరేళ్ళ డేటాను చూస్తే 2021లో ఎస్సీ,ఎస్టీల హత్య కేసుల్లో కేసుల్లో భారీ తగ్గుదల కన్పించిందన్నారు.అత్యాచార కేసుల్లో(376ఐపిసి) 20శాతం వరకు తగ్గుదల కన్పించిందన్నారు. ఆస్తులకు నిప్పుపెట్టిన కేసుల్లో 46శాతానికిపైగాఇతర ఐపీసీ కేసుల్లో 11శాతంపైగా ఎస్సీ,ఎస్టీ 18శాతం పైగా తగ్గుదల కన్పించిందన్నారు. గతంలో ఈ కేసుల దర్యాప్తుకు 178 నుంచి 264 రోజులు పట్టేదన్నారు ఈ కేసులను 50 రోజుల్లో పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఆయా కేసుల్లో చార్జీ షీటు నమోదులో 55శాతం కుడాలేని పరిస్థితులున్నాయన్నారు..ఎస్టీ,ఎస్సీ అత్యాచార నిరోధక చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసు శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభు త్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు. తమ ప్రభుత్వం అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు.ఎన్నికల ప్రణాళికల్లో ఇచ్చిన హామీలు నేంవేరు స్తుందన్నారు.ఎస్సీలకు,ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహరించిందన్నారు.అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని >>2



విజయవాడలో నిర్మాణంలో ఉన్న రివర్‌ఫ్రంట్ పార్కు

# విజయవాడలో రివర్ ఫ్రంట్ పార్కు

## రూ.12.3 కోట్లతో ఏర్పాటు

**విజయవాడ.ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయ రాజధాని విజయవాడకు కొత్త శోభను తీసుకుని వచ్చే దిశలో నగర పాలక సంస్థ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రూ.12.3కోట్లుతో బెజవాడ కృష్ణానది తీరంలో రివర్ ఫ్రంట్ పార్కును నిర్మిస్తోంది. నది తీరంలో ఆహ్లాదకర వాతావరణంలో పర్యాటకులను విశేషంగా ఆకర్షించే దిశలో ఈ ఉద్యాన వనం నిర్మాణ సువిశాల స్థలంలో నిర్మిస్తున్నారు.పార్కు నిర్మాణం పనులు అత్యంత వేగవంతంగా జరుగుతుంది. కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వరసగర్ డీపీ స్టేషర్ వరకు 1,25 కిలోమీటరు పొడువులన రిటర్నింగ్‌వాల్‌ను అనుసరించి పార్కు నిర్మాణం జరుగుతుంది.ఇందులో రూ.7.8కోట్లు నగరపాలక సంస్థ రూ.4.5 కోట్లు అర్బన్ గ్రీనరీ నిధులు వినియోగిస్తున్నారు.రిటైనింగ్‌వాల్ వద్ద పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవ దానికి పనులు త్వరితగతిన సాగుతున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీకెనాఫి,వాకింగ్, సైక్లింగ్ ట్రాక్,రోడ్లు,బెస్మెంట్ పనులు వేగంగా జరుగుతున్నాయి.ఇప్పటికై రిటైనింగ్ వాల్ వెంట ఫిల్లింగ్ చేసారు.రక్షణగోడ వెంట 21 మీటర్లు వెడల్పుతో ఆ ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, 19మీటర్లు మేరకు బండ్(కట్ట) తీర్చిదిద్దుతున్నారు.విజయవాడ నగంవాసులకు ,పర్యాటకులకు కృష్ణమ్మ చెంత ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరే అవకాశం కలుగనుంది. నది వెంట గ్రీనరీతో కృష్ణమ్మ అందాలు ఇక ప్రజలకు కనువిందు చేయనున్నాయి.పార్కులో నడకదారి, సైక్లింగ్, పార్కులో ఓపెన్ జిమ్,రాత్రి వేళల్లో మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు.దీనిని త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ తెలిపారు.

# 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

## విశాఖ చేరిన రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

## నేవల్‌డాక్‌యార్డులో ఏర్పాట్లు పర్యవేక్షించిన నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ హరికుమార్




**జ్ఞానాపురం ,ఫిబ్రవరి 2 , ప్రభాతవార్త:** తూర్పు నావికాదళం ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం కమీషనింగ్ చేయనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ విశాఖపట్టణం చేరుకున్నారు. ఆయనకు నౌకాదళ ప్రధానాదికారి అడ్మిరల్ ఆర్. హరికుమార్ , తూర్పు నౌకాదళం ప్రధానాదికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్‌కర్‌లు స్వాగతం పలికారు. నేవల్‌డాక్‌యార్డు జెట్టీలో కమీషనింగ్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం రాజ్‌నాథ్ సింగ్ లాంఛనంగా ప్రారంభించి దేశ రక్షణకు ఈ యుద్ధనౌకను అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ సంధ్యాయక్ సీరిస్ యుద్ధ నౌకను 4 జూన్ 2021లో డీకమీషనింగ్ కార్యక్రమాన్ని నేవీ నిర్వహించింది. అనంతరం ఇదే సీరీస్‌తో కూడిన ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధనౌకను కోల్‌కత్తాలోని గార్డెన్ రీచ్‌షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీరింగ్ (జీఆర్ఎస్ఇ) సంస్థ తయారు చేసింది. 80 శాతం ఇండీజినెస్‌తో రూపొందించిన ఈ యుద్ధ నౌక జాతీయ నినాదంతో రూపుదిద్దుకుని నేవీ అమ్ములపొదిలో చేరనుంది. ఆత్మనిర్భాన్ భారత్‌కు ఈ యుద్ధ నౌక నిదర్శనంగా నిలుస్తుందని భారత నౌకాదళం పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత శక్తి సామర్థ్యాలు ఉండటంతో పాటు సుదూర ప్రాంతాల నేవల్ ఆపరేషన్స్ కూడా అత్యంత కీలకంగా నిర్వహించనుంది. ఈ యుద్ధ నౌక పూర్తిస్థాయిలో సముద్ర ట్రైల్స్‌ను పూర్తి చేసుకుని రక్షణమంత్రితో ప్రారంభించే కార్యక్రమానికి ముస్తాబైంది. సర్వే వెజల్స్ నాలుగు జాబితాలో తొలి నౌకగా సంధ్యాయక్‌ను నేవీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీర్చిదిద్దింది. ఈ యుద్ధ నౌక 110 మీటర్ల పొడవుతో 3800టన్నుల బరువుతో రూపుదిద్దుకుంది. ఈ నౌకలో రెండు పవర్ డీజిల్ ఇంజన్లు ఏర్పాటు చేయడం ద్వారా 18 నాటికల్ వేగంతో సముద్రంలో ప్రయాణం సాగించనుంది. ఐఎన్ఎస్ సంధ్యాయక్ యుద్ధ నౌక స్టేట్ -ఆఫ్ ద ఆర్ట్ హైడ్రోగ్రాఫిక్ ఎక్యుప్‌మెంట్‌గా పేర్కొన్నారు. ఈ నౌక లోతైన ప్రాంతాలు, షేలో వాటర్ మల్టీ బీమ్, ఎకో-సౌండ్, ఆటోనమస్, అండర్ వాటర్ వెహికల్‌గా రూపుదిద్దుకున్నట్టు నేవీ పేర్కొంది. ఈ యుద్ధ నౌక అత్యంత ఆదునికంగా రూపుదిద్దుకుని రిమోట్ ఆపరేటెడ్ వెహికల్‌గా రూపుదిద్దుకుని, సైడ్ స్కాన్ సోనార్స్, అత్యాధునిక ప్రోసెసింగ్ సిస్టమ్స్, సాటిలైట్ పొజిషినింద్ సిస్టమ్స్, టెరిటోరియల్ సర్వే ఎక్యుప్‌మెంట్ తదితర సౌఖర్యాలు సంధ్యాయక్‌లో లబించనున్నాయి. అత్యంత ప్రాదాన్యత క్రమంలో తయారు చేయబడిన ఈ యుద్ధ నౌక(వెజల్)ను భారత్ రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శనివారం ఉదయం ప్రారంబించనున్నారు.

రక్షణ మంత్రి విశాఖ నేవల్‌డాక్‌యార్డులో పర్యటించనున్న నేపధ్యంలో శనివారం ఉదయం నుంచి మద్యాహ్నం వరకు కాన్వెంట్ జంక్షన్ నుంచి సింధియా వరకు ట్రాఫిక్ ఆంక్షలు ఏర్పాటు చేస్తున్నారు. సిటీ పోలీసులతో పాటు నేవీ పోలీసులు కూడా పహారా కాస్తున్నారు. నేవల్‌డాక్‌యార్డులో యుద్ధనౌక కమీషనింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నేపథ్యంలో నేవల్‌డాక్ యార్డును మద్యాహ్నం వరకు సెలవు ప్రకటించారు. అలాగే ప్రైవేటు, >>2

# వల్లభనేని వంశీ అరెస్టుకు వారంట్


**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేని వంశీకి విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టు అరెస్ట్ వారెంట్‌ను జారీ చేసింది.1019లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రసాదం పాడు లోని ఓ పోలింగ్ బూత్ వద్ద జరిగిన ఘటనలో వంశీతో సహా మొత్తం 38మందిపై పోలీసులు నాలుగు కేసులు నమోదు చేసారు.వంశీ ఈ కేసు విచారణకు సంబంధించి కోర్టు హాజరుకావడం లేదు.దీంతో న్యాయస్థానం ఆయనకు నాన్‌బెయిల్‌బుల్ వారెంటును గత విచారణ సందర్భంగా బెయిల్‌బుల్ వారెంట్‌ను న్యాయస్థానం జారీ చేసింది.శుక్రవారం విచారణకు వల్లభనేని వంశీ హాజరుకాలేదు.దాంతో న్యాయస్థానం ఆయన అరెస్ట్‌వారెంట్‌ను అమలు చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.ఈ ఆదేశాలను వెంటనే అమలు పర్చాలని న్యాయస్థానం పోలీసులకు సూచించింది.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

## మేం రాగానే జిఓ 117ను ఎత్తివేస్తాం

## అప్రెంటిస్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్



**అమరావతి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోస్‌తోనిండా మునిగిన నిరుద్యోగులారా ఆందోళన వద్దు.. అధైర్యపడొద్దని, త్వరలో టిడిపి- జనసేన ప్రభుత్వం వస్తుందని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ బహిరంగ లేఖ విడుదల చేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం ఖాళీ టీచర్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తుందన్నారు.. 2019 ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే 23 వేల ఖాళీ టీచర్ పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ తెస్తానని జగన్ హామీ ఇచ్చారన్నారు. నమ్మి ఓట్లేసి గెలిపించిన నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఐదేళ్లపాటు మర్చిపోయారన్నారు. ఇపుడు దిగిపోయే ముందు 6వేల పోస్టుల భర్తీకి డిఎస్సీ వేస్తున్నామంటూ జగన్ మరోసారి చేస్తున్న మోసాన్ని గుర్తించండి.. అని కోరారు.. 2023లో రద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని మళ్లీ తేవటం జగన్ నాటకంలో భాగమే అని పేర్కొన్నారు. 2019 ఎన్నికలముందు డిఎస్సీ హామీ ఇచ్చారని, 2024 ఎన్నికలొస్తున్నపుడు ఆ హామీని అమలు చేస్తానంటున్న జగన్ మాయమాటలు నమ్మొద్దు నిరుద్యోగులారా..అంటూ లోకేష్ కోరారు. ఎన్నికల ముందు 23 వేల ఖాళీలు ఉన్నాయన్న జగన్, ఎన్నికల తర్వాత 18 వేల ఖాళీల >>2

# ఇంకా కొనసాగుతున్న మార్పులు, చేర్పులు

## వైఎస్సార్సీ ఇన్‌చార్జిల మార్పుతో ఆరో జాబితా విడుదల

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణను పక్కన పెట్టిన సిఎం జగన్

## ఆ నియోజకవర్గ ఇన్‌చార్జిగా బిసి నాయకుని నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంట్,అసెంబ్లీ ఇన్‌చార్జీల మార్పు ప్రక్రియ కసరత్తును,ఆ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం జగన్ కొనసాగిస్తున్నారు.ఇప్పటి వరకు ఇన్‌చార్జీల మార్పుతో అయిదు జాబితాలను వైకాంగ్రెస్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలో అనుకున్నట్లుగానే శుక్రవారం రాత్రి ఆరవ జాబితాను విడుదల చేసింది.ఇందులో నాలుగు పార్లమెంటు నియోజకవర్గాలను ఇన్‌చార్జీలను ప్రకటించింది. వీటిలో అత్యంత వ్యూహత్మకంగా నర్సాపురం నియోజకవర్గానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన అడ్వకేట్ గూడిరి ఉమాబాలను ప్రకటించింది. గుంటూరు విషయంలోను ఉమ్మారెడ్డి వెంకటరమణను ఇన్‌చార్జిగా నియమించింది. రాజమహేంద్రవరం నుంచి గూడూరి శ్రీనివాస్‌ను, చిత్తూరు(ఎస్సీ) నియోజకవర్గం నుంచి ఎన్, రెడ్డప్పను ప్రకటించారు. అసెంబ్లీల ఇన్‌చార్జీలగా మైలవరం నుంచి సర్నాల తిరుపతిరావు యాదవ్‌ను వ్యూహత్మకంగా నియమించారు.ఇక్కడ ప్రస్తుత శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ స్ధానంలో మంత్రి జోగి రమేష్ నిలుపుతారని ఆయన వర్గం భావించినా, అందుకు సీఎం జగన్ సముఖతను చూపలేదు.ఈ సీటును వసంతకే కేటాయించాలని సీఎం జగన్ స్థిరంగా వ్యవహరించినా, జోగి రమేష్‌తో వసంత విభేధాలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో రేపు జరుగనున్న దెందులూరు "సిద్ధం" కు దూరం గా ఉంటున్నట్లు ప్రకటించారు..ఈ పరిణమాల మధ్య సీఎం జగన్ అంతరంగిక వ్యవహారాల ఇన్‌చార్జీ తలశిల రఘురామ్ బరిలో దిగుతారని భావించినా, రఘురామ్ సీఎం జగన్‌తోనే అంగరంగిక వ్యవహారాల చూసుకుంటూ ఉండటం పట్ల ఆసక్తి చూపారంటున్నారు.

దీంతో సీఎం జగన్ కేశినేని నాని ద్వారా ప్రజాభిప్రాయం తీసుకుని ఈ సీటును బీసీలకు కేటాయించారు.ఇదొక రకంగా సంచలనత్మాకమే. మార్కాపురానికి అన్నా రాంబాబును.,గిద్దలూరు కె.నాగార్జునరెడ్డిని, నెల్లూరు సిటీకీ నగర డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.జీడీ నెల్లూరుకు కె.నారాయణ స్వామిని, ఎమ్మిగనూరుకు బుట్టారేణుకను నియమించారు.

# ఎసిబి కస్టడీలో శివబాలకృష్ణ

## ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన నేరంపై అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ మూడవ రోజు ఎసిబి క స్టడీ శుక్రవారం ముగిసింది. ఉదయం పది గంటల సమయంలో ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైల్లో వున్న శివబాల కృష్ణను తమ అదుపులోకి తీసుకు ని ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించిన తరువాత బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తర లించారు. అనంతరం అతన్ని సాయంత్రం ఐదు గంటల వ రకు ఎసిబి అధికారులు నిందితుడి న్యాయవాది సమక్షం లో విచారించారు. దీని తరువాత తిరిగి వైద్య పరీక్షలు నిర్వహించి భద్రత మధ్య చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా మూడవ రోజు విచారణలో ప్రధానంగా శివబాల కృష్ణను రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు, లింకుల గురించి ఎసిబి అధికారులు ప్రశ్నించారని తెలిసింది.



హర్యానా సూరజ్‌కుండ్‌లో జరిగిన హస్తకళలమేళా దృశ్యం

# ప్రత్యేక హోదా ఇవ్వండి

>> ప్రజలకు ద్రోహం చేయలని మానస్సున్నారని పర్యల విమర్శించారు.ఏపీలో భారతీయ జనతాపార్టీ ఒక్క ఎంపీ ,ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలవలేదన్నారు,.అయినా ఆ పార్టీయే రాష్ట్రంలో రాజ్యమేలు తున్నారు. సీఎం జగన్ భారతీయ జనతాపార్టీకి గులాంగిరి చేస్తున్నారన్నారు.ఏపీ ప్రజలను మోడికి బానిసలుగా చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. రాష్ట్రప్రజలకు ఇచ్చిన మాట తప్పితే ద్రోహం చేసిన వారు అవుతారు.కచ్చితంగా ఈ విషయంలో ప్రజలకు మీరు సమాధానం చెప్పాలి. కేంద్రంలో ఉన్న భారతీయజనతాపార్టీ ఏపీ ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు.అయినా సరే అన్ని అంశాల్లో భారతీయ జనతాపార్టీకే మద్దతు ప్రకటిస్తున్నారు. మీ మధ్య ఉన్న ఒప్పందం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు.పీసీసీ అధ్యక్షురాలు షర్మిల్ ప్రత్యేక హోదా అంశంపై సీపీఎం నేత సీతారామ్ ఏచూరి.ఎన్‌సీపీ అధ్యక్షులు శరద్‌పవార్, డీఎంకె నేత తిరుచ్చి శివను కలిశారు.ఏపీకి ప్రత్యేక హోదా విషయంలో తమకు సహకరించాలని వారిని అభ్యర్థించారు.ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను ఆమె కలుసుకున్నారు. రాష్ట్ర పరిస్థితులను ఆయనకు వివరించారు.మాజీకేంద్రమంత్రి జెడీశీలం,ఎఐసీసీ సీడబ్ల్యుసీ సభ్యుడు డాక్టర్ రఘువీరారెడ్డి,పీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు.కెవిపి రామ చంద్రరావు, తులసిరెడ్డి,మస్తాన్‌వలీ, సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడారానికి ముస్తాబవుతున్న పనులు!

## సమీపిస్తున్న దేవతల పండుగలు

## 7న గద్దెల శుద్ధి చేసి ప్రత్యేక పూజల నిర్వహణ

## గుట్ట గడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ

## 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ నిర్వహణ

**మేడారం, ప్రభాతవార్త:** మహాజాతర సమీపిస్తుండని భక్తుల రద్దీ పెరుగుతున్నందున సమ్మక్క దేవతల పండుగ ఆరంభం అవుతుంది. ఈ క్రమంలో పూజార్లంతా పండుగను సమీపిస్తున్నారు. ఈ నెల 7న గద్దెల శుద్ధి చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహణ ఉంటుంది. గుట్ట గడ్డితో నాలుగు ఊర్లల్లో గుడుల అలంకరణ సిద్దబోయిన వంశస్తులు ఐదుగురు వెళ్లి ఉదయాన్నే అడవిలోని గుట్ట గడ్డి తెస్తారు. 14న అమ్మవార్ల గద్దెలను శుద్ధి చేసి పండుగ చేస్తారు. ఇదే రోజు గ్రామ దేవతలకు పండుగ నిర్వహణ చేశారు. దీంతో మాఘశుద్ధ పౌర్ణమి ప్రారంభం అవుతుంది. మహాజాతర సందర్భంగా పండుగ ప్రారంభం అవుతుందని పూజార్లు కూడా సన్నద్ధం అవుతున్నారు. ఈ క్రమంలోనే సమ్మక్క సారలమ్మ పండుగకు 15 రోజుల ముందుగానే మేడారంలోని సమ్మక్క పూజార్లు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజా రులు దేవతల పండుగను అట్టహాసంగా చేసేందుకు అంగరంగవైభవంగా జరపాలని నిర్ణయించు కున్నారు. ఈ క్రమంలో ఈ నెల 7న ఆలయాలు శుద్ధి చేయాలని ఇటు సమ్మక్క పూజా రులు, అటు సారలమ్మ పూజారులు ఈ పండుగను వైభవంగా చేసేందుకు పూజార్లు పూజాలు చేస్తున్నారు. గుట్ట గట్టితో నాలుగు ఊర్లలోని సమ్మక్క పూజార్లు, సారలమ్మ పూజార్లు, పగిడిద్దరాజు పూజారులు, గోవిందరాజు పూజార్లు ఉదయాన్నే వెళ్ళి గుట్ట గట్టి తీసుకుని ఊరిలోని గుడి సమీపంలో చేరుస్తారు.

# ఎస్సీ,ఎస్టీలకు వెన్ను దన్నుగా ఉంటాం

>> ప్పటికి ఉపేక్షించేది లేదని తెలిపెచ్చారు.ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై.సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నా మన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యా చారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లాస్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశంకావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు.ఈ సమావేశాల నివేదికలు ఎప్పటికప్పుడు సీఎంవోకి చేరే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయడంతో పాటు ఆ కేసుల విచారణ వేగవంతం చేసే విధంగాచర్యలు తీసుకుంది.ఈ కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించేందుకు చర్యలు తీసుకుంది.ఈ కేసుల్లో దోషులు తప్పించుకోకుండా అన్ని సాక్ష్యాధా రాలను సేకరించాలని సీఎంపోలీసు యం త్రాంగాన్ని ఆదేశించారు. అంతేకాకుండా ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరో ధక చట్ట పరిధిలో కేసుల విచారణ వేగవంతంగా జరగాలని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.

# వేల టీచర్ పోస్టులను మాయం చేశారు..

>> అని మాట మార్చారన్నారు. మంత్రి బొత్స ఖాళీగా ఉన్న 8,366 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారని, చివరకి 6వేల పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ఎలక్షన్ డ్రామా మొదలుపెట్టారని అన్నారు. ఏపిలో50వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్లో కేంద్రం వెల్లడించిందని లోకేష్ గుర్తుచేశారు..ఐదేళ్లకి ముందు 23 వేల పోస్టులుంటే... జగన్‌పాలనలో ఒక్క పోస్టూ భర్తీచేయలేదన్నారు. ఈ కాలంలో రిటైరైన పోస్టులు కలిపితే రెండింతలు కావాల్సి ఉందన్నారు. అయితే జగన్ మాయతో వేల టీచర్ పోస్టులు గల్లంతయ్యాయన్నారు.. దీనిపై నిరుద్యోగ యువతకు జగన్ సర్కారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల దగ్గరపడుతున్నప్పుడు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తే కనీసం పరీక్ష నిర్వహణ కూడా సాధ్యం కాదన్నారు.. ఇలాంటి పరిస్థితుల్లో డీఎస్సీ నోటిఫికేషన్ అంటే మరోసారి నిరుద్యోగుల్ని వంచించే కుట్రే అని లోకేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వాలు ఇప్పటి వరకూ 1,70,000 టీచర్ పోస్టులు పారదర్శకంగా భర్తీచేసిన ఘనత టిడిపిదన్నారు.. ఇదే అనుభవంతో టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీచేస్తామన్నారు. కొత్త పోస్టులు భర్తీ చేయకపోగా, ఉన్న పోస్టులు ఎత్తేసేందుకు జగన్ ప్రభుత్వం తెచ్చిన 117 జీవో వల్ల 65 వేల పోస్టులు రద్దయిపోయాయని తెలిపారు. వేల టీచర్ పోస్టుల్ని మా యంచేసిన జగన్‌నాటకం జీఓ 117ను ఎత్తేస్తామన్నారు.. 2013లోరద్దయిన అప్రెంటిషిప్ విధానాన్ని అమలు చేస్తూ జగన్ చేస్తున్న అన్యాయాన్ని సరిదిద్దుతామన్నారు. అప్రెంటిషిప్ విధానం రద్దు చేసి పూర్తిస్థాయి పేస్కేల్ అమలు చేస్తామని లోకేష్ వెల్లడించారు.. 2014, 2019లోరెండు మెగా డిఎస్సీల ద్వారా 16,790 నిరుద్యోగులకు టీచర్ ఉద్యోగాలు కల్పించిన చంద్రబాబు మళ్లీ వస్తున్నారని, జగన్ మోసంతో నిరాశ చెందకుండా డిఎస్సీకి ఇప్పటి నుంచే సిద్ధం అవ్వండి..అని లోకేష్ విజ్ఞప్తి చేశారు.

# 'సంధ్యాయక్' యుద్ధనౌక నేడు ఆరంభం

>> కాంట్రాక్ట్ కార్మికులు కూడా శనివారం నేవల్‌డాక్‌యార్డుకు రాకుండా ముందస్తు రక్షణ చర్యలు చేప ట్టారు. ముఖ్యమైన విదుల్లో ఉండాల్సిన ఉద్యోగులు మాత్రమే ఉదయమే విదులకు హాజరు కావాలని యాజమాన్యం ఆదేశాలు జారీ చేసినట్టు యాజమాన్యం పేర్కొంటుంది.

# దేశంలో కరోనా తాజా కేసులు 187

## మరో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగు తోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 187 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,25,792కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,90,960 మంది కోలుకోగా 1381 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,451కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,220 కి చేరగా,80,26,410మంది వరకు కోలుకున్నారు.1,48,585 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,502కి చేరింది.అందులో 68,45,344మంది కోలుకున్నారు. 72,099 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,231కి చేరింది. అందులో 40,54,677మంది కోలుకు న్నారు. 40,396మంది మరణించారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 997945
2nd Prize Rs.7000/- 35757
3rd Prize Rs.3500/-
13534 16825 31966 45463 45546
49962 56671 73319 77371 89428
4th Prize Rs.200/-
0812 2750 2984 5211 6175 6787 7355
8407 8959 9050
5th Prize Rs.100/-
1620 2261 3110 6332 6727 7611 7849
9111 9321 9547
6th Prize Rs.50/-
0023 2265 3520 4629 5957 6992 9360
0342 2424 3524 4698 6012 7084 9390
0382 2540 3574 4704 6103 7090 9514
0386 2575 3609 4705 6166 7247 9558
0695 2637 3636 4802 6225 7280 9664
0741 2684 3641 4817 6288 7559 9706
0797 2720 3718 4950 6415 7708 9745
0861 2967 3806 4978 6470 7850 9819
0887 2970 3865 5036 6547 8058 9862
1025 3011 3960 5250 6559 8137 9951
1074 3061 4164 5361 6601 8296
1328 3402 4182 5461 6647 8554
1583 3427 4339 5634 6750 8824
1960 3443 4383 5729 6768 9082
2128 3513 4591 5851 6912 9206

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 148217
2nd Prize Rs.7000/- 52160
3rd Prize Rs.3500/-
14655 32276 44252 50299 53012
74182 79917 89298 93816 95765
4th Prize Rs.200/-
0340 1283 1773 2284 2916 3964 4981
6323 8218 8339
5th Prize Rs.100/-
0085 1314 1497 2183 4522 5570 6008
7049 7150 7594
6th Prize Rs.50/-
0194 1569 3328 4865 6051 7416 9347
0210 1665 3332 4894 6282 7467 9416
0283 1724 3382 5162 6624 7706 9507
0347 1738 3507 5186 6632 7780 9527
0523 1739 3634 5286 6700 8085 9540
0536 2078 3915 5298 6951 8138 9625
0567 2414 3949 5308 6993 8290 9870
0619 2428 4050 5316 7010 8472 9962
0677 2518 4096 5380 7052 8904 9970
0700 2665 4139 5493 7147 8968 9996
0723 2683 4237 5589 7210 9033
0751 2849 4263 5621 7286 9084
0822 2972 4379 5636 7292 9200
0958 3102 4720 5725 7329 9271
1307 3158 4844 5904 7336 9303

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:02/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 447671
2nd Prize Rs.7000/- 27171
3rd Prize Rs.3500/-
03149 04431 28980 43031 49371
55726 63569 67355 71763 99482
4th Prize Rs.200/-
0608 1314 1488 3152 3674 3943 4197
7321 7610 9112
5th Prize Rs.100/-
0662 3040 3263 3962 4248 5640 7099
7831 9567 9840
6th Prize Rs.50/-
0122 1823 3151 4789 5873 7871 9252
0143 1841 3472 4805 5879 7889 9495
0343 2129 3496 4827 5919 7911 9556
0586 2155 3501 4974 5956 7921 9641
0783 2171 3581 5095 6021 7942 9798
0819 2310 3640 5120 6165 7999 9808
0856 2387 3849 5157 6183 8231 9833
0904 2425 3890 5254 6214 8293 9897
0953 2427 4028 5295 6405 8297 9934
1100 2505 4203 5328 6409 8389 9981
1435 2734 4474 5379 6647 8401
1569 2839 4577 5522 7125 8681
1618 2912 4622 5621 7197 8986
1752 3004 4642 5733 7712 9105
1758 3070 4659 5775 7856 9156

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 367964
2nd Prize Rs.7000/- 91393
3rd Prize Rs.3500/-
00106 06504 10874 11099 15564
17906 27076 38736 78935 95743
4th Prize Rs.200/-
0349 1337 3014 3492 3564 4692 5436
7932 8031 9441
5th Prize Rs.100/-
1603 2788 3163 4363 5135 6189 7082
8034 8886 8926
6th Prize Rs.50/-
0019 1294 2740 3976 5009 7211 8858
0066 1367 2771 3983 5231 7284 9087
0156 1492 2813 4088 5481 7302 9277
0251 1640 2985 4181 5501 7368 9359
0336 1740 3008 4253 5552 7393 9550
0344 1792 3115 4358 5989 7430 9643
0509 1920 3409 4463 6064 7569 9663
0581 2095 3454 4467 6076 7655 9769
0630 2310 3515 4469 6124 7700 9882
0662 2407 3552 4559 6428 8062 9946
0855 2410 3731 4723 6462 8180
1014 2427 3781 4768 6729 8262
1068 2465 3887 4780 6766 8486
1249 2561 3900 4781 6854 8513
1270 2610 3918 5002 6987 8826

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 221116
2nd Prize Rs.7000/- 77824
3rd Prize Rs.3500/-
11682 25952 28158 38607 45379
70504 70708 71278 73370 90470
4th Prize Rs.200/-
0933 1162 1254 2594 2921 3725 3731
5886 8611 9667
5th Prize Rs.100/-
0364 2666 4518 5152 6058 6200 6946
8347 9216 9876
6th Prize Rs.50/-
0057 1730 2957 4202 5430 7516 8958
0307 1786 3006 4268 5542 7534 9135
0336 1813 3040 4466 5821 7682 9138
0370 2015 3127 4594 6043 7796 9336
0451 2099 3246 4846 6084 8022 9412
0479 2127 3250 4875 6097 8096 9576
0717 2443 3313 5109 6248 8408 9652
0819 2458 3593 5132 6296 8409 9902
0868 2601 3658 5168 6321 8464 9915
1091 2736 3663 5172 6412 8558 9945
1241 2761 3734 5188 6828 8569
1509 2786 3750 5206 7053 8576
1539 2813 3807 5218 7140 8614
1621 2917 4007 5301 7184 8730
1651 2938 4198 5403 7266 8754

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 532304
2nd Prize Rs.7000/- 95934
3rd Prize Rs.3500/-
03682 27901 33970 42991 62810
62878 74350 76100 92727 92752
4th Prize Rs.200/-
0208 0727 1406 1521 6184 6833 7795
7921 9161 9365
5th Prize Rs.100/-
1255 1635 3172 5070 5671 6909 7188
7830 8504 9681
6th Prize Rs.50/-
0141 2029 3292 5109 6865 7873 9001
0144 2247 3366 5302 6900 7893 9011
0262 2289 3399 5391 6993 7955 9038
0391 2403 3414 5431 7006 8021 9057
0417 2444 3686 5556 7024 8238 9230
0656 2449 3813 5647 7220 8252 9267
0714 2506 3946 5698 7365 8426 9598
0954 2639 3988 5764 7480 8438 9727
1068 2737 4071 5943 7481 8543 9863
1073 2916 4454 5987 7556 8622 9926
1197 2938 4607 6004 7649 8670
1554 2941 4625 6162 7666 8673
1710 3002 4778 6208 7746 8690
1796 3108 5072 6413 7765 8770
1959 3157 5096 6544 7802 8973

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 631186
2nd Prize Rs.7000/- 64031
3rd Prize Rs.3500/-
17157 17942 18786 33139 42315
52912 72934 84391 90585 91648
4th Prize Rs.200/-
0882 1143 1578 2308 6342 7340 7371
7628 8617 9039
5th Prize Rs.100/-
0240 0977 1272 2881 4004 5211 8221
8890 9382 9446
6th Prize Rs.50/-
0018 1171 2784 4389 6535 7478 9142
0164 1196 2839 4673 6551 7761 9144
0193 1481 3044 4812 6633 7861 9166
0231 1513 3055 4851 6636 7957 9280
0233 1520 3236 4937 6796 8189 9431
0260 1690 3273 5241 6904 8258 9436
0305 2020 3301 5342 6978 8484 9570
0614 2116 3550 5577 6998 8541 9856
0767 2246 3999 5625 7014 8619 9961
0771 2294 4047 5748 7017 8632 9963
0845 2487 4054 5842 7027 8658
0884 2529 4086 6176 7074 8783
0887 2579 4096 6420 7141 8784
1079 2726 4234 6451 7215 8794
1099 2776 4239 6477 7313 9009

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 735320
2nd Prize Rs.7000/- 34674
3rd Prize Rs.3500/-
20272 37421 40306 50034 60897
66484 72560 77333 88606 89627
4th Prize Rs.200/-
1405 4008 4272 4511 5946 5988 6069
6728 6848 7799
5th Prize Rs.100/-
0356 0519 0535 1981 2545 2688 3006
3513 6408 7041
6th Prize Rs.50/-
0039 0870 2673 4143 6503 7735 9093
0179 0892 3004 4184 6622 7776 9245
0304 0946 3122 4356 6738 7819 9304
0358 0949 3317 4389 6842 7925 9422
0379 1129 3425 4787 6884 7961 9651
0560 1244 3462 4838 6888 8003 9678
0590 1290 3574 4980 6932 8062 9698
0595 1464 3733 5105 6995 8263 9712
0602 1539 3890 5196 7054 8374 9760
0627 1860 3899 5283 7056 8413 9904
0655 1895 3971 5316 7234 8511
0756 2029 3991 5386 7259 8601
0761 2226 3993 5428 7385 8797
0762 2607 3999 5638 7667 9017
0827 2670 4087 5871 7728 9019

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 835400
2nd Prize Rs.7000/- 64810
3rd Prize Rs.3500/-
09319 12001 18938 43073 53614
59349 62073 74283 91618 95904
4th Prize Rs.200/-
1002 1976 2364 2643 4433 5124 5547
7466 7952 8556
5th Prize Rs.100/-
0533 3181 3218 4741 7954 8420 8455
8647 8900 9806
6th Prize Rs.50/-
0143 1708 2927 3814 5231 7240 8632
0180 1734 2950 3955 5453 7254 8639
0194 1842 2976 4262 5488 7584 8644
0251 1853 2983 4268 5533 7633 8757
0383 1937 3149 4357 5582 7738 9314
0455 2133 3190 4422 5707 7886 9386
0487 2192 3404 4435 5735 7958 9466
0552 2228 3443 4441 5789 7973 9601
0678 2554 3487 4539 5833 8014 9698
0707 2556 3551 4585 6205 8040 9998
0782 2557 3559 4803 6405 8132
1020 2581 3600 4852 6406 8258
1164 2839 3660 4924 6763 8396
1317 2845 3741 5195 6833 8541
1645 2909 3755 5207 7061 8555

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 937951
2nd Prize Rs.7000/- 56923
3rd Prize Rs.3500/-
20002 21991 41143 47175 62749
66538 81792 83909 84815 91326
4th Prize Rs.200/-
1621 2006 3334 3581 4982 5890 5954
8279 9117 9180
5th Prize Rs.100/-
0360 1413 3167 5370 6284 6861 7271
8431 8731 9114
6th Prize Rs.50/-
0124 2313 4016 5454 7059 7789 9262
0438 2659 4047 5456 7063 7881 9416
0747 2745 4057 5634 7096 7929 9501
0779 2846 4137 5832 7169 8040 9567
0808 2905 4193 5893 7214 8168 9569
0950 2953 4264 5933 7237 8295 9613
1037 3276 4297 6115 7325 8327 9632
1138 3356 4569 6235 7340 8347 9649
1149 3398 4930 6249 7443 8478 9703
1257 3416 5085 6468 7454 8744 9812
1387 3449 5173 6472 7465 8824
1656 3469 5218 6520 7498 8850
1864 3638 5265 6639 7616 8970
2159 3675 5269 6714 7633 8995
2214 3888 5433 6835 7669 9006

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 824940
2nd Prize Rs.7000/- 57220
3rd Prize Rs.3500/-
13372 24308 35926 46703 57949
68785 79866 81627 81893 92272
4th Prize Rs.200/-
0160 0577 1747 2263 4047 4355 6592
6708 7971 9079
5th Prize Rs.100/-
0928 1334 2095 2530 3796 3817 5238
6638 9134 9851
6th Prize Rs.50/-
0013 1624 2996 4141 5228 7139 8850
0040 1637 3154 4189 5249 7153 8929
0306 1794 3369 4204 5274 7221 9043
0388 1811 3382 4207 5569 7460 9280
0479 1862 3387 4440 5815 7480 9301
0497 1922 3480 4464 5890 7595 9345
0570 2016 3517 4465 6157 7614 9412
0807 2050 3589 4514 6294 8219 9499
0897 2242 3648 4679 6399 8224 9703
0904 2377 3721 4763 6492 8320 9903
1066 2455 3739 4911 6702 8346
1214 2487 3767 5036 6856 8356
1247 2523 3824 5096 6914 8460
1255 2797 3915 5097 6933 8542
1412 2983 3945 5110 7099 8800

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 178282
2nd Prize Rs.7000/- 91974
3rd Prize Rs.3500/-
12160 12977 23657 34785 45233
56119 67988 78509 89398 91426
4th Prize Rs.200/-
0013 0121 2415 2852 2892 6628 6935
7560 8068 9774
5th Prize Rs.100/-
0913 0939 1178 1596 2929 3754 5215
5398 5722 6647
6th Prize Rs.50/-
0109 1637 2859 4770 6485 7468 8758
0315 1641 2881 4901 6540 7582 8789
0317 1701 2971 5008 6661 7916 8942
0390 1813 3043 5065 6847 8034 9091
0440 1827 3050 5081 6855 8187 9110
0733 1849 3577 5174 6903 8202 9211
0783 1863 3642 5352 6909 8335 9572
0817 2007 3847 5357 6923 8398 9735
1073 2009 3940 5690 7112 8412 9790
1130 2272 4246 5765 7121 8421 9897
1132 2464 4300 5845 7154 8662
1272 2522 4523 6007 7175 8679
1449 2579 4566 6078 7337 8736
1494 2590 4665 6159 7377 8738
1630 2696 4742 6330 7441 8747



శుక్రవారం హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో హస్తకళల మేలాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

# తెలంగాణకు చేరిన జార్ఖండ్ రాజకీయం

## హైదరాబాద్‌లో జేఎంఎం,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

## చేజారకుండా కాంగ్రెస్ క్యాంప్ రాజకీయాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి2:** జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా చంపాయ్ సోరెన్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఈనెల ఐదో తేదీన అక్కడ అసెంబ్లీలో బల పరీక్షను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో జెఎంఎం,కాంగ్రెస్‌కు చెందిన 43 మంది ఎమ్మెల్యేలతో చంపాయ్ క్యాంప్ రాజకీయాలకు తెర తీశారు. అధికార జెఎంఎం కూటమిలో కాంగ్రెస్ కూడా ఉండటంతో ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు తరలించారు. ఎమ్మెల్యేలు బేగంపేట ఎయిర్‌పోర్టులో దిగారు. రెండు ప్రత్యేక విమానాల్లో బేగంపేటకు చేరుకున్నారు. జార్కండ్ ఎమ్మెల్యేలు వీరికి తెలంగాణ కాంగ్రెస్ నేతలు,మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ స్వాగతం పలికారు. అనంతరం జార్కండ్ ఎమ్మెల్యేలను బేగంపేట నుంచి శామీర్‌పేటలోని రిసార్ట్స్‌కు తరలించారు. శామీర్‌పేట్‌లోని లియోనియో హోటల్, గచ్చిబౌలిలోని ఎల్లా హోటల్‌లో జార్కండ్ ఎమ్మెల్యేలకు వసతి ఏర్పాటు చేశారు. కాగా, ఇక్కడకు వచ్చిన ఎమ్మెల్యేలు చేజారకుండా కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకుంది. ఈ క్యాంప్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్, సంపత్‌కుమార్‌లకు కోఆర్డినేషన్ బాధ్యతలు అప్పగించారు. మరోవైపు సిఎంగా ఉన్న హేమంత్ సోరెన్‌ను ఈడీ అరెస్ట్ చేయడంతో ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అధికార జెఎంఎం కూటమి శాసనసభా పక్ష నేతగా చంపై సోరేన్ జార్కండ్ కొత్త ముఖ్యమంత్రిగా శుక్రవారం(ఫిబ్రవరి 2) ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ చంపాయ్‌తో ప్రమాణం చేయించారు. చంపాయ్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మరోవైపు కొత్త ప్రభుత్వం బలనిరూపణకు గవర్నర్ రాధాకృష్ణన్ 10 రోజుల గడువు ఇచ్చారు. అప్పటి వరకు ఎమ్మెల్యేలు హైదరా బాద్‌లోనే బస చేయనున్నారు. కాగా,81 మంది సభ్యులున్న జార్కండ్ అసెంబ్లీలో కాంగ్రెస్,జెఎంఎం బలం 48గా ఉంది. బిజెపికి 33 సభ్యులు ఉన్నారు. చంపై ప్రభుత్వం బలపరీక్షలో నెగ్గాలంటే 42 మంది సభ్యుల బలం అవసరం. దీంతో ఎమ్మెల్యేలు ఏ ఒక్కరూ చేజారకుండా కాంగ్రెస్ చూస్తున్నది.

# ఈసారి మీకు 400 సీట్లు ఖాయం!

## రాజ్యసభలో ఖర్గే వ్యాఖ్యలపై పడిపడి నవ్విన బిజెపి ఎంపీలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మెజార్టీ ఈసారి 400కంటే ఎక్కువ ఉంటుందని కాంగ్రెస్ అధనయక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. రాజ్యసభలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధానిమోడీతోపాటు బిజెపి ఎంపిలు సైతం పడిపడి నవ్వుకున్నారు. ఇపుడు ఈ విడియోక్లిప్ వైరల్ అవుతోంది. బడ్జెట్‌సమావేశాలు జరుగుతున్న క్రమంలో శుక్రవారం రాజ్యసభలో కాంగ్రెస్ అద్యక్షుడు ఎంపి మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ మీకు ఇపుడు 330-334 సీట్ల మెజార్టీ ఉంది. ఈ సారి అది 400 కంటే ఎకునకవ ఉంటుందని అని అన్నారు. ఖర్గేచెప్పింది అక్షరాలా నిజమేనని కేంద్రమంత్రి పియూ ష్‌గోయల్ సమర్థించారు. ఈ వ్యాఖ్యలకు రాజ్యసభ ఛైర్మన్ ధంకర్‌తోపాటుట్రెజరీ బెంచ్‌లో కూర్చుని ఉన్న ప్రధానిమోడీ, కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపిలు పడిపడి నవ్వుకున్నారు. ఈవిడియోక్లిప్‌ను బిజెపి సోషల్‌మీడియాలో వైరల్‌చేసింది. నాకు కొత్త ద్వేషులు కావాలి. పాతవారు నా అభిమానులుగా మారారు అన్నట్లుగా ప్రధానిమోడీ ఉంటారని బిజెపి అందులో వెల్లడించింది. ఇది లా ఉండగా వర్ణ వ్యవస్థనుద్దేశించి అస్సోం సిఎం హిమంతబిశ్వశర్మ సోషల్‌మీడియాపోస్టుపై దుమా రంరేగింది. దేశంలోని ఒక రాష్ట్ర సంఎం స్థాయి వ్యక్తి ఈ తరహా భాషను వాడటం సిగ్గుచేటని తక్షణమే ఆయనను తొలగించాలనికాంగ్రెస్ అద్యక్షుడుకూడా అయిన మల్లిఖార్జున్‌ఖర్గే డిమాండ్‌చేసారు.

# మా ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు

## మొత్తం దోచేశారు, రూ.7లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు

## 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం

## ఇంద్రవెల్లి నుంచి ఎన్నికల శంఖారావం పూరించిన టిఎస్ సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి2:** త్వరలో పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలోఆదిలాబాద్ జిల్లా నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంద్రవెల్లినుంచి ఎన్నికల శంఖా రావం పూరించారు. పార్లమెంట్ నియోజకవర్గాల పర్యటనలో భాగంగా తొలి సభను ఇంద్రవెల్లి నుంచే రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. శుక్రవారం ఇంద్రవెల్లిలో ఏర్పాటు చేసిన 'తెలంగాణ పునర్నిర్మాణ సభ'లో రేవంత్‌రెడ్డి పాల్గొని సమర శంఖం పూరించారు. ఇంద్రవెల్లి సభా వేదికగా ప్రసంగించిన గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. అందినకాడికి దోచుకుని... కాంగ్రెస్ ప్రభుత్వానికి నిధులు లేకుండా చేశారని ఆరోపించారు. రూ.7లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా కెసిఆర్ కుటుంబం మిగిల్చిందని దుయ్యబట్టారు. కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణనను విధ్వంస రాష్ట్రంగా మార్చారని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7లక్షల కోట్లు అప్పు తెచ్చిందన్నారు. కెసిఆర్ కుటుంబం కోసమే రాష్ట్రం వచ్చిందా? అని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పేరుతో రూ.40వేల కోట్లు దోచుకు న్నారని ఆరోపించారు. విద్యార్థులు, నిరుద్యో గులకు మాత్రం మొండిచేయి చూపిన కెసిఆర్... తన బిడ్డ కవితను ప్రజలు ఓడించినా ఎమ్మెల్సీ తో ఉద్యోగం ఇచ్చారంటూ తీవ్ర విమర్శలు చేశారు. మూడు నెలల్లో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ సిఎం అవుతారని కొందరు అంటున్నారని, ఎవడ్రా ప్రభుత్వాన్ని కూల్చేది? ఇదేమైనా మీరు దోపిడి చేసిన లక్ష కోట్ల కాళేశ్వరం కూలినట్లు అనుకున్నారా? ఇది ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం. ప్రజా ప్రభుత్వాన్ని కూల్చాలని చూస్తే ప్రజలు బోర్లా పడుకోబెట్టి తొక్కుతరు అని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలను నట్టేట ముంచిన కెసిఆర్‌కు ముఖ్యమంత్రి పదవి కాదు కదా... మంత్రి పదవి కూడా రాదన్నారు. 'ఇంద్రవెల్లి మట్టికి గొప్పదనం ఉంది. ఇక్కడ వేసే ప్రతి అడుగులో పోరాట పటిమ ఉందని, చరిత్ర పుటలో పౌరుషం గురించి చర్చించాలంటే రాంజీగోండ్ గురించి ప్రస్తావించాలన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నామన్నారు. అమరవీరుల స్తూపం సాక్షిగా కెసిఆర్ పాలనను అంతం చేశామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలను దత్తత తీసుకుంటా మన్నారు. గూడేలకు రోడ్లు, నాగోబా ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. ఆదివాసీ ప్రాంతాన్ని అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత తీసుకుంటున్నట్లు తెలిపారు.

**ఇంద్రవెల్లి దారుణంపై ఆనాడే క్షమాపణ చెప్పా**

1981లో కాంగ్రెస్ వాళ్లే ఇంద్రవెల్లిలో ఆడవి బిడ్డలను పొట్టన పెట్టుకున్నారని కొందరు విమర్శించారు. ఇంద్రవెల్లి దారుణంపై నేనను ఆనాడే క్షమాపణ చెప్పా. సీమాంధ్ర పాలకుల హయాంలో ఆ తప్పు జరిగింది. అప్పుడు జరిగిన తప్పులు సరి చేసేందుకే సోనియా తెలంగాణ ఇచ్చారని తెలిపారు. ఆ కృతజ్ఞతతోనే తెలంగాణ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారని అన్నారు. పదేళ్లలో ఏనాడైనా ఇంద్రవెల్లి అడబిడ్డల గురించి ఆలోచించారా? సమస్యల పరిష్కారం కోసం ప్రజాగాయకుడు గద్దర్ ప్రగతి భవన్‌కు వెళ్తే గేటు బయట నిలబెట్టారు. కెసిఆర్‌కు గద్దర్ ఉసురు తగిలిందన్నారు. కోటి ఎకరాలకు నీళ్ల ఇస్తామని చెప్పి రూ.వేల కోట్లు దోచుకున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు మెచ్చేలా చర్యలు తీసుకుంటామని, అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని చెప్పారు. జల్,జమీన్,జంగల్ నినాదంతో కొమురంభీం పోరాటం చేశారని, ఆ స్ఫూర్తితోనే తాము పని చేస్తామన్నారు. ఇంద్రవెల్లి అమరుల స్థూపం సాక్షిగా ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుంటామని మాట ఇచ్చామని, ఖచ్చితంగా ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామన్నారు.

**15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు కాలేదని, అప్పుడే బిఆర్‌ఎస్ నేతలు శాపనార్థాలు పెడుతున్నారని, కెసిఆర్ పదేళ్లలో ఏమీ చేయలేదన్నారు. మేము 2 నెలల్లో ఏలా చేయగలం? అని ప్రశ్నించారు. 15 రోజుల్లో 15వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మంత్రివర్గం తీసుకుంటుందని హామీ ఇస్తున్నామన్నారు. త్వరలో రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రియాంకగాంధీ ప్రారంభిస్తారని తెలిపారు.

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాన్నీ అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో 2లక్షల పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది అని చెప్పారు. ఇప్పటికే 7వేల ఉద్యోగాలు ఇచ్చామని, తెలంగాణ ఎవరి చేతుల్లో భద్రంగా ఉంటుందో.. ఎవరు అభివృద్ది పథంలో నడిపిస్తారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ దేశంలో ఉన్నది రెండే కూటములు... ఒకటి ఎన్డీఏ, రెండోది ఇండియా కూటమి, బిఆర్‌ఎస్ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర తాకట్టు పెట్టి కెసిఆర్ గులాంగిరి చేస్తారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 03-02-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
అష్టమి సా.5.22, విశాఖ పూర్తి,
వ.ఉ.11.52-1.33,
దు.ఉ.6.47-8.21, శ్రావణ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** వివాదాలకు దూరంగా వుండడం మంచిది. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**వృషభం :** కోర్టు వ్యవహారాలు వాయిదాలలో ఉంటాయి. కొనుగోలు అమ్మకాలను సాగిస్తారు.

**మిథునం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. బంధువుల నుండి శుభవార్తలు వింటారు.

**కర్కాటకం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. విస్తారమైన చర్చలను సాగిస్తారు.

**సింహం :** ఋణాలు కొంతవరకు తీరుస్తారు. ఎదుటివారు చెప్పేది ఆసాంతం విని ప్రత్యుత్తరం ఇవ్వండి.

**కన్య :** వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు. ఇష్టదైవాన్ని దర్శించుకుంటారు.

**తుల :** వ్యాపారంలో పురోగతికి ఉపకరించే ఒప్పందాలను చేసుకుంటారు. వాహనయోగం.

**వృశ్చికం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**ధనుస్సు :** వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**మకరం :** వృత్తి,ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. ఋణాల నుండి విముక్తి పొందుతారు.

**కుంభం :** నమ్మిన సిద్ధాంతాల కోసం కొన్ని త్యాగాలు చేయవలసి వస్తుంది. అధిక ధన వ్యయ సూచన.

**మీనం :** ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు. ఆశించిన ఋణాలు లభించవు. దైవదర్శనం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల పరిధిలో కంపోనెంట్ల నిర్వహణ కృష్ణా రివర్‌బోర్డుదే!

**విజయవాడ,ఫిబ్రవరి2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ.తెలంగాణాల్లో నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల కింద ఉన్న కాంపొనెంట్ల నిర్వహణను కృష్ణారివర్‌బోర్డుకు అప్పగించేందుకు ఆ రాష్ట్రాలు అంగీకరించాయి .అయినప్పటికి జలవిద్యుత్తు కేంద్రాల నిర్వహణంశంలో కొన్ని అంశాలకు సంబంధించి కీలక విషయాలు కొలిక్కిరాలేదు. అదే విధంగా కంపొనెంట్లు నిర్వహణకు సంబంధించిన అంశాల్లో ఉభయరాష్ట్రాలు బోర్డు పరిధిలో నీటి పంపిణీ అంశాల్లో అవగాహనకు వచ్చాయి.ఈ అంశాలన్నింటిపైన .ఉమ్మడి ప్రాజెక్టులైన ఈ రెండు జలాశయాల పరిధిలో పలు చోట్ల నుంచి తెలంగాణ,ఏపీలకు నీటిని విడుదల చేసే మార్గాలకు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్లున్నాయి.కృష్ణా బోర్డు15వ సమావేశంలోనే ప్రాధాన్యం ఉన్న15 అవుట్‌లెట్లను గుర్తించారు.శ్రీశైలం జలాశయం కింద ఏడు,సాగర్ పరిధిలో ఎనిమిది ఉన్నాయి.తెలంగాణ భూభాగంలో శ్రీశైలం కింద రెండు,సాగర్ పరిధిలో ఏడు ఉండగా,ఏపీ భూభాగంలో శ్రీశైలం కింద అయిదు,సాగర్ కింద ఒకటి ఉన్నాయి.ఏపీ అన్ని కాంపొనెంట్లను అప్పగించేందుకు గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది.కానీ తెలంగాణ కూడా అప్పగిస్తేనే తమ రాష్ట్రంలోని కాంపొనెంట్లను తీసుకోవాలని ఏపీ ఉత్తర్వుల్లో పేర్కొంది.ప్రస్తుతం అన్నిటినీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేసింది.జల విద్యుత్కేంద్రాలు మినహా మిగిలిన వాటిపై తెలంగాణ సానుకూలత వ్యక్తం చేసింది.ఏపీ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే శ్రీశైలం జలాశయం స్పిల్‌వే-నది తూములు,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్,హంద్రీ నీవా సుజల స్రవంతి ఎత్తిపోతల,ముచ్చుమర్రి ఎత్తిపోతల,కుడిగట్టు జల విద్యుత్కేంద్రం, నాగార్జునసాగర్ కుడి కాలువ జల విద్యుత్కేంద్రం,తెలంగాణ పరిధిలోని కాంపొనెంట్లును గమనిస్తే నాగార్జునసాగర్ ఎడమ కాలువ హెడ్ రెగ్యులేటర్,వరద కాలువ హెడ్ రెగ్యులేటర్,ఎలిమినేటి మాధవ రెడ్డి ఎత్తిపోతలు,పంపుహౌస్ జలాశయం స్పిల్‌వే,దిగువ తూములు,కుడి కాలువ హెడ్ రెగ్యులేటర్,శ్రీశైలం కింద మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతలు,తెలంగాణ సానుకూలత తెలపని అంశాలను గమనిస్తే శ్రీశైలం ఎడమ గట్టు జల విద్యుత్కేంద్రం.నాగార్జున సాగర్ ప్రధాన జల విద్యుత్కేంద్రం.
ఎడమ కాలువ జల విద్యుత్తుకేంద్రం ఉన్నాయి.ఇక కృష్ణా రివర్‌బోర్డు పరిధిలో రెగ్యూలేటరి నిర్వహణంశాలపై ప్రస్తుత ఒడంబడికలపై సర్వత్రా ఆసక్తి వ్యక్తమగుతుంది.



# భక్తులకు అసౌకర్యం లేకుండా రథసప్తమికి విస్తృత ఏర్పాట్లు

## - సనాతన హైందవ ధర్మపరిరక్షణకే ధార్మిక సదస్సు: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిధిన ఈనెల 16వతేదీ శుక్రవారం సూర్యజయంతి పురస్కరించుకుని రథసప్తమి వేడుకలు తిరుమలలో నిర్వహిస్తున్నారు. రథసప్తమినే మినీబ్రహ్మోత్సవమ్‌గా తిరుమల తిరుపతి దేవస్థానం పరిగణిస్తుంది. ఒకేరోజు ఏడువాహనాలపై దేవదేవుడు శ్రీవేంకటేశ్వరుడు మాఢవీధుల్లో భక్తులకు అనుగ్రహిస్తాడు. ఉదయం 5.30గంటలకు సూర్యప్రభవాహనం నుండి రాత్రి 7గంటలకు చంద్రప్రభవాహనం వరకు వరుసగా ఏడువాహనాలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. 16వతేదీ రథసప్తమి వేడుకలను టిటిడి అధికారులు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృతంగా సకల సౌకర్యాలు కల్పించేలా చూస్తున్నారు. రథసప్తమి వేడుకల ఏర్పాట్లు, భక్తులకు కల్పించే సౌకర్యాలపై శుక్రవారం ఉదయం "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం ముందు భక్తుల నుద్దేశించి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ప్రసంగించారు. టిటిడి జెఈఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒ లు భా స్కర్, శెల్వం, రా జేంద్రు డు, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎ స్టే ట్ అ ధి కా రి మల్లికార్జు న, ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ నీలిమతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 16వతేదీ రథసప్తమివేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. మలయప్పస్వామి సూర్య ప్రభవాహనం, చిన్నశేష,గరుడవాహనం, హనుమంత,కల్పవృక్ష,సర్వభూపాల,చంద్రప్రభవాహనాలపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనాలను వీక్షించేందుకు ఉదయం నుండి రాత్రి వరకు గ్యాలరీల్లో నిరీక్షించే భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు అందించేందుకు శ్రీవారి సేవకులు, సిబ్బందిని నియమించారు. తిరుమలలో నేటినుండి మూడురోజులు జరిగే సనాతన హైందవ ధార్మికసదస్సులో 57మంది పీఠాధిపతులు, మఠాధిపతులు విచ్చేస్తున్నారన్నారు. మతాంతీకరణకు అడ్డుకట్టవేసేందుకు ,చిన్నవయసు నుండే పిల్లల్లో మానవతా విలువలను పెంపొందించేందుకు ఈ ధార్మిక సదస్సు దోహదపడుతుందన్నారు. తిరుమల ఆస్థానమండపంలో ఈనెల 8వతేదీ నుండి 10వతేదీ వరకు పురందరదాసు ఆరాధనా మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నారు. 7వతేదీ కల్యాణవేదికలో యువకళాకారులతో "శ్రీవేంకటేశ్వర నవరత్నమాలిక"సంగీత కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 20వతేదీ నాదనీరాజనం వేదికపై లోకకల్యాణం కోసం విష్ణుసహస్రనామస్తోత్ర సామూహిక పారాయణం నిర్వహిస్తున్నట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. పద్మావతి చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సల ఆస్పత్రిని పద్మావతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ పేరున తీర్చిదిద్దుతున్నామన్నారు.తిరుపతి స్విమ్స్ ఆస్పత్రిలో అవయవ మార్పిడికి అధునాతనమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. తిరుమలతిరుపతిదేవస్థానానికి అనుబంధంగా ఉన్న ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు, వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. మార్చి 1వతేదీ నుండి 10వతేదీ వరకు తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 2024 జనవరి నెలలో తిరుమలకు వచ్చి ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 21.09లక్షలమందికాగా, కానుకల ద్వారా హుండీ ఆదాయం 116.46కోట్లు లభించింది. 1.03కోట్లు లడ్డూలు విక్రయాలు జరిగాయి. తొలినెలలోనే 7.05లక్షల మంది తలనీలాలు సమర్పించారు.

# భక్తులకు నాణ్యమైన అన్నప్రసాదాలు

## -అన్నప్రసాదాలకు మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరణ

## -భక్తులు వేచిఉండేందుకు మరో కాంప్లెక్స్‌నిర్మించండి

## -'డయల్ యువర్ ఇఒ'కు భక్తులు



**తిరుమల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్తప్రతినిధి** దేశవిదేశాల నుండి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు నాణ్యమైన రుచికరంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలుగురాష్ట్రాల్లోని మిల్లర్ల ద్వారా నాణ్యమైన బియ్యం సేకరిస్తున్నట్లు చెప్పారు. తిరుమలలో అగ్నిప్రమాదాలు నివారించేందుకు టిటిడి వంటశాలలు, హోటళ్ళు,స్థానికులకు ఎల్‌జి పైపులైన్ ద్వారా గ్యాస్‌అందించేందుకు టిటిడి బోర్డులో చర్చించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. తిరుమలకు విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోందని, ఇప్పటికే భక్తులు వారాంతం, ప్రత్యేక పర్వదినాల్లో లక్షన్నరమందికిపైగా కొండకు వస్తే వెలుపల నాలుగుకిలోమీటర్లు ఎండకు,వానకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయని కర్నాటకు నుండి ఆనంద్ తెలిపాడు. దీనిపై స్పందించిన టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి భక్తులు ఎక్కువ సమయం క్యూలైన్లలో వేచివుండకుండా చూసేందుకు టైమ్‌స్లాట్ విధానాన్ని అమలుచేస్తున్నామన్నారు. ప్రస్తుతం తిరుపతిలో రోజుకు 25వేల టైమ్‌స్లాట్ దర్శన టోకెన్లు జారీచేస్తున్నామని, శిలాతోరణం వరకు క్యూలైన్లో ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర వసతులు 15కోట్లతో కల్పిస్తున్నామన్నారు. మంచిర్యాలనుండి శ్రీకాంత్ మాట్లాడుతూ తిరుమలలో పారిశుధ్యం అక్కడక్కడా లోపించిందని ఫిర్యాదు చేశారు. దీనిపై ఇఒ మాట్లాడుతూ శుక్రవారం రోజు స్వామివారి అభిషేకంసేవలో మేల్‌ఛాట్ వస్త్రం కోటా ఉందని, అడ్వాన్స్ బుకింగ్ పోను విచక్షణ కోటాలో ఐదు టిక్కెట్లు మాత్రమే ఉంటాయన్నారు. ప్రాధాన్యత ప్రకారం వీటిని కేటాయించడం జరుగుతుందన్నారు. తిరుమలలో ఎలక్ట్రానిక్ డిప్‌లో అభిషేకం టిక్కెట్లు పొందే అవకాశం ఉందన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం గంటపాటు సాగింది. టిటిడి జెఈఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సిఇ నాగేశ్వరరావు, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, డిప్యూటీ ఇఒలు భాస్కర్, శెల్వం, రాజేంద్రుడు, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి,ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఎస్టేట్ అధికారి మల్లికార్జున,ఐటి జిఎం సందీప్‌రెడ్డి, పిఆర్ఒ నీలిమతో కలసిఈ కార్యక్రమంలో భక్తులు అడిగిన ప్రశ్నలకు ఇఒ ధర్మారెడ్డి సంయమనంతో సమధానమిచ్చారు. పాండిచ్చేరినుండి రంగనాధన్ మాట్లాడుతూ తాను వయోవృద్ధుడినని, పలుమార్లు ప్రయత్నించినా ఆన్‌లైన్‌లో కల్యాణంసేవా టిక్కెట్ దొరకడంలేదన్నారు. దీనిపై స్పందించిన ఇఒ ధర్మారెడ్డి ఆన్‌లైన్‌లో కల్యాణం టిక్కెట్ బుక్‌చేసుకోవచ్చుని, ఒకరోజు ముందు తిరుమలలో లక్కీడిప్‌ద్వారా పొందవచ్చన్నారు. హిందూపురం నుండి బసవరాజు మాట్లాడుతూ ఇష్టదైవమ్ ఏడుకొండల స్వామిని మరీ దగ్గరగా దర్శించుకోవాలని కోరిక ఉందని, లడ్డు,వడ కౌంటర్ల వద్ద రద్దీగా ఉంటుందన్నారు. నియంత్రించాలని కోరారు. ఇఒ స్పందిస్తూ లక్కీడిప్‌ద్వారా స్వామివారి సేవలు ముందుగా పొందవచ్చని, విఐపిల సిఫార్సు లేఖలద్వారా పొందవచ్చన్నారు.

# తాకట్టు బంగారంతో బ్యాంక్ మేనేజర్ నిర్వాకం వడ్డాణం చేయించుకుని ఖాతాదారుకు కుచ్చుటోపి

**విజయవాడ ఫబ్రవరి 02 ప్రభాతవార్త ప్రతినిధి :** కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం గంగూరు యూనియన్ బ్యాంకు శాఖ మేనేజరుగా పనిచేస్తున్న దావులూరి ప్రభావతిపై పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. బ్యాంక్ మేనేజర్‌గా ఉన్న అవకాశాలను ఆమె దుర్వినియోగం చేసుకున్నారు.ఏకంగా బ్యాంకులో ఖాతాదారులు కుదువ పెట్టిన బంగారంతో వడ్డాణం చేయించుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. గతంలోనూ పలువురిని మోసం చేసి గంగూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్ డబ్బులు గుంజినట్లు పేర్కొన్నారు. గంగూరు బ్యాంకు మేనేజరుపై పెనమలూరు పోలీసుల కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం గంగూరు యూనియన్ బ్యాంకు శాఖ మేనేజరుగా పనిచేస్తున్న ప్రభావతికి భర్తతో విబేధాలున్నాయి. ఆమె స్వగ్రామం నూజివీడు మండలం మర్రిబంధం గ్రామం కాగా. అదే గ్రామానికి చెందిన కవులూరి యోగేశ్వరరావుకు హైదరాబాద్‌లో ఉన్న బ్యాంకు ఖాతాను ప్రభావతి గంగూరు శాఖకు ట్రాన్స్‌ఫర్ చేయించింది. ఈ సందర్భంగా యేగేశ్వరరావు తన వదనద ఉన్న 380 గ్రాముల బంగారం కోసం లాకరు అడిగాడు. ప్రభావతి లాకరులో బంగారం దాయటం కన్నా బ్యాంకు రుణం తీసుకోమని ఆయనకు సూచించింది.

**శ్రీ సీతారామస్వామి దేవాలయం**
వై.గోపులాపురం (గ్రా), దువ్వూరు (మం).
e-Procurement Tender
NIT NO. P1/COE/1526/2023 Dt: 02.12.2023
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
నిట్ నెం. 07/టి.ఒ/2023-24, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన తేది: 30.01.2024
కొవ్వూరు డివిజన్ వారికి సంబంధించిన కొవ్వూరు ఇన్‌స్పెక్షన్ బంగ్లా రినోవేషన్ చేయుటకుగాను ఒక పని నిమిత్తం రూ.23.70 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనవి. టెండర్లు స్వీకరణకు తేది: 05.02.2024 నుండి 12.02.2024 మ.3.30గం. వరకు. తదుపరి వివరాలు : www.tender.apeprocurement.gov.in.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, (ర.భ) శాఖ, కొవ్వూరు డివిజన్, తూ.గో.జిల్లా.
DIPR.No. 12760/CL/Advt/1/1/2022-23 తేది: 02.02.2024

# అమ్మవారికి బంగారు చీరెతో అలంకరణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి.ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు,అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు.ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సూచనలతో ఆలయ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ధనుర్మాసం మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. సాధారణంగానే శుక్రవారం అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబఅమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది.ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది.

**నిత్యోత్సవం భక్తులకు సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్సవం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్సవం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది.ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారుపుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు.దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది.

**ఎనలేని మధురానుభూతి:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహత్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు.
ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# భార్యకు శిరోముండనం చేసిన భర్తపై కేసు నమోదు



**సీతానగరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మరో శిరోముండనం నమోదైంది. చినకొండేపూడి పంచాయితీ పరిధిలో ఉన్న పెదకొండేపూడి గ్రామానికి చెందిన షేక్ అశకు భర్త కర్రి రాంబాబు అలియాస్ అబిరామ్ శిరోముండనం చేసినట్లు అశ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీతానగరం ఎస్సై టి రామక్రిష్ణ మాట్లాడుతూ పిర్యాదురాలు తెలిపిన వివరాల ప్రకారం బాదితురాలుకు 2019లో రాంబాబుతో వివాహం జరిగిందని అనంతరం వీరి ఇరువురి మద్య వచ్చిన గోడవల కారణంగా బార్య పిర్యాదు మేరకు ఏడాది క్రితమే కేసు నమోదై ఉందని అన్నారు. గోడవల కారణంగా గత కొన్నేళ్ళుగా అశ హైదరాబాద్ లో ఉంటూందని రెండు నెలల క్రితం వచ్చి భర్తతో ఉందామని వచ్చానని తనను మానసిక రోగిగా చిత్రీకరించి భర్తకు మరో పెళ్ళి చేసేందుకు సిద్దమయ్యారని, రెండు నెలలుగా భర్త ఇంటికి దూరంగా ఒక పాకలో తనను ఉంచారని,
దానివల్ల వచ్చిన గోడవల కారణంగా ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో భర్త తన ఇంటికి తీసుకెళ్ళి తనను బలవంతంగా నేలపై పడుకోబెట్టి జుత్తు కత్తిరించినట్లు పిర్యాదులో పేర్కోంది. వైద్య పరీక్షల నిమిత్తం బాదితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.
రాంబాబు మాట్లాడుతూ రెండు నెలల క్రితం హైదరాబాద్ నుంచీ వచ్చినా అప్పటి నుంచీ తన మాట వినటం లేదని, గోడవ విషయం అందరితో చర్చిస్తూ నిరంతరం ఫోనులో మాట్లాడుతూందని అందుకే గుండు కొట్టానని తెలుపుతూండగా రాంబాబు పోలవరం ప్రాజెక్టులో డ్రైవరుగా పనిచేస్తూన్నాడు. వీరికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు.

**CSB Bank** Trusted Heritage Smart Future

## PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 13th February 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 30-01-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1201 | JAGGAMPETA | PEDAPUDI APPARAO | 7643318 | 1 | 576034.7 | 117.8 |
| 1202 | JAGGAMPETA | PINISETTI SURESH | 7654897 | 1 | 149442.67 | 30.7 |
| 1203 | JAGGAMPETA | KOPPISETTY SIVASANKAR | 7678143 | 1 | 150132.03 | 31 |
| 1204 | JAGGAMPETA | THOTA JANAKI | 7685696 | 1 | 109549.67 | 23.4 |
| 1205 | JAGGAMPETA | PATARA NAGESWARAO | 7687780 | 1 | 1709794.61 | 346.1 |
| 1206 | JAGGAMPETA | KALUVA GANESH SRIRAM | 7688271 | 2 | 1794681.49 | 362.5 |
| 1207 | JAGGAMPETA | KANDULA NARESH | 7697563 | 1 | 96107.52 | 19.4 |
| 1208 | JAGGAMPETA | MALLA ASHOK | 7721294 | 1 | 273573.48 | 56.9 |
| 1209 | JAGGAMPETA | DASARI SATHISH | 7722397 | 1 | 132700.36 | 26.8 |
| 1210 | JAGGAMPETA | YELCHURI VENKATA USHA TEJASWI | 7726296 | 1 | 832981.09 | 168 |
| 1211 | JAGGAMPETA | KARRA KRISHNARJUNA RAO | 7727749 | 1 | 731783.15 | 147.7 |
| 1212 | JAGGAMPETA | YERRAVARAPU GANGADHAR | 7731303 | 1 | 1712583.06 | 346.7 |
| 1213 | JAGGAMPETA | GAJJELA SURESH | 7732712 | 1 | 76223.98 | 15.5 |
| 1214 | JAGGAMPETA | PEYYALA LAKSHMI | 7734560 | 1 | 145602.34 | 29.4 |
| 1215 | JAGGAMPETA | KARRI VEERA DURGA MANIKANTA | 7736018 | 1 | 220542.16 | 44.5 |
| 1216 | JAGGAMPETA | CHIKKALA SIVA | 7739528 | 2 | 396534.58 | 81 |
| 1217 | JAGGAMPETA | PATTEM SEETHA DEVI | 7742457 | 1 | 395547.71 | 80.4 |
| 1218 | JAGGAMPETA | THUMMALA LOVARAJU | 7742683 | 1 | 190772.94 | 38.8 |
| 1219 | JAGGAMPETA | KOLA APPARAO | 7746759 | 2 | 383091.03 | 78.2 |
| 1220 | JAGGAMPETA | PEDEREDLA SIREESHA | 7749617 | 1 | 295788.7 | 60.4 |
| 1221 | JAGGAMPETA | JUTTUKA KALPANA | 7757406 | 1 | 240511.11 | 51.4 |
| 1222 | YELESWARAM | KOOSI PRASAD KUMAR | 4392625 | 3 | 376200.58 | 79.4 |
| 1223 | YELESWARAM | BELLANI SATYVATI | 4403492 | 1 | 10393.19 | 3.6 |
| 1224 | YELESWARAM | KONDEMPUDI SANTHI KRUPA | 4565341 | 1 | 143362.26 | 29.8 |
| 1225 | YELESWARAM | ALLI TIMOTHY | 4597581 | 1 | 37415.96 | 7.6 |
| 1226 | YELESWARAM | UNGARALA SIVAVEERALOVARAJU | 4606648 | 1 | 67604.28 | 14.3 |
| 1227 | YELESWARAM | ARJAMPUDI SRINIVASARAO | 4607177 | 2 | 104149.06 | 22.1 |
| 1228 | YELESWARAM | RAJASEKAR BODDU | 7359017 | 2 | 53698.97 | 11.6 |
| 1229 | YELESWARAM | SUTHI VEERA PRABHAKAR | 7415028 | 3 | 423537.99 | 88.5 |
| 1230 | YELESWARAM | KURUVELLA RAMBABU | 7415301 | 1 | 174271.61 | 36.1 |
| 1231 | YELESWARAM | PULAGAM SANTHI | 7416725 | 1 | 26541.45 | 5.8 |
| 1232 | YELESWARAM | KANURI LACHHABABU | 7417458 | 1 | 140102.16 | 31.3 |
| 1233 | YELESWARAM | PASALA PEDDIRAJU | 7425057 | 1 | 171783.66 | 36 |
| 1234 | YELESWARAM | GUDALA VIJAYA | 7426601 | 1 | 52284.45 | 11 |
| 1235 | YELESWARAM | PENDYALA ADINARAYANA | 7428179 | 1 | 28064.47 | 6.2 |
| 1236 | YELESWARAM | PANDU JAYA SRI | 7428859 | 2 | 513425.92 | 105.7 |
| 1237 | YELESWARAM | GUDALA TEJAMANI | 7432979 | 1 | 138368.28 | 29.1 |
| 1238 | YELESWARAM | KASAPU VEERA VENKATA SRINIVAS | 7433769 | 1 | 218188.3 | 44.7 |
| 1239 | YELESWARAM | KANDA RAMANA BABU RAMANA BABU | 7436387 | 1 | 231700.49 | 49.5 |
| 1240 | YELESWARAM | VEMPATAPU SUDHARANI | 7436765 | 2 | 285862.42 | 59 |
| 1241 | YELESWARAM | PONNAMANENI SRIKANTH | 7444200 | 1 | 153103.79 | 32.2 |
| 1242 | YELESWARAM | ATAM RUPAVANI | 7447279 | 1 | 57213.19 | 11.8 |
| 1243 | YELESWARAM | RAMISETTI SURIBABU | 7450005 | 2 | 362740.47 | 74.8 |
| 1244 | YELESWARAM | KURUVELLA NITYA VENKATA SANTOSHINI | 7450732 | 1 | 132504.81 | 27.7 |
| 1245 | YELESWARAM | ALLUMALLA DURGA PRASAD | 7456292 | 2 | 145428.16 | 30.4 |
| 1246 | YELESWARAM | NANDA ESWARA RAO | 7456415 | 1 | 221926.38 | 45.2 |
| 1247 | YELESWARAM | SUNKARA NAVEENA | 7470320 | 1 | 129061.56 | 27.2 |
| 1248 | YELESWARAM | GONTLA SATYA VENKATA CHENCHU KRISHNARAO | 7478088 | 1 | 121126.96 | 30 |
| 1249 | YELESWARAM | DARLANKA GANGARAO | 7479057 | 1 | 103132.97 | 21.5 |
| 1250 | YELESWARAM | MURUKURTHI NAGESWARARAO | 7479438 | 1 | 191320.34 | 39.4 |
| 1251 | YELESWARAM | KUNAPUREDDY SRINIVASARAO | 7489131 | 5 | 938141.54 | 202.6 |
| 1252 | YELESWARAM | DURGADEVI KUNAPUREDDY | 7489566 | 2 | 367794.41 | 74.9 |
| 1253 | YELESWARAM | PANDRANKI NARASIMHAMURTHI | 7499555 | 1 | 77192.46 | 17 |
| 1254 | YELESWARAM | VELPULA SURIBABU | 7499876 | 2 | 1157857.31 | 237 |
| 1255 | YELESWARAM | PENTAKOTA SATYANARAYANA | 7508689 | 1 | 254411.94 | 53 |
| 1256 | YELESWARAM | DUVVA VEERA KRISHNA | 7521073 | 1 | 131666.33 | 27.3 |
| 1257 | YELESWARAM | BARLANKI RAJU | 7525620 | 1 | 21893.48 | 5.5 |
| 1258 | YELESWARAM | CHAPPA SRI ANJANEYULU | 7525774 | 1 | 98406.78 | 20.5 |
| 1259 | YELESWARAM | NANDIKALLA CHINNA | 7528977 | 1 | 59000.6 | 12.8 |
| 1260 | YELESWARAM | CHENNA SUBRAMANYAM | 7537749 | 1 | 72950.57 | 15.5 |
| 1261 | YELESWARAM | TAMMIRSI CHAKRADHAR | 7538709 | 1 | 78204.74 | 17 |
| 1262 | YELESWARAM | GIDUTURI CHANDRA VENKATA GOVINDA RAJULU | 7554236 | 1 | 151076.11 | 32.8 |
| 1263 | YELESWARAM | ANTHIREDDI SRINU BABU | 7558517 | 2 | 384512.33 | 80 |
| 1264 | YELESWARAM | SURNIDI SURYANARAYANA | 7565392 | 1 | 47252.88 | 10.5 |
| 1265 | YELESWARAM | THOTTA VARAPRASAD | 7572570 | 1 | 90163.27 | 19 |
| 1266 | YELESWARAM | GUMMULURI SRI RAMANJANEYA SURESH PADMARAJU | 7582564 | 1 | 165078.43 | 34 |
| 1267 | YELESWARAM | SEVA RAJASEKHAR | 7583883 | 2 | 401150.66 | 83 |
| 1268 | YELESWARAM | KAKARA DURGA | 7590794 | 1 | 26413.22 | 7.7 |
| 1269 | YELESWARAM | POTNURI LOVARAJU | 7606831 | 4 | 310224.9 | 71 |
| 1270 | YELESWARAM | MATHURTI ESWARA RAO | 7617620 | 1 | 70867.77 | 14.8 |
| 1271 | YELESWARAM | DALE SURIBABU | 7618598 | 1 | 120406.62 | 27 |
| 1272 | YELESWARAM | THOTA DURGAPRASAD | 7620969 | 1 | 69507.77 | 14.3 |
| 1273 | YELESWARAM | MADEM APPARAO | 7629740 | 4 | 482622.38 | 99.8 |
| 1274 | YELESWARAM | VELPULA VEERA VENKATA LAKSHMI | 7632603 | 1 | 586289.93 | 119.9 |
| 1275 | YELESWARAM | SURISHETTI SURESH | 7641194 | 1 | 52192.05 | 11.5 |
| 1276 | YELESWARAM | BADA LAL PRUDHVI KUMAR | 7641771 | 1 | 31645.12 | 6.8 |
| 1277 | YELESWARAM | TUMMALAPALLI MERCI RANI | 7641884 | 1 | 169575.73 | 36.2 |
| 1278 | YELESWARAM | MANUPATI GOWTHAMI | 7647396 | 1 | 13309.31 | 3 |
| 1279 | YELESWARAM | SHAIK HUSSAIN | 7648427 | 1 | 121441.49 | 25 |
| 1280 | YELESWARAM | GAVIREDDY POTHURAJU | 7652202 | 1 | 347192.2 | 71 |
| 1281 | YELESWARAM | SAMANA SATYA PRASAD | 7654795 | 2 | 171999.34 | 37 |
| 1282 | YELESWARAM | JUVVINA SATHEESH | 7658856 | 1 | 18120.77 | 4 |
| 1283 | YELESWARAM | SRINIVAS GAVIREDDI | 7668571 | 1 | 198928.61 | 40.4 |
| 1284 | YELESWARAM | ALETI SAIGANGADHAR | 7670896 | 1 | 97909.08 | 20.2 |
| 1285 | YELESWARAM | RAMANAM NAGAJYOTI | 7699370 | 1 | 118043.14 | 25.3 |
| 1286 | YELESWARAM | TEKIMUDI VEERABABU | 7699690 | 2 | 215464.65 | 47.5 |
| 1287 | YELESWARAM | PARASA MAHESH | 7699974 | 1 | 224021.46 | 45.6 |
| 1288 | YELESWARAM | ROTTA BHADRARAO | 7704858 | 1 | 58360.69 | 12 |
| 1289 | YELESWARAM | BACHHA SATHISH | 7714621 | 2 | 42884.89 | 9.3 |
| 1290 | YELESWARAM | BODDU VENKATA RAMANA | 7717024 | 1 | 524769.95 | 106 |
| 1291 | YELESWARAM | NAGOJU LAKSHMI | 7726477 | 2 | 264364.82 | 55.9 |
| 1292 | YELESWARAM | PENDRA SRINU | 7728833 | 1 | 210527.24 | 43.7 |
| 1293 | YELESWARAM | SHIK AMAR | 7729683 | 1 | 15088.98 | 3.1 |
| 1294 | YELESWARAM | GALLA PADMAVATHI | 7731304 | 1 | 84066.16 | 17.1 |
| 1295 | YELESWARAM | CHIKKIREDDY AVINASH | 7732455 | 1 | 244783.11 | 50 |
| 1296 | YELESWARAM | MANDA VEERABABU | 7734381 | 1 | 179190.55 | 36.9 |
| 1297 | YELESWARAM | GANAJALA KRANTHI KUMAR | 7735497 | 3 | 54072.2 | 11.4 |
| 1298 | YELESWARAM | CHINNABOYINA VEERAVENKATA RAMANA | 7737433 | 1 | 77173.4 | 16 |
| 1299 | YELESWARAM | MAKIREDDY RATNA SEKHAR | 7737515 | 1 | 175785.04 | 37.2 |
| 1300 | YELESWARAM | CHINNABOYINA SRINU | 7737615 | 1 | 83654.4 | 18.8 |
| 1301 | YELESWARAM | APPALARAJU BATTULA | 7741840 | 1 | 170041.59 | 35.5 |
| 1302 | YELESWARAM | KURUVELLA VEERA VENKATA DURGA SAI ARAVIND | 7749356 | 1 | 289245.38 | 59.4 |
| 1303 | YELESWARAM | PASALA AKHILA DEVI | 7750208 | 2 | 274580.7 | 59.2 |
| 1304 | YELESWARAM | MANCHINA ANAND KUMAR | 7751968 | 1 | 237529.62 | 49.5 |
| 1305 | YELESWARAM | BANDELA SURESH | 7753108 | 2 | 222321.72 | 45.7 |
| 1306 | YELESWARAM | GANAPATHI RAJU POTNURI | 7753760 | 2 | 362303.69 | 74.8 |
| 1307 | YELESWARAM | GONTIREDDI SRIDHAR | 7754623 | 1 | 23131.14 | 5 |
| 1308 | YELESWARAM | AMALADASU AYYAPPA | 7756665 | 1 | 31609.59 | 6.7 |
| 1309 | YELESWARAM | SAMMITI VENKATESWARARAO | 7769678 | 1 | 369138.58 | 92.8 |
| 1310 | DOWLESWARAM | PEDDIREDDY SATISH KUMAR | 4501954 | 1 | 69127.14 | 14 |
| 1311 | DOWLESWARAM | DARAPU SIVAJI GANESH | 4504258 | 1 | 159322.05 | 33 |
| 1312 | DOWLESWARAM | ANNIBOYINA SIMHACHALAM | 4532959 | 1 | 23625.47 | 5.1 |
| 1313 | DOWLESWARAM | CHEVAKULA DURGA | 4540686 | 1 | 130814.1 | 27 |
| 1314 | DOWLESWARAM | SURANI DURGA BHAVANI | 4545740 | 1 | 109390.43 | 22 |
| 1315 | DOWLESWARAM | KAKARA PAPA | 4555606 | 4 | 405090.35 | 81.6 |
| 1316 | DOWLESWARAM | NANDIKOLLA SURESH KUMAR | 4569459 | 1 | 154346.91 | 31.5 |
| 1317 | DOWLESWARAM | MIDDE MURALIKRISHNA | 4603634 | 1 | 115103.32 | 23.4 |
| 1318 | DOWLESWARAM | TATAPUDI KENNEDY | 4610789 | 1 | 19977.9 | 4 |
| 1319 | DOWLESWARAM | RAJESH VELPURI | 4620498 | 2 | 68208.88 | 13.7 |
| 1320 | DOWLESWARAM | BONTHU DEVI | 4629222 | 1 | 139434.22 | 28.5 |
| 1321 | DOWLESWARAM | YELURI MAHESH | 4635680 | 1 | 214202.2 | 43.5 |
| 1322 | DOWLESWARAM | KARAKU SAMUYELU | 4640905 | 1 | 37242.12 | 7.6 |
| 1323 | DOWLESWARAM | CHADALAVADA SUNIL BABU | 4641891 | 1 | 22285.66 | 4.8 |
| 1324 | DOWLESWARAM | MEESALA PURNIMA | 4642899 | 1 | 193361.89 | 39 |
| 1325 | DOWLESWARAM | PATTAPAGALU NAGA CHANDRASEKHAR | 4648829 | 1 | 87570.43 | 17.6 |
| 1326 | DOWLESWARAM | MANIKANTA BUDDALA | 4652021 | 1 | 18392.89 | 3.7 |
| 1327 | DOWLESWARAM | CHIDIPI ARAVIND | 4652413 | 1 | 84680.51 | 17 |
| 1328 | DOWLESWARAM | TATIPAKA RAMANA | 4657941 | 4 | 427887.74 | 89.7 |
| 1329 | DOWLESWARAM | RAMBABU DESETTI | 4659261 | 1 | 81522.47 | 16.6 |
| 1330 | DOWLESWARAM | NODAGALA NAGESWARA RAO | 4661418 | 2 | 298802.2 | 60.7 |
| 1331 | DOWLESWARAM | VENKATA RAMANA POLETI | 4661546 | 1 | 49468.39 | 10.5 |
| 1332 | DOWLESWARAM | KARRI SHANKAR RAMA KUMAR | 4664221 | 1 | 131349.11 | 26.7 |
| 1333 | DOWLESWARAM | BALLENI BHAVANI SHANKAR | 4664844 | 1 | 13465.26 | 3 |
| 1334 | DOWLESWARAM | MUTYALAPALLI SRIDEVI | 4666415 | 2 | 329201.3 | 67.1 |
| 1335 | DOWLESWARAM | BAGADI JHANSI | 4666592 | 1 | 113423.6 | 23 |
| 1336 | DOWLESWARAM | KAMMARA SUMABINDU | 4667347 | 1 | 63936.98 | 13 |
| 1337 | DOWLESWARAM | KODEM RAJEEV BABU DORA | 4667725 | 1 | 22002.42 | 4.7 |
| 1338 | DOWLESWARAM | SAI KUMAR VASA | 4668628 | 1 | 137318.67 | 28 |
| 1339 | DOWLESWARAM | PEKETI RAJESH | 4674168 | 1 | 204359.2 | 42 |
| 1340 | DOWLESWARAM | CHANDANADI PRABHUDAS | 4674184 | 1 | 54500.58 | 11.2 |
| 1341 | DOWLESWARAM | VINAKOTI SUNANDA | 4674573 | 1 | 83678 | 17.2 |
| 1342 | DOWLESWARAM | NACHU PHANI SRIDEVI | 7292337 | 3 | 899223.41 | 182 |
| 1343 | DOWLESWARAM | CHILUKURI SATYANARAYANA | 7377802 | 2 | 2487963.83 | 501.2 |
| 1344 | DOWLESWARAM | MUDEDLA SRINIVASA RAO | 7519549 | 2 | 405219.6 | 82.7 |
| 1345 | DOWLESWARAM | KUDIPUDI MANIKANTA | 7537792 | 1 | 291799.11 | 59 |
| 1346 | DOWLESWARAM | MUDEDLA NAGA DURGA | 7540902 | 1 | 520671.74 | 107.3 |
| 1347 | DOWLESWARAM | PAMARTHI KANAKADURGA | 7550838 | 1 | 152928.1 | 31 |
| 1348 | DOWLESWARAM | BODAPATI NAGARAJU | 7612499 | 1 | 57946.75 | 11.9 |
| 1349 | DOWLESWARAM | KOMMU SURESH | 7629825 | 1 | 78933.27 | 16.1 |
| 1350 | DOWLESWARAM | POLAVARAPU SRINIVAS RAO | 7667617 | 2 | 689602.06 | 138.7 |
| 1351 | DOWLESWARAM | BIKKINA SATYANARAYANA | 7670925 | 1 | 93938.69 | 19 |
| 1352 | DOWLESWARAM | YADLAPALLI VIGHNESWARA RAO | 7685611 | 1 | 257789.38 | 52.2 |
| 1353 | DOWLESWARAM | ATTILI SANTHOSHI MAHALAKSHMI | 7685978 | 3 | 1920902.37 | 388.1 |
| 1354 | DOWLESWARAM | YANTRAPRAGADA SAI BABA | 7696744 | 2 | 464475.6 | 93.7 |
| 1355 | DOWLESWARAM | BOKKA HIMABINDU | 7705916 | 1 | 245733.21 | 49.9 |
| 1356 | DOWLESWARAM | KALAVATHI JAIN | 7706632 | 1 | 97164.93 | 19.5 |
| 1357 | DOWLESWARAM | BAILAPUDI SRINU | 7713144 | 1 | 311266.02 | 63.1 |
| 1358 | DOWLESWARAM | NIMMAGADDA ARUNAKUMARI | 7713983 | 2 | 2201271.11 | 444.7 |
| 1359 | DOWLESWARAM | IMANDI ANANTHA KRISHNA | 7715331 | 2 | 577907.29 | 116.7 |
| 1360 | DOWLESWARAM | CHERUKURI PHANIKUMARI | 7724195 | 2 | 244325.55 | 49.2 |
| 1361 | DOWLESWARAM | SANGULA SRINIVASRAO | 7724220 | 1 | 670995 | 135 |
| 1362 | DOWLESWARAM | CHEKKA ANITHA KUMARI | 7726650 | 2 | 332911.35 | 71 |
| 1363 | DOWLESWARAM | BUDDALA DEVI | 7730764 | 1 | 218253.11 | 44 |
| 1364 | DOWLESWARAM | SHAIK BASHA | 7733203 | 4 | 1011481.76 | 205.5 |
| 1365 | DOWLESWARAM | PULI SRINIVASU | 7736659 | 3 | 696667.42 | 141.2 |
| 1366 | DOWLESWARAM | SYED JEELANY | 7737535 | 4 | 1087931.19 | 220.9 |
| 1367 | DOWLESWARAM | VANUMU SRINIVAS | 7738828 | 3 | 661875.76 | 133.8 |
| 1368 | DOWLESWARAM | BUSI SURESH KUMAR | 7739264 | 1 | 458629.73 | 93 |
| 1369 | DOWLESWARAM | SURYAVAMSA SURENDAR | 7740111 | 1 | 370342.22 | 75 |
| 1370 | DOWLESWARAM | CHANDANADI PADMA | 7747800 | 3 | 511542.3 | 104.3 |
| 1371 | DOWLESWARAM | KHANDAVALLI SRI SATYA | 7750895 | 1 | 15961.64 | 4 |
| 1372 | DOWLESWARAM | AKULA SRI HAREESH | 7752027 | 1 | 452516.89 | 92.4 |
| 1373 | DOWLESWARAM | PANNIRU RAMBABU | 7752310 | 1 | 593350.44 | 121.2 |
| 1374 | DOWLESWARAM | KURACHA PATTABHIRAMAYYA | 7752911 | 2 | 697310.35 | 142.4 |
| 1375 | DOWLESWARAM | MOGADA JAYAKUMAR | 7753041 | 2 | 251996.88 | 51.5 |
| 1376 | KADIYAM | MORTHA MOHAN KRISHNA | 4086596 | 1 | 119927.97 | 24.8 |
| 1377 | KADIYAM | DHUNGA SATYAVATHI | 4511134 | 1 | 51159.7 | 10.4 |
| 1378 | KADIYAM | ADAPA SIVA SIVA JYOTHI | 4512806 | 1 | 42639.97 | 10.3 |
| 1379 | KADIYAM | SIMMA PRASAD | 4516003 | 3 | 169207.37 | 34.47 |
| 1380 | KADIYAM | ANEM NAGASANKAR | 4519895 | 1 | 28510.43 | 5.8 |
| 1381 | KADIYAM | GUDAPATI SEETHA RATHNAM | 4521305 | 1 | 18208.24 | 3.7 |
| 1382 | KADIYAM | BALAD JAYANTHI | 4522059 | 1 | 195176.22 | 39.5 |
| 1383 | KADIYAM | PEDDAPUDI SATYANARAYANA | 4526791 | 2 | 100387.48 | 20.6 |
| 1384 | KADIYAM | ADAPA PRABHAKARARAO | 4532147 | 1 | 57203.59 | 11.81 |
| 1385 | KADIYAM | VEERAVALLI GANGA BHAVANI | 4533356 | 1 | 24641.26 | 5.1 |
| 1386 | KADIYAM | CHEEKATLA S WILSON PAUL | 4533412 | 1 | 78931.53 | 19.2 |
| 1387 | KADIYAM | TATTAVARTHI NAGALAKSHMI | 4552466 | 1 | 15663.69 | 3.8 |
| 1388 | KADIYAM | PALLA NAGABABU | 4556296 | 1 | 131572.35 | 27.6 |
| 1389 | KADIYAM | JANGAM VIJAYALAKSHMI | 4556936 | 1 | 56528.5 | 11.65 |
| 1390 | KADIYAM | GOLLAPALLI RAJA PRASANNA KUMAR | 4557986 | 1 | 78036.76 | 16.2 |
| 1391 | KADIYAM | PENIGADI DURGA RAO | 4560576 | 5 | 627259.04 | 127.1 |
| 1392 | KADIYAM | KORLA VEERAJAMMA | 4561828 | 1 | 142514.08 | 28.8 |
| 1393 | KADIYAM | SHEIK IMRAN | 4566868 | 2 | 216547.04 | 44.2 |
| 1394 | KADIYAM | GOLLA SUJATHA | 4567852 | 1 | 147249.74 | 30.3 |
| 1395 | KADIYAM | NALLAMILLI VEERALAXMI | 4569350 | 1 | 43151.4 | 9.9 |
| 1396 | KADIYAM | BODAPATI SUDHA RANI | 4571763 | 1 | 12388.71 | 2.5 |
| 1397 | KADIYAM | NALLAMILLI RAMANA | 4592631 | 1 | 11127.81 | 2.4 |
| 1398 | KADIYAM | PATHAGOLUSULA PRATHAP | 4594077 | 1 | 24136 | 5.2 |
| 1399 | KADIYAM | TEKI VIJAYA BHARATHI | 4617480 | 1 | 205260.69 | 42.3 |
| 1400 | KADIYAM | GUTTULA VEERA VENKATA SATYANARAYANA | 4620481 | 2 | 47466.38 | 10.08 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

EAST GODAVARI | 03 February 2024

వార్త


దూరదృష్టి లేనివ్యక్తి ఉన్నతాశయాలు సాధించలేడు. గొప్పపనులు చేపట్టలేడు.

-ఉడ్రోవిల్సన్

# పంచాయతీలను పాడు చేయొద్దు

జాతిపిత మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని పాలకపెద్దలు ఏనాటి నుంచో చెప్తున్నా ఆచరణకు వచ్చేసరికి హామీలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా నేటికీ గ్రామీణవ్యవస్థ అస్తవ్యస్తంగానే ఉంది. కనీసం రాజ్యాంగం కల్పించిన అధికారాలు కూడా స్థానిక సంస్థల ప్రతినిధులకు అప్పగించేందుకు పాలకపెద్దలు ఇష్టపడడం లేదు. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గురించి స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ఎందరో నాయకులు ఇవే మాటలు చెప్తూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. వాటికి కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటి కప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే గ్రామ సర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూ వచ్చారు. అధికారం లేని ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కొనలేని దురదృష్టపు పరిస్థితులు తెచ్చిపెట్టారు. ఒకనాడు సర్పంచులకు ఉన్న ప్రాధాన్యత నేడు కానరావడం లేదనేది కాదనలేని వాస్తవం. ఇందుకు కారణం వారూ వీరు అనే దానికంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని చెప్పకతప్పదు. గ్రామ స్థాయిలో ఎన్నో కమిటీలుపెట్టి సర్పంచులను పక్కకు పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితులు తీసుకు వచ్చారు. ఒకరకంగా చెప్పాలంటే సర్పంచులకు సమాంతరంగా పదవులు సృష్టించారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత కూడా లేకుండాపోయింది. నేతలు వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలని నూతనోత్సాహంతో ఎందరో యువకులు ఎన్నికల్లో పోటీ చేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాము చేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుం కట్టారు. ఈ చట్టాల వలలో తాము ఏమీ చేయలేమనే విషయం అర్థంకావడానికి వారికి చాలా కాలం పట్టింది. అయితే తమ గ్రామప్రజలకు తాము చేసిన వాగ్దానాలు పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి కొన్ని గ్రామాల్లో పనులు పూర్తి చేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడం, ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి మరొకపక్క గ్రామప్రజల ముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణరాష్ట్రంలోనే ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈ పరిస్థితుల్లో జనవరి 31వతేదీతో వారి పదవీ కాలం గడువు పూర్తయిపోయింది. ఫిబ్రవరి ఒకటి నుంచి వారు మాజీలు అయిపోయారు. ప్రత్యేక అధికారులను నియమించారు. రికార్డులు అన్నీ స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు వస్తాయోరావో తెలియదు. వస్తే ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. అలాంటి వారిపరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. ఒకనాడు పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచులు అంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానికసంస్థలకు రెండువేల సంవత్సరాల కుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయి. అప్పుడు కూడా గ్రామసభలుండేవి. గ్రామసభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలతో ఆనాటి రాజరికం వ్యవస్థ ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదోఒక రూపంలో మనదేశంలో కొనసాగుతూనే వస్తున్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒక ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానికసంస్థలకు అవసరమైన అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952 నుంచి ఎన్నో కమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు ,చేర్పులు ఈ పంచాయతీ రాజ్ వ్యవస్థలో చేశారు. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలకపెద్దలకు మనసు ఒప్పడం లేదు. రానురాను పంచాయతీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్ చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాఎన్ని ప్రభుత్వాలుమారినా, ఎందరు నేతలు మారినా అధికార వికేంద్రీకరణలోమాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్న పెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయతీరాజ్ వ్యవస్థ పునాది లాంటిది. అందులో సర్పంచులు చాలా కీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రజాస్వామ్యం ప్రజాస్వామ్యం అంటూ పదేపదే వల్లించే నేతలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా వాయిదాలు వేసుకుంటూ ప్రత్యేక అధికారాలతో కాలం గడపడం ఏకోణంలో చూసినా సమంజసంకాదు. ప్రజాస్వామ్యానికి మూలమైన స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయొద్దు.

డబ్బులేని వారిని చట్టం శాసిస్తుంది. చట్టాన్ని ధనవంతులు శాసిస్తారు.



గోల్డ్‌స్మిత్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## అప్రెంటిస్ విధానం అన్యాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6100 ఉపాధ్యాయ పోస్టులతో డిఎస్సీ వేయడానికి మంత్రివర్గం నిర్ణయం తీసుకొంది. అదేవిధంగా ఈడిఎస్‌సిద్వారా నియమించబడే ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాలు గౌరవ వేతనం ఇస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఎన్నో ఉద్యమాల ద్వారారద్దు కాబడిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి పునరుద్ధరించడం తగదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని రకాల అర్హతలతోపాటు టెట్ పరీక్షల్లో కూడా ఉత్తీర్ణత సాధించిన తర్వాత డిఎస్సీద్వారా ఉపాధ్యాయ నియామకాలు చేపడుతూఅప్రెంటిస్ విధానం అమలులోకి తేవడం ఉపాధ్యాయులను మానసిక క్షోభకు గురి చేస్తున్నది. అప్రెంటిస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. ఈ.డి.ఎస్.సి ద్వారా చేపట్టే నియామకాలన్నీ రెగ్యులర్ నియామకాలుగానే ఉండాలి. వారిని పూర్తి వేతనంతో నియమించాలి. అనేక ఉద్యమాలు, సమ్మెల ద్వారా సాధించుకున్న అప్రెంటిస్ విధానం రద్దును తిరిగి తీసుకురావడం అన్యాయం.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## వీధి కుక్కల స్వైర విహారం

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారంచేస్తూ చిన్నపిల్లలను కరుస్తున్నాయి. గాయపరుస్తున్నాయి. చిన్న పిల్లల ఇంటి నుండి బయలుదేరి బడికి వెళ్లి తిరిగి ఇంటికిరావడం వీధి కుక్కలతో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కొన్ని కుక్కలకు చర్మంపై వెంట్రుకలు కూడా లేకుండా ఒక రకమైన వింత వ్యాధితో ఉంటున్నాయి. వీధులలోకుక్కలు గుంపులుగుంపులుగా తిరుగుతున్నాయి. బాటసారులపై కూడా దాడులు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో సిబ్బందితో వైద్య ఆరోగ్యశాఖ, పశుసంవర్ధకశాఖ సంయుక్త ఆధ్వర్యంలో వీధి కుక్కలకు టీకాలు వేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## చెడు అలవాట్లను మానుకోవాలి

భారత్, బంగ్లాదేశ్, నేపాల్ వంటి దక్షిణాసియాదేశాల్లో ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల పెదవి, నోటికేన్సర్ కేసులు పెరుగుతున్నట్లు లాన్సెట్ అధ్యయనం వెల్లడించింది. కాబట్టి ఖైనీ, గుట్కా తదితర పొగాకు ఉత్పత్తుల జోలికిపోకుండా జాగ్రత్తపడాలి. ఒకవేళ అలవాటు ఉంటే వెంటనే మానుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## సమాచార కమిషనర్లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఆయుధం లాంటిది. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచే సమాచార హక్కుఅమలు తీరుకు సంబంధించిన రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల రాష్ట్ర సమాచార కమిషన్‌లో లక్షలాది రెండవ అప్పీలు పెండింగ్‌లో ఉండటం వల్ల ప్రజలకు కావలసిన సమాచారం సకాలంలో రాకపోవడం వల్ల సమాచార హక్కు చట్టం అమలు సక్రమంగా లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులు కూడాలేవు. మూలకు పడవేసి ఉంచారు. అధికారులకు అవగాహన లేదు. కొత్త ప్రభుత్వం తక్షణమే స్పందించి సమాచార హక్కుచట్టం అమలుతీరు మెరుగుపరిచేందుకు కృషి చేస్తూ సమాచార హక్కు కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## డిఎస్సీ మెగా జగన్నాటకం

ఐదేళ్లక్రితం పాదయాత్రలో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్రలోని రాజాం, శ్రీకాకుళంలలో జరిగిన బహిరంగ సభలో 23వేల టీచర్ పోస్టులతో అధికారంలోనికి వస్తే భర్తీ చేస్తామని, యేటేటా డిఎస్సీ ప్రకటిస్తామని, జాబ్ క్యాలెండరన్ విడుదల చేస్తామని మెగా హామీనే ఇచ్చారు. తీరా ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక ఐదేళ్లు కావస్తున్నా మెగా కాదు కనీసం మినీ అయిన ప్రకటించకపోవడం విడ్డూరం. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తుండడంతో డిఎస్సీ నాటకానికి తెరతీశారు. ఐదేళ్లుగా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేసి నిరుద్యోగులను నిలువునా దగా చేశారు. ఒకసారి 23వేల పోస్టులు భర్తీ అన్నారు. మరోసారి 18,250 ఖాళీలు ఉన్నట్లు అసెంబ్లీ సాక్షిగా లెక్కలు వల్లించారు. ఇంకోసారి మాటమరిచి 8,366 మాత్రమే అంటూ సర్దిచెప్పారు. పోస్టులు భర్తీ చేయకుండానే పోస్టుల సంఖ్యకు కోత పెట్టేశారు.

-తూలుగు రమణారావు, శ్రీకాకుళం

## పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు

విద్యార్థుల వార్షిక పరీక్షలు మొదలవుతున్నాయి. ఇక పిల్లలపై ఒత్తిడి పెరుగుతుంది. తల్లిదండ్రులు వారి పిల్లలను ఇతర పిల్లలతో పోల్చడం, వారికి రాబోయే మార్కులకు టార్గెట్ పెట్టడం, కాస్త తక్కువస్థాయి ఉన్న వారిని నిరుత్సాహ పరచడం పూర్తిగా మానుకోవాలి. మనపిల్లలకోసం ఇతరులతో గొప్పలు చెప్పుకోవడం మానాలి. ఉపాధ్యాయుల సూచనలను పాటించాలి.

-బోల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే

**డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు.**

దామెర్ల సాయిబాబ

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడం నైపుణ్యం. పూర్తి చేయడం సామర్థ్యం. మానవ జాతిని ప్రధానంగా యువతను పట్టిపీడిస్తున్న బ్రహ్మరాక్షసి మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేయాలనేది పాలకులతోసహా అందరికి తెలిసిందే. మాదకద్రవ్యాల వ్యసనం మానవజాతి వినాశనానికి దారి తీస్తున్నదని దాన్ని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందనిఎంతోకాలంగా పాలకులు పదేపదే చెబుతున్నారు. దీనిని ఎలా నిరోధించాలో కూడా తెలియంది ఏమీకాదు. కానీ ఆ రక్కసిని పారద్రోలలేకపోతున్నారు. కారణాలు ఏమైనా, కారకులు ఎవరైనా ఈ పిశాచి భావిభారత పౌరులుగా ఎదిగి దేశాన్ని పురోగాభివృద్ధివైపు పరుగులు పెట్టించాల్సిన యువతను పట్టిపీడిస్తున్నది. అధునాతనమైన శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో అద్భుత విజయాలు సాధిస్తున్న మానవుడు ఈమత్తు రక్కసి పోరులో చతికిలపడిపోతున్నాడు. ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా ఈమత్తు సామ్రాజ్యం విస్తరించిపోతున్నది. గత ఐదేళ్లుగా పరిశీలిస్తే వేలాది కోట్ల రూపాయల విలువైన మత్తుమందులు పట్టుబడుతూనే ఉన్నాయి. ఈ మత్తు వ్యాపారం ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ హెరాయిన్ వాడకం దాదాపు రెండు వేల టన్నులకు మించిందంటే పరిస్థితి ఏ స్థాయికి వెళ్లిందో ఊహించుకోవచ్చు. మత్తుపదార్థాలకు భారత్ అతిపెద్ద మార్కెట్‌గా తయారైంది. దాదాపు కోటిఎనభై లక్షల మంది మైనర్లు మత్తు పదార్థాలకు అలవాటుపడినట్లు కేంద్ర అధ్యయనంలో బయటపడింది. కోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించినట్లు దాదాపు 16కోట్ల మందికిపైగా మద్యానికి అలవాటుపడ్డారని, మూడు కోట్ల పదిలక్షల మందివరకు గంజాయి తాగుతున్నారని, మరో రెండుకోట్ల అరవై లక్షల మందికిపైగా డ్రగ్స్‌కు అలవాటుపడ్డారని కేంద్రం నివేదికలో వెల్లడించింది. మారుతున్న జీవన విధానం, అధిక మొత్తంలో లభించే ఆదాయం యువతను ఈ వక్రమార్గంలో నడిపిస్తున్నది. హుక్కా కేంద్రాలు, ఇంకొన్ని రెస్టారెంట్ల మొదలు విద్యాలయాలు, ప్రయాణ ప్రాంగణాలు, నగరాలశివారుల్లోని పారిశ్రామికవాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నది. దీనిని నిరోధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. పట్టుబడిన కేసుల్లో అధికశాతం న్యాయస్థానాల్లోనే వీగిపోతున్నాయి. తాజాగా హైదరాబాద్‌కు సంబంధించి వివిధ అబ్కారీ పోలీసుస్టేషన్లలో నమోదైన ఆరుకేసులను న్యాయస్థానం గురువారం కొట్టివేసింది. వాస్తవంగా ఈ కేసుల పూర్వాపరాలు పరిశీలిస్తే అప్పట్లో తెలంగాణాలోనే కాదు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. డ్రగ్స్‌సరఫరాలో కీలక సూత్రధారి, ఎంతోకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొంటున్న కెల్విన్‌ను వ్యూహాత్మకంగా వలపన్ని పట్టుకొన్నారు. అతడి సెల్‌ఫోన్, బ్యాంకుఖాతాల ఆధారంగా దాదాపు అరవైమందిని విచారించారు. ముప్పై మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కొందరు ప్రముఖులను విచారణ చేసే సందర్భంగా చేసిన హడావుడి అంతాఇంతాకాదు. ఈ కేసులు దర్యాప్తుకు సీనియర్‌అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకబృందాన్ని (సిట్)ఏర్పాటుచేశారు. మాదకద్రవ్యాల వ్యాపారంలోకానీ వినియోగంలో కానీ ఎంతటి వారు ఉన్నా ఉపేక్షించే ప్రసక్తేలేదని పెద్దపెద్ద ప్రకటనలు, హెచ్చరికలు జారీచేశారు. అప్పటి నుండి విచారణ జరుగుతూనే ఉంది. అందులో కొన్ని కేసులు గతంలోనే న్యాయస్థానం కొట్టివేయగా తాజాగా గురువారం మరో ఆరు కేసులు సరైన రుజువులు లేని కారణంగానే వీగిపోయాయి. సాక్ష్యాలు లేకపోవడమే కాదు, పాటించాల్సిన విధానాన్ని కూడా పాటించలేదని దర్యాప్తు అధికారులపై కోర్టు అసహనం వ్యక్తంచేసింది. కేసులను సమర్థవంతంగా దర్యాప్తు చేసి తిరుగులేని, సాక్ష్యాలు, రికార్డులతో న్యాయస్థానాల ముందు దర్యాప్తు అధికారులు రుజువుచేయలేక పోయారనే అధికారుల అసమర్థత మరొకసారి బయటపడింది. ప్రధాన నిందితుడు కెల్విన్‌పై నమోదైన కేసు మాత్రం ఇంకా విచారణ దశలో ఉంది. ఇక్కడేకాదు దేశవ్యాప్తంగా డ్రగ్స్‌కు సంబంధించిన చాలాకేసుల్లో దర్యాప్తు అధికారులు సాక్ష్యాలు సేకరించి న్యాయస్థానాల ముందు రుజువుచేయడంలో విఫలమవుతున్నారు. గత అయిదేళ్లుగా డ్రగ్స్‌కు సంబంధించిన కేసులను పరిశీలిస్తే నాలుగు శాతం కేసుల్లో కూడా శిక్షలు పడలేదనే రికార్డులే వెల్లడిస్తున్నాయి. కేసులు నమోదు చేసేటప్పుడు ఉన్న శ్రద్ధ ఆ తర్వాత దర్యాప్తులోనూ న్యాయస్థానాల ముందు రుజువు చేయడంలోనూ అధికారులలో ఉండడం లేదనేవాదన తోసిపుచ్చలేం. యువతను నిర్వీర్యం చేసి జాతి ప్రయోజనాలను దెబ్బతీసే ఈ మత్తుమందులను నిర్మూలించేందుకు ఎన్నో దేశాలు పకడ్బందీ వ్యూహాలతో పదునైన చట్టాలతో అడుగులు ముందుకు వేస్తున్నాయి. చైనా, వియత్నాం, థాయిలాండ్, సౌదీ అరేబియా, కంబోడియా, ఇండోనేషియా, ఉత్తరకొరియా తదితర దేశాలు మత్తుమందుల నేరాల్లో మరణశిక్షలు వేయడానికి కూడా వెనుకాడడం లేదు. ఫిలిప్పీన్స్‌లో అయితే ఒకసారి ఆ పాలకులు మరో అడుగు ముందుకువేసి మత్తుమందుల వ్యాపారంలో భాగస్వాములైన వందలాది మందిని కాల్చిచంపింది. అమెరికా లాంటి దేశాలు మత్తుమందుల నియంత్రణ, నిరోధం చేసేందుకు యేటా వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నాయి. ఇలా ఎన్నోదేశాలు రకరకాల వ్యూహాలతో ఈ మత్తుపై యుద్ధాన్నే ప్రకటిస్తుంటే మనదేశంలో ఏదో నామమాత్రపు కేసులతో చేతులు దులుపుకుంటున్నారు. ఉన్న చట్టాలను సమర్థవంతంగా అమలు చేయలేకపోతున్నారు. ఫలితంగా ఈ మత్తువ్యాపారం అంతకంతకు పెరిగిపోతున్నది. ఇక గంజాయిసాగుఊహించని రీతిలో విస్తరించడం ఆందోళన కలిగించే అంశం. తెలుగు రాష్ట్రాల్లోనూ అటవీ ప్రాంతాల్లో వేలాది ఎకరాల గంజాయి సాగు చేస్తున్నట్లు సమాచారం. క్వింటాళ్ల కొద్దీ గంజాయి పట్టుబడుతూనే ఉంది. గంజాయి రవాణాలోనూ, వినియోగంలోనూ ఉన్నత చదువులు అభ్యసించిన విద్యార్థులు కూడా భాగస్వాములు కావడం ఆందోళన కలిగించే అంశం. మొత్తం మీద మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. ఎనిమిది, తొమ్మిది తరగతులు చదువుతున్న బాలబాలికలు కూడా ఒకవ్యూహం ప్రకారంఎరవేసిమత్తులోకి దించుతున్నారు. ఈ వారంలో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గంజాయితో తయారుచేసిన చాక్లెట్లను పిల్లలకు అమ్ముతూపట్టుబడ్డారు. ఆ చాక్లెట్లు తిన్నపిల్లలు వెకిలి, వింత చేష్టలతో వ్యవహరిస్తుండడంతో ఆ ఉపాధ్యాయులు పోలీసుల దృష్టికి తీసుకుపోవడంతో ఇదిబయటపడింది. మాదకద్రవ్యాల వినియోగంతో జరుగుతున్న అరిష్టం అంతాఇంతా కాదు. కోట్లాది మంది చితికిపోతున్నారు. అనేక ప్రమాదాలకు, నేరాలకు ఇవి కారణమవుతున్నాయని ఎన్నో నివేదికలు, అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. దీనికితోడు ఉగ్రవాదులకు కూడా ఈ వ్యాపారం ఎంతో లాభదాయకంగా మారిందని పోలీసుల దర్యాప్తులోనే బయటపడింది. ఈ మత్తులో ఉన్నప్పుడు వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండాపోతున్నది. ఆ మధ్య తమిళనాడులో మత్తులో ఐదుగురు పిల్లలను, భార్యను గొడ్డలితో ముక్కలు ముక్కలుగా నరికిన సంఘటన దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటుంబం మొత్తాన్ని చంపిన తర్వాత మత్తు దిగిన తర్వాత తను చేసిన ఘోరాన్ని చూసి ఆ వ్యక్తి కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. అంతకు ముందు రోజు తండ్రినే కిరాతకంగా నరికిచంపాడు ఒక యువకుడు. ఆ యువకుడు కూడా పూర్తిగా మాదకద్రవ్యాల మత్తులో ఉన్నట్లు దర్యాప్తు అధికారులు చెప్పారు. ఇలాంటి సంఘటనలు ఒకటి, రెండు కాదు. దేశవ్యాప్తంగా ఎన్నో జరుగుతున్నాయి. నగరాల శివారుల్లో జరుగుతున్న రేవ్ పార్టీల్లో యువతీయువకుల్లో అధికశాతం ఈ మత్తులో జోగుతున్నట్లు పోలీసుల దర్యాప్తులోనే బయటపడుతున్నాయి. దర్యాప్తుల్లోని డొల్లతనంలో వీగిపోతున్న కేసులే మళ్లీ మళ్లీ ఈ వ్యసనం విస్తరించడానికి దోహదపడుతున్నాయి. ఏదోరకంగా శిక్షల నుండి తప్పించుకోవచ్చనే నమ్మకం పెరిగిపోతున్నది. పాలకులు ఆలోచించాలి. డ్రగ్స్ వినియోగంలో కానీ, వ్యాపారంలో కానీ పట్టుబడితే జీవితకాలం జైళ్లలో మగ్గిపోవాలనే భయం నేరస్తుల్లో ఏర్పడాలి. అందుకు ముఖ్యంగా దర్యాప్తు అధికారులు తమ చదువు, అనుభవం, తెలివి, సామర్థ్యం, నైపుణ్యం అన్నీ కేసుల పరిశోధనలలో చూపించాలి. జాతి భవిష్యత్తునే తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈ మాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తప్పే అవకాశాలు లేవు. •

## ఒక్క మాట

# 'కలాలపై తూటాలు' యుద్ధ నేరాల వంటివే..

డి.జె.మోహన్‌రావు

ఈ వేగవంతమైన ప్రపంచంలో మనం అంతే వేగంగా ప్రపంచంలోని జరుగుతున్న వివిధ సంఘటలన్నీ తెలుసుకుంటున్నాం. వీటిని అందించడంలో జర్నలిస్టుల పాత్ర వెలకట్టలేనిది. ఇటీవల కాలంలో గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వీడియోల రూపాల్లో, వార్తల రూపంలో బాహ్య ప్రపంచానికి తెలపడానికి వందల మంది జర్నలిస్టులు రాత్రనక, పగలనక అనేక కష్టాలు పడుతున్నారు. ఈ క్రమంలో కొందరు అసువులు బాశారు. ఐక్యరాజ్యసమితి నిపుణులు గాజాలో జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలపై జరిగిన ఘోరమైన దాడులను ఖండించారు. నిపుణులు విడుదల చేసిన ఒక ప్రకటనలో గాజాపై యుద్ధాన్ని ఇటీవలి చరిత్రలో జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన సంఘర్షణగా అభివర్ణించారు. గాజాలో రిపోర్టింగ్ చేస్తున్న పాలస్తీనా జర్నలిస్టులు మారణహోమం, విధ్వంసం మధ్య తమ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బయట ప్రపంచానికి కనిపించని భయానక సంఘటనలను బహిర్గతం చేస్తున్నారు. అక్కడి జర్నలిస్టులు బాంబు పేలుళ్లలో తమ ఇళ్లు, కుటుంబ సభ్యులను కోల్పోవడమే కాకుండా పూర్తి ముట్టడి కారణంగా పరిమిత ఆహారం, నీరు, విద్యుత్‌తో భయంకరమైన జీవన పరిస్థితులను కూడా ఎదుర్కొంటున్నారు. అక్టోబర్ 7 నుండి, గాజాస్ట్రిప్‌లో 122 మంది జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది తమ నిర్వహణలో ప్రతిరోజూ తమ సొంత జీవితాలను పణంగా పెట్టి సేవలందిస్తున్నారు. జర్నలిస్టులు ముఖ్యమైన సమాచార వనరుగా అవసరమైన పాత్రను పోషిస్తారు. జర్నలిస్టుల రక్షణ కమిటీ (సి.పి.జె) అనేది జర్నలిస్టులను చంపడం, తప్పిపోవడం, నిర్బంధించడం, గాయపరచడం లేదా బెదిరించడం, మీడియా కార్యాలయాలు, జర్నలిస్టుల ఇళ్లకు నష్టం కలిగించడం వంటి అనేక ధృవీకరించని నివేదికలను కూడా పరిశీలిస్తోంది. మానవ హక్కుల మండలి నియమించిన నిపుణులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ ఆక్రమిత పాలస్తీనా భూభాగంలో ముఖ్యంగా గాజాలో జర్నలిస్టులు, మీడియా ఉద్యోగులపై భయంకరమైన పరిస్థితులను ఎత్తిచూపారు. హమాస్ తీవ్రవాద దాడుల తర్వాత జర్నలిస్టులపై వేధింపులు, బెదిరింపులు, దాడులు పెరిగిన గాజా, వెస్ట్‌బ్యాంక్‌లో డజన్ల కొద్దీ పాలస్తీనా జర్నలిస్టులను ఇజ్రాయెల్ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తుతున్న సైనిక కార్యకలాపాలను దానిని కవర్ చేసే పాత్రికేయులకు అత్యంత ఘోరంగా ప్రమాదకరంగా మారాయని ఐక్యరాజ్యసమితి స్వతంత్ర మానవ హక్కుల నిపుణులు ఫిబ్రవరి 1నాడు హెచ్చరించారు. గాజాలో మీడియాలపై దాడులు, ఇతర జర్నలిస్టులు గాజాలోకి ప్రవేశించకుండా ఆంక్షలు, ఇంటర్నెట్ తీవ్రమైన అంతరాయాలతో కలిపి గాజా ప్రజలతోపాటు బయటి ప్రపంచం సమాచార హక్కుకు ప్రధాన అవరోధాలు. గాజాలోకి జర్నలిస్టులను అనుమతించాలని, ఆక్రమిత పాలస్తీనా భూభాగంలోని జర్నలిస్టులందరి భద్రతను కాపాడాలని నిపుణులు ఇజ్రాయెల్ అధికారులను కోరారు. జర్నలిస్టులు అంతర్జాతీయ మానవతా చట్టం ప్రకారం పౌరులుగా రక్షణ పొందేందుకు అర్హులు. జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుని దాడులుచేయడం, హత్యలు చేయడం, యుద్ధ నేరాలుఅని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ న్యాయస్థానం, ఇంటర్నేషనల్ క్రిమినల్ కోర్టు జర్నలిస్టులపై జరిగే నేరాలకుసంబంధించిన, ప్రమాదకరమైన దాడులకు సంబంధించిన వారినిశిక్షించవలసిన అవసరం ఉంది. •

# గగుర్పాటు కలిగిస్తున్న వారసుల యుద్ధం


రత్నకుమారి

ఆంధ్రప్రదేశ్‌లో అన్నా చెల్లెలు నూతన చరిత్రను సృష్టిస్తున్నారు. అయితే నిస్సందేహంగా ఈ నూతనచరిత్ర భావి తరాలు తెలుసుకొని ఉత్తేజం పొందేది మాత్రం కాదు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైఎస్ షర్మిల రామలక్ష్మణులా, కృష్ణార్జునల్లా, భట్టి విక్రమార్కులా కలిసి మెలిసి రాజకీయ ప్రయాణం సాగిస్తారని వైఎస్ అనుచరులు, ఆయన అభిమానులు, ప్రజలు భావించారు. వాలి సుగ్రీవులా సుందోపసుందిడిలా జగన్ షర్మిల ప్రత్యర్థులుగా మారి ముఖాముఖి మొహరించి యుద్ధ సన్నాహాలు చేయడం వైయస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులలో కంపరాన్ని కలిగిస్తోంది. నిజమే రాజశేఖర్‌రెడ్డి సాహసం, మొండితనం, జనాకర్షణ శక్తి, అనుచరులను కాపాడుకోగల నాయకత్వ లక్షణాలు జగన్ షర్మిలకు వారసత్వంగా అబ్బినాయి. కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డిలో ఉన్న సంయమనం, సరళత, పట్టు విడుపు ధోరణి, తన మన భావం వీరిద్దరిలో పూర్తిగా లోపించినది. కాబట్టి వేర్వేరు రాజకీయ పార్టీల సారథ్యం మాటున వీరు మోగిస్తున్న యుద్ధభేరీల కాలకూట విషం ఘనమైన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని పలుచన చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల నియామకం జీవచ్ఛవంలా మారిన ఎపి కాంగ్రెస్ ప్రాణవాయువును అందించిన మాట వాస్తవమే. అందుకే కాబోలు కెవిపి రామచంద్రరావు, ఎన్ రఘువీరారెడ్డి, జెడి శీలం, పల్లంరాజు లాంటి సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరిగి జవసత్వాలు సమకూర్చుకొని క్రియాశీలం అవుతున్నారు. ఇదే సమయంలోనే పిసిసి అధ్యక్షురాలుగా వైఎస్ షర్మిల వేగం పెంచారు. జిల్లాల పర్యటనలు ప్రారంభించి చెల్లా చెదురైన కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కూడగడుతూ దూసుకువెళుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి షర్మిలకు సోదరుడు అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మీద విమర్శల తీవ్రతను పెంచారు. ఎపికి ప్రత్యేక హోదా సాధన వైఫల్యం మీద, విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ మీద, పోలవరం జాప్యం మీద, మూడు రాజధానుల సాగతీతపైన వైఎస్ షర్మిల పిసిసి అధ్యక్షురాలి హోదాలో ఎటువంటి మొహమాటం లేకుండా ఎపి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మీద, అధికార వైసిపి నాయకుల వ్యవహారశైలి పైన డైరెక్ట్ అటాక్ చేయడం వైసిపి శ్రేణులను బిత్తరపోయేలా చేసింది. అంతేకాకుండా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే వైవి సుబ్బారెడ్డి, సాయిరెడ్డి, రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ వర్ణించి పుండు మీద కారం చల్లింది. సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడు వైసీపీని బతికించడం కోసం తనబిడ్డల బాగోగులను చూడకుండా జగన్ కోసం సుదీర్ఘంగా 3200 కిలోమీటర్లపైన మరో ప్రజాప్రస్థానం పాదయాత్రను చేశానని వ్యక్తిగత విమర్శలు చేసింది. ఇక వైయస్ షర్మిలను ఉపేక్షిస్తే పుట్టి మునుగుతుందని అధికార వైసిపి శ్రేణులు కూడా షర్మిలనుటార్గెట్



చేస్తూ ఎదురుదాడి ప్రారంభించాయి. మరో ప్రజాప్రస్థానం పాదయాత్రకు షర్మిల తీసుకున్న అనుమతుల మీద సంశయాలను ప్రజలలో వ్యాపింపచేశాయి. షర్మిల భర్త బ్రదర్ అనిల్ వ్యాపారాలకు జగన్ సహకరించాలంటూ షర్మిలను కార్నర్ చేశారు. పనిలో పనిగా ముఖ్యమంత్రి జగన్ కూడా కాంగ్రెస్ అధిష్టానం వైఎస్ కుటుంబంలో చిచ్చుపెట్టిందని, అప్పుడు మంత్రి పదవి ఆశచూపి తమ చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డిని తన తల్లి మీద పోటీ చేయించిందని ఇప్పుడు సోదరి షర్మిలను పిసిసి పదవి ఇచ్చి తన మీదికి రెచ్చగొట్టి విభజించు పాలించు వ్యూహం అమలు చేస్తున్నారని జగన్ ఆక్రోశించాడు. వైయస్ షర్మిల ఏమాత్రం తగ్గకుండా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంలో కలతలకు జగన్ కారణమంటూ ఇందుకు తమ తల్లివిజయమ్మ సాక్ష్యంఅంటూ తన బిడ్డల మీద ఒట్టు అంటూ మరింత కాక రేపింది. ఎపి రాజకీయాల్లోకి వైఎస్ షర్మిల రంగ ప్రవేశమే వారసుల మధ్య ఇంత ఉద్రిక్తతను కలుగచేస్తే ఎన్నికల క్రతువు ముగియనున్నరోజులలో ఇద్దరి మధ్య ఎంత బీభత్సరసాన్ని చూడాల్సి వస్తుందో కదా. అయితే వైయస్ జగన్ వైయస్ షర్మిల తెలుసుకోవాల్సిన విషయం ఒకటి ఉంది. చరిత్రలో ఆధిపత్యం కోసం రాజ్యాధికారం కోసంవారసుల మధ్య చెలరేగిన యుద్ధాలన్నీ దుఃఖాంతమే అయ్యాయి. ఎదుటి పక్షాన్ని సమూలంగా తుడిచేశాయి. వారసత్వ పోరులో గొప్పగొప్ప రాజవంశాలన్నీ కూలిపోయాయి. తన సోదరులను వధించి రాజ్యాధికారం చేపట్టిన చండఅశోకుని మొదలుకొని ఢిల్లీ సుల్తానుల వంశాలలోనూ, మొగలాయి రాజకుమారుల మధ్య జరిగిన వారసత్వ యుద్ధాలు ఈ నిజాలను పదేపదే నిర్ధారించాయి. మొగల్ చక్రవర్తి షాజహాన్ చివరి సంవత్సరాలలో ఆయన మొదటి కుమారుడు, ధారాసికో, మూడవ కుమారుడు ఔరంగజేబు మధ్య జరిగిన వారసత్వ ఆధిపత్య యుద్ధం అత్యంత విషాదమైనదిగా చరిత్రలో లిఖించబడింది. ఔరంగజేబు ధారాసికో సైన్యాధిపతులను యుద్ధంలో ఓడించి మొగల్ రాజ్యాధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఔరంగజేబు మినహాయించి షాజహాన్ కుమారులందరూ వధించబడ్డారు. ఇది ఆనవాయితీగా మారి ఔరంగజేబు మరణానంతరం మొగల్ రాజకుమారుల మధ్య ప్రతి దశలోనూ చెలరేగిన వారసత్వ యుద్ధాల వల్ల మొగల్ వంశమే నిర్వీర్యమైంది. కనుక రాబోయే ముప్పును గ్రహించి జగన్, షర్మిల సంయమనం పాటించాలి. మధ్యయుగ చరిత్రనే కాక నేటి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రను కూడా పరిశీలిస్తే మన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా వారసత్వ యుద్ధం జరిగింది. తెలుగుదేశంపార్టీ నాయకత్వం చంద్రబాబు నాయుడు చేతికి వచ్చాక కాలగమనంలో చంద్రబాబు నిరాదరణకు గురైన నందమూరి హరికృష్ణ అసంతృప్తితో ' ఆకర్షించు వాడుకో వదిలేయ్' అనేది మీ సిద్ధాంతం అంటూ చంద్రబాబును ఘాటుగా విమర్శించి సొంతంగా అన్నా టిడిపి (1999)నీ స్థాపించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. అన్న టిడిపి గుర్తు గంట సింబల్. ఒకరి మోసాలను ఒకరు ఎత్తి చూపుకున్నారు. కానీ ఎన్నికల్లో గుడివాడలో పోటీ చేసిన హరికృష్ణ ఓడిపోవడంతోపాటు ఇతర ప్రాంతాలలో పోటీ చేసిన అన్న టిడిపి అభ్యర్థులు అందరూ ఓడిపోవడంతో తెలుగుదేశం పార్టీలో వారసత్వ యుద్ధం ముగిసింది. •

# రాజకీయాల్లోకి మరో తమిళ హీరో విజయ్



## పార్టీ పేరు 'తమిళవేట్రి కజగమ్'

**చెన్నై, ఫిబ్రవరి 2:** ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. ఎన్నో ఊహాగానాలు, వార్తలకు తెర దించుతూ కొత్త పార్టీని పెడుతున్నట్లు తమిళ హీరో విజయ్ దళపతి తెలిపారు. తమిళగ వేట్రి కజగమ్, టివిపి పేరుతో పార్టీని స్థాపిస్తున్నట్లు విజయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని హీరో విజయ్ స్వయంగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్రమంలోనే తమిళగ వేట్రి కజగమ్ పార్టీ నేతలు విజయ్‌ని పార్టీ అధినేతగా ఎన్నుకున్నారు. తమిళగ వేట్రి కజగమ్ అంటే తమిళనాడు విజయ పార్టీ అని అర్థం. అయితే తాము 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడంలేదని విజయ్ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతు ప్రకటించేది లేదని తేల్చి చెప్పారు. ఈ నిర్ణయాన్ని తమ పార్టీ జనరల్ అండ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్నట్లు విజయ్ తెలిపారు. తమిళగవేట్రి కజగమ్ పార్టీ ముఖ్య ఉద్దేశం 2026లో తమిళనాడులో జరిగే అసెంబ్లీ ఎన్నికలే అని ఈ నిర్ణయంతో స్పష్టం అవుతోంది. అయితే హీరో విజయ్ పార్టీ పెట్టనున్నట్లు గత కొన్నేళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఆ దిశగానే విజయ్ చేసిన కొన్ని ప్రకటనలు, చేసిన పనులు ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నారనే వార్తలకు బలం చేకూర్చాయి. కానీ ఆయన మాత్రం ఎక్కడా బహిరంగంగా ప్రకటన చేయలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తన అభిమానులు, సన్నిహితులు, ఇతర వర్గాల వారితో విజయ్ వరుస భేటీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే రాజకీయాల్లోకి విజయ్ అరంగేట్రం చేస్తారనే వార్తలు జోరందుకున్నాయి. ఈ క్రమంలోనే విజయ్ తాజాగా పార్టీ పేరును ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటివరకు తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తిచేయాలని తాను నిర్ణయం తీసుకున్నట్లు విజయ్ వెల్లడించారు. అలా చేసినపుడే పార్టీ కార్యక్రమాల కోసం తన పూర్తి సమయాన్ని వెచ్చించే అవకాశం ఉంటుందని, రాజకీయాల్లో ప్రజలకు సేవచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తమిళగ వేట్రి కజగమ్ పార్టీ పెట్టి రాజకీయాల్లోకి రావడం, తమిళనాడు ప్రజలకు కృతజ్ఞతగా భావిస్తున్నానని తెలిపారు.

# జార్ఖండ్ సిఎంగా చంపయ్ సోరెన్ ప్రమాణం



**రాంచీ, ఫిబ్రవరి 2:** జార్ఖండ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంపయ్ సోరెన్ ప్రమాణ స్వీకారం చేశారు. కాంగ్రెస్, జెఎంఎం, ఆర్జేడీ ఎమ్మెల్యేలు ఆయనకు మద్దతు తెలిపారు. 10 రోజుల్లో బలనిరూపణ చేసుకోవాలని గవర్నర్ ఆదేశించారు. బలనిరూపణ వరకు ఉండేందుకు జెఎంఎం సంకీర్ణ ఎమ్మెల్యేలు హైదరాబాద్ చేరుకోనున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టుకు ప్రత్యేక విమానంలో జార్ఖండ్ ఎమ్మెల్యేలు మరికాసేపట్లో రానున్నారు. మాజీ సిఎం హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారుల అరెస్టు చేసిన విషయం తెలిసిందే. చంపయ్ సోరెన్ 1956 నవంబర్‌లో జిలింగోరా గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. మెట్రిక్యులేషన్ చదివారు. తొలి సారిగా 1991లో సెరికేలా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అప్పటి నుంచి వరుసగా విజయం సాధిస్తూనే ఉన్నారు. జెఎంఎం అధినేత శిబూ సోరెన్‌కు విధేయుడిగా పేరుగాంచారు. జార్ఖండ్ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. అయితే శిబూ సోరెన్ కుటుంబంతో చంపయ్ సోరెన్‌కు ఎలాంటి బంధుత్వం లేదు. హేమంత్ సోరెన్ కుటుంబంతో సన్నిహితంగా ఉంటారు. చంపయ్‌ను ప్రజలు జార్ఖండ్ టైగర్ అని పిలుస్తుంటారు. ఇప్పటివరకు రాష్ట్రంలో రవాణా మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. హేమంత్ సోరెన్‌ను ఇడి అధికారులు అరెస్ట్ చేశారు. రాంచీలోని ప్రత్యేక మనీలాండరింగ్ నిరోధక చట్టం కోర్టులో ప్రవేశపెట్టారు. తదుపరి విచారణ నిమిత్తం సోరెన్‌ను 10 రోజులపాటు ఆయనను తమ కస్టడీకి అప్పగించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయస్థానంతమ తీర్పును శుక్రవారానికి రిజర్వ్‌చేసింది. అలాగే సోరెన్‌ను ఒకరోజుపాటు జ్యుడిషియల్ కస్టడీకి తరలిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టును మేమంత్ సోరెన్ ఆశ్రయించినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీం స్పష్టం చేసింది.




# ఢిల్లీలో ఆప్, బిజెపి హోరాహోరీ నిరసనలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆప్, బిజెపి కార్యకర్తలు హోరాహోరీ నిరసనలతో ఢిల్లీలో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. చండీగఢ్ ఎన్నికల్లో మోసం చేశారని ఆరోపిస్తూ బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద ఆప్ నిరసన చేపట్టింది. అటు కేజ్రీవాల్ ప్రభుత్వ అవినీతికి వ్యతిరేకంగా ఆప్ కార్యాలయం వద్ద బిజెపి కూడా ఆందోళన నిర్వహించింది. పరిస్థితుల్ని అదుపు చేయడానికి పోలీసులు భారీ భద్రతను మోహరించారు. బిజెపి ప్రధాన కార్యాలయం వద్ద నిరసనలో పాల్గొనటానికి వెళుతున్న ఆప్ వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆప్ ఎమ్మెల్యేలు, కౌన్సిలర్లను పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు. 25 మందికి పైగా నాయకులను సింగు సరిహద్దు వద్ద నిర్బంధించారు. వీరిలో హర్యానా ఆప్ చీఫ్ సుశీల్‌గుప్తా కూడా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆప్‌కార్యాలయం వద్ద బిజెపి కార్యకర్తలు భారీ స్థాయిలో చేరారు. కేజ్రీవాల్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేజ్రీవాల్ ప్రభుత్వం అవినీతికి పర్యాయపదంగా మారిందని బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఢిల్లీ ఆప్ సర్కార్ రోజుకో స్కామ్ బయటపడుతుందని దుయ్యబట్టారు. ఢిల్లీ జల్ బోర్డులో కుంభకోణంజరిగిందని ఆరోపించారు. భారీ స్థాయిలో జనం రావడంతో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ మార్గ్‌కు వెళ్లే అనేక రహదారుల్లో పోలీసులు బారికేడ్లు వేశారు.

# జార్ఖండ్ అంశంపై పార్లమెంట్‌లో తీవ్ర చర్చ..విపక్షాల వాకౌట్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఝార్ఖండ్ అంశంపై వాడీవేడిగా చర్చ జరుగుతోంది. శుక్రవారం ఉభయ సభలు ప్రారంభమైన తర్వాత ఇండియా కూటమి నేతలు హేమంత్ సోరెన్ అరెస్టు అంశాన్ని లేవనెత్తారు. రాజ్యసభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ 'బీహార్‌లో నితీశ్ కుమార్ రాజీనామా చేసిన 12 గంటల్లోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటైంది. ఝార్ఖండ్‌లో మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉన్నా చంపయీ సోరెన్ ప్రమాణ స్వీకారాన్ని జాప్యం చేశారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ ప్రోద్బలంతోనే హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారని, రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం ముక్కలు చేస్తోంది' అని ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలను కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోసిపుచ్చారు. 'జార్ఖండ్‌లో వెలుగుచూసిన భారీ భూ కుంభకోణం కారణంగా ఆయన సిఎం పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. పెద్దఎత్తున అవినీతికి పాల్పడిన వ్యక్తికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతోంది. ఇది ఆ పార్టీ వైఖరికి నిదర్శనం' అని విమర్శించారు. మరోవైపు లోక్‌సభలోనూ ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చ జరిగింది. ఈ క్రమంలో కేంద్రం వైఖరికి నిరసనగా ఉభయ సభల నుంచి విపక్షాలు వాకౌట్ చేశాయి. బడ్జెట్ కేటాయింపుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఇదే కొనసాగితే దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పెరుగుతుందని గురువారం కాంగ్రెస్ పార్టీ బెంగళూరు గ్రామీణ ఎంపి డికే సురేష్ వ్యాఖ్యానించారు. దీనిపై ఉభయసభల్లోనూ తీవ్ర దుమారం చెలరేగింది. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ క్షమాపణలు చెప్పాలని రాజ్యసభలో పీయూష్ గోయల్ డిమాండ్ చేశారు. దేశాన్ని ఒక్కటిగా ఉంచాలనేదే కాంగ్రెస్ సిద్ధాంతమని, విభజన కోరే వారికి పార్టీ ఎప్పటికీ మద్దతు తెలపదని ఖర్గే స్పష్టం చేశారు. డికె సురేష్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీ క్షమాపణలు చెప్పాలని, ఆయనపై పార్టీ తక్షణం చర్యలు తీసుకోవాలని లోక్‌సభలో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి డిమాండ్ చేశారు. మరోవైపు ఉభయసభల్లో ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్లమెంట్‌లోని తన ఛాంబర్‌లో కేంద్రమంత్రులతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. దీనికి హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా మంత్రులు ప్రహ్లాద్ జోషి, అనురాగ్ ఠాకూర్, నితిన్ గడ్కరీ, అర్జున్ రామ్ మేఘ్‌వాల్ హాజరయ్యారు.

# కెన్యాలో భారీ పేలుడు: ఇద్దరు మృతి, 300 మందికి గాయాలు



**నైరోబీ, ఫిబ్రవరి 2:** కెన్యా రాజధాని నైరోబీలో గురువారం రాత్రి భారీ పేలుడు జరిగింది. గ్యాస్ రీఫిల్లింగ్ కంపెనీలో గ్యాస్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇద్దరు మరణించగా, మరో 300 మందికి తీవ్ర గాయాలయ్యారు. నైరోబీలోని ఎంబాకాసిలోని స్కైలైన్ ఎస్టేట్ సమీపంలోని కంటైనర్ కంపెనీలో పేలుడు జరిగినట్లు కెన్యా రెడ్‌క్రాస్ వెల్లడించింది. ఆ ప్రాంతం మొత్తం మంటల్లో చిక్కుకొని చుట్టుపక్కన ప్రదేశాలకు వ్యాపించినట్లు తెలిపింది. ఒక్కసారిగా పేలుళ్ల శబ్దం రావడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది సహాయక చర్యలు చేపట్టింది. భారీగా ఎగిసిపడుతున్న మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రమాదం తీవ్రతకు కంపెనీకి చెందిన రెండు భవనాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. అనేక అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లకు మంటలు వ్యాపించాయి. అక్కడే ఉన్న వాహనాలు, వ్యాపార సముదాయాలు, ఇళ్లు కాలిబూడిదయ్యాయి. పెద్ద సంఖ్యలో ప్రజలు పరిసర భవనాల్లో చిక్కుకుపోయారని అక్కడి అధికారులు తెలిపారు. ఈ క్రమంలో భారీగా ఆస్తినష్టం జరిగినట్లు సమాచారం. గాయపడిన వారికి స్థానిక ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సదుపాయం

**దుబాయ్, ఫిబ్రవరి 2:** భారత్‌కు చెందిన ఎంపిక చేసిన పాస్‌పోర్టు హోల్డర్లకు దుబాయ్‌లోని ఎమిరేట్స్ ఎయిర్‌లైన్స్ సంస్థ ప్రీ అప్రూవ్డ్ వీసా ఆన్ అరైవల్ సదుపాయాన్ని ప్రారంభించింది. తమ ఎయిర్‌లైన్స్‌లో విమాన ప్రయాణం కోసం బుక్ చేసుకున్నవారికి ఈ సర్వీస్ అందుబాటులో ఉంటుందని ఆ సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు ఆరు నెలల యూఎస్ వీసా, యూఎస్ గ్రీన్‌కార్డు, యూరోపియన్ యూనియన్ లేదా యుకె రెసిడెన్సీని తప్పనిసరిగా కలిగి ఉండాలి. దుబాయ్ వీసా ప్రాసెసింగ్ సెంటర్‌జారీ చేసే 14 రోజుల సింగిల్ ఎంట్రీ వీసా భారతీయులు దుబాయ్ చేరుకున్న తర్వాత వారి ప్రవేశ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఉపయోగపడుతుంది. ఈ ఎయిర్‌లైన్ అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కొచ్చిన్, కోల్‌కతా, ముంబయి, తిరువనంతపురంలకు రవాణా సేవలందిస్తోంది.

# ఐదోసారీ డుమ్మా..ఇడి సమన్లను తిరస్కరించిన కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీల్యాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ మరోసారి ఇడి విచారణకు హాజరుకావడం లేదు. దర్యాప్తు సంస్థ ఇప్పటివరకు ఐదుసార్లు సమన్లు ఇవ్వగా, ఆయన ఒక్కసారి కూడా విచారణకు వెళ్లలేదు. ఆయన్ను అరెస్టు చేసే ఉద్దేశంతోనే ఇడి పదేపదే నోటీసులు ఇస్తోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపించింది. 'శుక్రవారం కూడా ఢిల్లీ ముఖ్యమంత్రి ఆప్ నేషనల్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇడి విచారణకు హాజరుకావడం లేదు. మేం చట్టబద్ధమైన సమన్లకు కట్టుబడి ఉంటాం. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం, ఢిల్లీ ప్రభుత్వాన్ని కూల్చడమే ప్రధాని మోడీ లక్ష్యం. మేం అలా జరగనివ్వం' అని ఆప్ వెల్లడించింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో బిజెపి మోసానికి పాల్పడిందంటూ శుక్రవారం ఆప్ నిరసన చేపట్టింది. ఢిల్లీలోని కమలం పార్టీ కార్యాలయం వద్ద ఆప్ నేతలు ఆందోళనకు దిగారు. ఈ నిరసనల్లో కేజ్రీవాల్ పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ వ్యాప్తంగా పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. బస్సుల్లో వస్తోన్న తమ కార్యకర్తలను అదుపులోకి తీసుకుంటున్నారని, తమ పార్టీ కార్యాలయం బయట పారామిలిటరీ బలగాలను మోహరించారని ఆప్ మంత్రి ఆతిశీ ఆరోపించారు. మేయర్ ఎన్నికల్లో జరిగిన మోసంపై తాము నిరసన చేస్తుంటే బిజెపి ఎందుకు భయపడుతోందని విమర్శించారు. దీనిపై ఢిల్లీ సిఎం ఎక్స్ వేదికగా స్పందించారు. 'మొదట వారు చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఓట్లను దోచుకున్నారు. ఇప్పుడేమో శాంతియుతంగా నిరసన చేసేందుకు వస్తోన్న ప్రజలను అడ్డుకుంటున్నారు' అని దుయ్యబట్టారు.

# ఎన్డీయే హయాంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్రంలో ఎన్డీయే మూడోసారి హయాంలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోనుద్దేశించి ప్రధాని మాట్లాడుతూ తాము మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదేళ్లలో దేశం ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుందని అన్నారు. తమ ప్రభుత్వ చర్యలతో గత పదేండ్లలో దేశంలో దాదాపు 25కోట్లమంది ప్రజలు పేదరికంనుంచి బయటపడ్డారని చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా పురోగమిస్తుందని ఈలక్ష్యం దిశగా సాగుతున్నట్లు తెలిపారు. మొబిలిటీ రంగానికి ఇది స్వర్ణయుగమని అన్నారు. ప్రస్తుతం దేశ ఆర్థికవ్యవస్థ వేగంగా ఎదుగుతున్నదని అన్నారు. స్వయం ఆకాంక్షలు ఆశలతో దేశంలో నూతన మధ్య తరగతి ఎదుగుతోందని, మధ్యతరగతి ఆదాయాలు విస్తరిస్తున్నాయని గుర్తుచేసారు. ఇవన్నీ మొబిలిటీరంగం నూతన శిఖరాలకు చేరుకునేందుకు తోడ్పడతాయన్నారు. 2014కు ముందు భారత్‌లో 12కోట్ల కార్లు విక్రయిస్తే 2014నుంచి 21 కోట్లకుపైగా కార్లు అమ్ముడయ్యాయని అన్నారు. రవాణారంగం మరింత విస్తరిస్తే మౌలికవనరులు పెరుగుతాయని వనరులు పెరుగుదలతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించిన ఉత్తర కొరియా

**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 2:** ఉత్తర కొరియా శుక్రవారం క్రూయిజ్ మిస్సైళ్లను పరీక్షించింది. రెండు వారాల వ్యవధిలోనే ఆ పరీక్షలు నిర్వహించడం వరుసగా ఇది నాలుగోసారి. ఇటీవల ఓ నేవీ షిప్‌యార్డ్‌ను ఆయన సందర్శించారు. యుద్ధ సన్నాహాలు చేసుకోవాలని అక్కడ ఆయన




పిలుపునిచ్చారు. అయితే ఆ ఘటన జరిగిన కొన్ని రోజుల్లోనే మరోసారి ఉత్తర కొరియా పలు క్రూయిజ్ క్షిపణులను పరీక్షించింది. ఉత్తర కొరియా పశ్చిమ తీరం దిశగా ఉదయం 11 గంటల సమయంలో ఆ పరీక్షలు చేసినట్లు తెలుస్తోంది. రిపోర్టర్లకు ఇచ్చిన సమాచారంలో దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఈ విషయాన్ని తెలిపారు. నంపూ డాక్‌యార్డ్‌లో నిర్మిస్తున్న యుద్ధనౌకల స్థావరాన్ని ఇటీవల ఉత్తర కొరియా నేత కిమ్ సందర్శించారు. సబ్‌మెరైన్ నుంచి కొత్తంగా తయారుచేసిన క్రూయిజ్ మిస్సైల్‌ను పరీక్షించే సమయంలో ఆయన అక్కడే ఉన్నారు. కొత్తగా నిర్మిస్తున్న న్యూక్లియర్ పవర్ సబ్‌మెరైన్ పనులను కూడా ఆయన సమీక్షించారు.

# జ్ఞానవాపిపై అప్పీలును తిరస్కరించిన హైకోర్టు

**అలహాబాద్, ఫిబ్రవరి 2:** జ్ఞానవాపి మసీదులో హిందువుల పూజలకు అనుమతివ్వడంపై సవాల చేస్తూ అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ దాఖలుచేసిన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరసనకరించింది. గత జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్‌చేసేందుకు ప్రాథమిక ఆధారాలు ఏమీ కనిపించడంలేదని పిటిషనర్ శైలేంద్ర పాఠక్ తరపున న్యాయ వాదులు వాదించారు. వారణాసిలోని జిల్లాకోర్టు ఆజిల్లాకు చెందిన మేజిస్ట్రేట్ అంటే కలెక్టర్‌ను జ్ఞానవాపి మసీదులోని దక్షిణప్రాంత సెల్లార్‌ను స్వాధీనం చేసుకునేందుకు రిసీవర్‌గా ప్రకటించింది. ఆచార్య వేదవ్యాస్‌పీఠ్ మందిరానికి చెందిన ప్రధాన పూజారి శైలేంద్రపాథక్ ఈకేసును దాఖలుచేసిన సంగతి తెలిసిందే. దీనితో మరోసారి సవరణల పిటిషన్ దాఖలుచేస్తామని, జనవరి 17వ తేదీ జారీచేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తామని ప్రతివాదులు స్పష్టం చేసినా కూడా న్యాయమూర్తి అందుకు సమ్మతించలేదు. పూజలకు అనుమతించిన అంశానికి సంబంధించి వ్యతిరేక ఉత్తర్వులిచ్చేందుకు తమకు ఎలాంటి ఆధారాలు కనిపించడంలేదని బెంచ్‌పై జడ్జి వెల్లడించారు.

అంతేకాకుండా వారణాసి జిల్లామేజిస్ట్రేట్ శాంతిభద్రతల నిర్వహణకు ఆటంకాలు లేకుండా చూడాలని యుపి అడ్వకేట్ జనరల్‌కు సూచించింది. జస్టిస్ రోహిత్‌రంజన్ అగర్వాల్ శుక్రవారం ఈ ఉత్తర్వులు జారీ చేసారు. ఆ తర్వాత ఈనెల ఆరవ తేదీకి ఈ పిటిషన్‌పై విచారణ వాయిదావేసారు. జ్ఞానవాపి మసీదు కమిటీ జిల్లా జడ్జి ఎకె విశ్వేషా ఇచ్చిన ఉత్తర్వులను సవాల్‌చేస్తూ హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేసింది.

మసీదులోని దక్షిణ సెల్లార్‌లో పూజలు నిర్వహించేందుకు అనుమతించడంపై మసీదు కమిటీ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది. వాస్తవానికి బుధవారం రాత్రినుంచే పూజలు ప్రారంభించారు పండిట్‌సోమనాథ్ వ్యాస్ కుటుం బీకులు ఈపూజలు నిర్వహించారు. వారి ముందుతరం కుటుంబీకులే ఈ ఆలయంలో ప్రధాన పూజారులుగా ఉన్నట్లు వ్యాస్ కుటుం బీకులు మసీదుప్రాంగణంలో వెల్లడించారు.


# మిలింద్, హిమంతవంటివారు కాంగ్రెస్‌కు అవసరంలేదు..!

## బెంగాల్‌లో రాహుల్ మీడియాతో చిట్‌చాట్



**కోల్‌కత్తా, ఫిబ్రవరి 2:** కాంగ్రెస్‌సిద్ధాంతాలను వ్యతిరేకిం చేవారు తమ పార్టీలోనుంచి వెళ్లిపోయినా తమకు ఎలాంటి ఇబ్బందులు రావని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. శుక్రవారం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో న్యాయ్ యాత్రలోభాగంగా బెంగాల్‌లో డిజిటల్‌మీడియా వారియర్స్ కార్యక్రమంలో పాల్గొనిమాట్లాడారు. అస్సాంలో కాంగ్రెస్ పార్టీ పతనం, ఆరాష్ట్ర సీఎం హిమంతబిశ్వశర్మ గురించి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ హిమింతబిశ్వశర్మ, మిలింద్ దేవ్‌రా వంటి వ్యక్తులు కాంగ్రెస్‌ను విడిచి పెట్టాలనుకున్నారని వారు పార్టీనీ వీడటం వల్ల ఇబ్బందులు ఏమీ లేవన్నారు. వారి పార్టీ మార్పు సరైనదేనని తెలిపారు. హిమంత విచిత్రమైన రాజకీయ నాయకుడని, ఆతని వంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు సరిపోడన్నారు. ఆతని వ్యాఖ్యలు చాలా వ్యతిరేకమని, ఆతడు ముస్లింలపై చేసిన వ్యాఖ్యలు అందుకు నిదర్శనమని తెలిపారు. తాను రక్షించాలనుకుంటున్న విలువలకు ఆతని వ్యాఖ్యలు వ్యతిరేకం అన్నారు. ఇటీవలే అస్సాం సిఎం హిమంత రాహుల్ గాంధీ తీవ్రమైన విమర్శ, ప్రతివిమర్శలకు దిగిన సంగతి తెలిసిందే. రాహుల్ జోడో న్యాయ్‌యాత్రద్వారా అస్సాంలో అలజడి సృష్టించాలనిచూసారని విమర్శించారు. దీనితో అత్యంత అవినీతిపరుడైన సీఎం హిమంతబిశ్వశర్మ అని రాహుల్ విమర్శలు పెంచిన సంగతి తెలిసిందే. ఇటీవల మహారాష్ట్రలో కీలకనేత అయిన మిలింద్ దేవ్‌రా కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలోని శివసేనలో చేరిన సంగతి తెలిసిందే. ముంబై సౌత్ నియోజకవర్గానికి సంబంధించి ఇండియా కూటమి సీట్ల పంపకాల్లో అసంతృప్తికి గురై పార్టీ మారిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన విలువలులేని అటువంటి నేతలు వెళ్లిపోవడం అనేది ప్రతిపక్ష ఇండియా కూటమిపైకూడా ఎలాంటి ప్రభావం చూపించదని రాహుల్ తెలిపారు.

# సిఐఎ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్ దోషికి 40యేళ్ల జైలు



**న్యూయార్క్, ఫిబ్రవరి 2:** అమెరికా చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ చరిత్రలోనే అతి పెద్ద 'డేటా లీక్'కు పాల్పడిన అమెరికా సీఐఏ మాజీ ఉద్యోగి జోష్ వాస్కుల్టేకికి అక్కడి న్యాయస్థానం 40ఏళ్ల జైలు శిక్ష విధించింది. సీఐఏ చరిత్రలోనే దీనిని అతిపెద్ద డేటా లీక్‌గా అభివర్ణించింది. ఈ మేరకు అమెరికా అటార్నీ కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. సంస్థ కంప్యూటర్లలో నిక్షిప్తం చేసిన కీలక సమాచారాన్ని తస్కరించి 'వికీలీక్స్'కు చేరవేశాడని రుజువు కావడంతో అతడికి శిక్ష కరారు చేసినట్లు పేర్కొంది. 2016లోవివిధ ప్రకటనలకు సంబంధించి సమాచారాన్ని వీక్ లీక్స్‌కు అందజేశాడన్నది ఆరోపణ దీనిపై పలు మార్లు విచారణ చేపట్టిన న్యాయస్థానం 2022లో అతడిని దోషిగా తేల్చి తాజాగా తీర్పు వెలువరించింది. దేశానికి తీరని ద్రోహాన్ని చేశాడని ఆక్షేపించింది. ప్రతీకారం తీర్చుకునేందుకు జాతీయ భద్రతను పణంగా పెట్టాడని తెలిపింది. జోష్‌వస్కుల్టే సీఐఏ కార్యాయంలో సైబర్ ఇంటెలిజెన్స్ కంప్యూటర్ ఇంజనీర్‌గా పని చేసేవాడు. సొంతంగా కొన్ని సైబర్ టూల్స్ అభి వృద్ధి చేసి వాటి సాయంతో సంస్థ కం ప్యూటర్లలోని కీలక సమాచారాన్ని సేకరిం చేవాడు. ఈవిషయం వెలువడడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వ్యక్తిగత లాభం కోసం వేలాది వీడియోలు, ఫోటోలు, కీలక సమాచారాన్ని తస్కరించడమే కాక, చిన్నారు అశ్లీల చిత్రాలన సేకరించి పలు ప్రాంతాలకు పంపినట్లు విచారణలో అంగీకరించాడు. తాజా తీర్పుపై జేమ్స్ స్మిత్ హర్షం వ్యక్తం చేస్తూ సరైన శిక్షపడిందన్నారు. తనపై ఆరోపణలు రావడంతో 2016లో దీనిపైఐఏగా తప్పుకున్నానని తెలిపాడు. 2017లో వీక్‌లీక్స్ తొలిసారి కథనాన్ని ప్రచురించింది.

# దక్షిణాది రాష్ట్రాలతో ప్రత్యేక దేశం తప్పదు

## కర్ణాటక ఎంపి డికెసురేష్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** నిధుల కేటాయింపుల్లో దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతోందని ఇదే వ్యవస్థ, ఇదే విధానం ఇదే తీరు ఇలాగే కొనసాగితే దక్షిణాదిని మొత్తంగా ప్రత్యేక దేశంగా ప్రకటించాలన్న డిమాండ్ తెరపైకి రాక తప్పదని కర్ణాటక ఎంపి డికె సురేష్ పేర్కొన్నారు. దక్షిణాదినుంచే ఖజానాకు ఎక్కువ నిధులు వెళుతున్నాయని, అయితే కేంద్రం మాత్రం ఆనిధులన్నింటినీ ఉత్తరాది రాష్ట్రాలకు బదలాయిస్తోందని ఆయన ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై సురేష్ స్పందిస్తూ కేంద్రంలోని బిజెపి ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసారు. కర్ణాటక కింగ్ మేకర్ డికెశివకుమార్ సోదరుడే డికె సురేష్. హిందీభాషను దక్షిణాదిపై బలవంతంగా రుద్దుతున్నారని, నిధుల్లో కోతపెడుతున్నారని, ఇదేజరిగితే దక్షిణాది మొత్తంగా ప్రత్యేక దేశంగా డిమాండ్‌చేస్తామని సురేష్ వెల్లడించారు. ఎంపి వ్యాఖ్యలపై బిజెపి ఎంపి తేజస్వీసూర్య స్పందించారు. కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అన్న సూత్రంతో ఉందని, అదే ట్రిక్కును ఎంపి సురేష్ మళ్లీ తెరపైకి తెస్తున్నారని అన్నారు. ఇపుడు కొత్తగా ఉత్తర దక్షిణ దేశాలుగా విభజిస్తున్నారని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వ పరిధిలో పన్నుల కేటాయింపులు కర్ణాటకకు ఎలా పెరిగాయో గుర్తుంచుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విభజన సిద్ధాంతాలు ఆనాటి బ్రిటిష్ పాలనకంటే అధ్వాన్నంగా ఉందన్నారు. కన్నడిగులు ఈ ప్రతిపాదనలకు ఎన్నడూ అంగీకరించరని లోక్‌సభ ఎన్నికల్లో వీరికి సరైన గుణపాఠం చెపుతామని అన్నారు. కాంగ్రెస్ ముక్త భారత్‌గా ఎన్నికలు నిలుస్తాయన్నారు. అనంతరం తన వ్యాఖ్యలపై సురేష్ వివరణ ట్వీట్‌చేసారు. ఒక కన్నడిగుడిగా, భారతీయుడిగా నిధుల పంపిణీలో కర్ణాటకకు అన్యాయం జరుగుతున్నదన్నారు. జిఎస్టీపరంగా రెండో అతిపెద్ద రాష్ట్రంగా కర్ణాటక నిలుస్తోందని, గుజరాత్ తరహాలో ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. పన్నువసూళ్లు అంతగా లేకపోయినా గుజరాత్‌కు 51శాతం నిధులుపెంచారని ఇది అన్యాయం కాకపోతే మరేమిటని ఆయన ప్రశ్నించారు. ఈ భరతగడ్డ ముద్దుబిడ్డలం మేమని, మా అభివృద్ధి కార్యకలాపాలకు నిధులు అవసరం అవుతాయని ఇందుకోసం కేంద్రానికి అనేకసార్లు విజ్ఞప్తులు పంపించామని, కరువు నివారణకు నిధులు కూడా ఇప్పటికీ సమృద్ధిగా విడుదల చేయలేదన్నారు.

# ఫ్లోరిడాలో ఇళ్లపై విమానం కూలి పలువురు మృతి

**వాషింగ్టన్, ఫిబ్రవరి2:** అమెరికాలోని ఫ్లోరిడా మొబల్ పార్క్ వద్ద ఒక చిన్నపాటి మిమానం కూలింది. ఈ దుర్ఘటనలో పలువురి ప్రాణాలు కోల్పోయారు. ఇంజన్‌లో సాంకేతి సమస్య వచ్చినట్లు పైలట్ తెలిపారు. ఈ ప్లేన్ కూలడానికి ముందు ఈ విషయాన్ని చెప్పారు. ఇది క్లీన్ వాట్ ప్రాంతంలో మొబైల్ పార్క్ వద్ద ఒక ఇంటిని ఢీకొని కూలింది. దాని పక్కన ఉన్న ఇంటికి నిప్పు అంటుకొనింది. ఇంట్లో ఉన్న వ్యక్తులు, విమానంలో ఉన్న వ్యక్తులు మరణించినట్లు అధికారులు చెప్పారు. రన్‌వేకు ఐదుకి.మీ.తర్వాత రేడార్ సిగ్నల్స్ మాయమయ్యాయి.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

03 శనివారం, ఫిబ్రవరి 2024



# భార్యకు శిరోముండనం చేసిన భర్త

..కేసు నమోదు. పరామర్శించిన జక్కంపూడి.

**సీతానగరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో మరో శిరోముండనం నమోదైంది. చినకొండేపూడి పంచాయితీ పరిదిలో ఉన్న పెదకొండేపూడి గ్రామానికి చెందిన షేక్ ఆశకు భర్త కర్రి రాంబాబు అలియాస్ అబిరామ్ శిరోముండనం చేసినట్లు ఆశ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీతానగరం ఎస్సై టి రామక్రిష్ణ మాట్లాడుతూ పిర్యాదురాలు తెలిపిన వివరాల ప్రకారం బాదితురాలుకు 2019లో రాంబాబుతో వివాహం జరిగిందని అనంతరం వీరి ఇరువురి మద్య వచ్చిన గోడవల కారణంగా భార్య ఫిర్యాదు మేరకు ఏడాది క్రితమే కేసు నమోదై ఉందని అన్నారు. గోడవల కారణంగా గత కొన్నేళ్ళుగా ఆశ హైదరాబాద్ లో ఉంటూందని రెండు నెలల క్రితం వచ్చి భర్తతో ఉండామని వచ్చానని తనను మానసిక రోగిగా చిత్రీకరించి భర్తకు మరో పెళ్ళి చేసేందుకు సిద్ధమయ్యారని, రెండు నెలలుగా భర్త ఇంటికి దూరంగా ఒక పాకలో తనను ఉంచారని, దానివల్ల వచ్చిన గోడవల కారణంగా ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో భర్త తన ఇంటికి తీసుకెళ్ళి తనను బలవంతంగా నేలపై పడుకోబెట్టి జుత్తు కత్తిరించినట్లు పిర్యాదులో పేర్కోంది. వైద్య పరీక్షల నిమిత్తం బాదితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. రాంబాబు మాట్లాడుతూ రెండు నెలల క్రితం హైదరాబాద్ నుంచీ వచ్చినా అప్పటి నుంచీ తన మాట వినటం లేదని, గోడవ విషయం అందరితో చర్చిస్తూ నిరంతరం ఫోనులో మాట్లాడుతూందని అందుకే గుండు కోట్టానని తెలుపుతూండగా రాంబాబు పోలవరం ప్రాజెక్టులో డ్రైవరుగా పనిచేస్తున్నాడు. వీరికి మూడు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. 2018వ సంవత్సరంలో రాంబాబు ఉపాదినిమిత్తం హైదరాబాద్ వెళ్ళగా అక్కడ ఇరువురూ ఇష్టపడి ప్రేమ వివాహం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పోలీసులు, మహిళా శిశు సంక్షేమశాఖ పీడి విజయలక్ష్మి పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు జక్కంపూడి రాజా బాధితురాలిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి న్యాయం జరిగేవరకు బాధితురాలికి అండగా ఉంటానని అన్నారు.



# వసతి గృహం విద్యార్థులతో మంత్రి వేణుగోపాలకృష్ణ..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,**

**ఫిబ్రవరి 2ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నాడు నేడు ద్వారా పాఠశాలలు ఆధునీకరణ, మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం సాయంత్రం గణేష్ చౌక్ వద్ద ఉన్న బిసి సంక్షేమ వసతి గృహాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బిసి సంక్షేమ, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లు బోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మంత్రి వేణు గోపాల్ విద్యార్థులతో ముచ్చటించారు. రాష్ట్రంలో జగనన్న ముఖ్యమంత్రి గా విద్యార్థులకి ఉన్నత చదువులు తో పాటు , మంచి పోషక విలువలుతో కూడిన ఆహారం , జగనన్న విద్యా కానుక , అమ్మఒడి , వసతి దీవెన , విద్యా దీవెన , విదేశీ విద్యా వంటి పథకాలు అమలు చేస్తూ భరోసా గా నిలిచారని అన్నారు. నాడు నేడు కార్యక్రమము ద్వారా ప్రభుత్వ స్కూల్స్ లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని రావడం జరిగిందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ స్కూల్స్ అభివృద్ధి చేయడం తో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా పిల్లలకు అందించే మెనూ పరిశీలించి సూచనలు చెయ్యడమే కాకుండా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువు కుంటారని ఇంటిని మరిపించేలా నేడు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల నిర్వహణా ఉంటోందని అన్నారు.



# కాకినాడ రూరల్ ఎంపీడీవోగా రమేష్ నాయుడు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):**

రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు విశాఖ జిల్లా సబ్బవరం నుండి కాకినాడ రూరల్ మండల ప్రజా పరిషత్ అధికారిగా బి రమేష్ నాయుడు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ రూరల్ మండలం ఎంపీడీవో కే స్వప్న పాయకరావుపేట కు బదిలి అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన రమేష్ నాయుడు ను మండల ప్రజా పరిషత్ కార్యాలయం సూపరిండెంట్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ ,పవన్, సుధీర్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఢిల్లీ ధర్నా లో కామన...

ప్రత్యేక హొదా కాంగ్రెస్ తోనే సాధ్యం...

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో,**

**ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హొదా సాధ్యం కావాలంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నెరవేరుతుందని డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కామన ప్రభాకరరావు పేర్కొన్నారు. ప్రత్యేక హొదా సాధన కోసం ఢిల్లీలోని ఆంధ్ర భవన్ వద్ద నిర్వహించిన మహా ధర్నాలో ఆయన పాల్గొన్నారు. అక్కడి నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ చంద్రబాబులు ప్రత్యేక హొదా సాధించడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. వీరి కుట్రలను ప్రజలకు తెలియజేస్తామని పేర్కొన్నారు. ఏపీ పీసీసీ చైర్మన్ షర్మిల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేంద్రం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే రాష్ట్రానికి ప్రత్యేక హొదా దానంతట అదే వస్తుందని ఆయన పేర్కొన్నారు. తద్వారా భావితరాల భవిష్యత్తుకు బాటలు ఏర్పడతాయని ఏపీ సొంతంగా ఎదిగేందుకు దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.బీజేపీ ఆంధ్ర కు తీరని ద్రోహం చేసిందని దుయ్యబట్టారు.



# మాతా కామాఖ్యదేవి అఖండ హెూమం

**అమలాపురం,పిబ్రవరి2,ప్రభాతవార్త.**

పుష్యమాస బహుళ అష్టమి పురస్కరించుకుని స్థానిక ఆదిశేష నిలయంలో మాతా కామాఖ్యదేవి అఖండ హెూమం సాయంత్రం 4 గంటలకు శ్రీ గౌతమ మహర్షి అక్షయపాత్ర ఆధ్వర్యంలో ప్రారంభమయ్యింది.గణపతి స్తుతి, గురువందనం,హెూమకుండపూజ, అగ్నిప్రతిష్టాపన,లమిత్యాది పంచోపచార పూజ,జిహ్వాది, షడంగ,అష్టమూర్తి,మాతృ, అష్టభైరవ హెూమం,దిక్పాలక, దిక్పాలకాయుధ హెూమాలు నిర్వహించారు. అనంతరం ప్రధాన దేవత మాతా కామాఖ్యదేవి మూల మంత్ర హెూమం, సాముహిక మంత్ర జపంలో భక్తులు పాల్గొన్నారు.ఆదివారం మధ్యాహ్నం అఖండ హెూమ మహాపూర్ణాహుతి జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.



# ఎన్నికలకు అవాంచనీయ సంఘటనలు జరగకుండా సహకరించాలి

-సిఐ లక్ష్మణరావు

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గ్రామస్థులు సహకరించాలని జగ్గంపేట సిఐ ఎస్. లక్ష్మణరావు,గండేపల్లి ఎస్ఐ నౌడు రామకృష్ణ లు సూచించారు.గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించి సంబంధిత గ్రామ పెద్దలకు, సంబంధిత పార్టీ కార్యకర్తలకు రాబోవు ఎలక్షన్స్ సంబంధించి తగు సూచనలు సలహాలు ఇచ్చి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎలక్షన్ అంతా ప్రశాంత వాతావరణంలో జరగాలని అవగాహన సదస్సు నిర్వహించినారు.



# చరిత్రలో ఎన్నడూ జరగని అభివృద్ది ఇది

మంత్రి విశ్వరూప్

**అల్లవరం, ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త) :**

గత చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరుగుతున్నాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. మండలంలోని ఎంట్రుకోన బ్రిడ్జి నుండి తాడికోన బ్రిడ్జి వరకు ఏపీ ఆర్ ఆర్. పి నిధులు రూ.1.44 కోట్లతో లక్షల రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి బిటి రోడ్డును అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింతా అనురాధతో కలసి ప్రారంభించారు. అదే విధంగా ఎంట్రుకోన గ్రామంలో నరేగా, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు సుమారు రూ.26.94 లక్షల వ్యయం నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అపంతనం భారత్ నిర్మాణ సేవా కేంద్రంలో భాగంగా నరేగా వైద్య ఆరోగ్యశాఖ నిధులు రూ. 25.80 లక్షల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ భవనాన్ని వారు ప్రారంభించారు. గ్రామంలో నూతన ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన భూమి పూజ చేశారు. ఎంపీల్యాడ్స్ రూ. పదిలక్షలతో కోడూరుపాడు గ్రామంలో గుబ్బలవారిపాలెంలో నిర్మించిన రోడ్డును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి పనులు నేడు జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరుగుతుండటంతోపాటు గ్రామాల రూపురేఖలు మారుతున్నాయన్నారు ఒక విజన్ ఉన్న నాయకుడిగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి ప్రదాతగా సంక్షేమ సారధిగా గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టారని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ చింతా అనురాధ మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా గ్రామ సచివాలయాలు వ్యవస్థను, ప్రజారోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని వైయస్సార్ హెల్త్ క్లినిక్లు ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానా లను క్షేత్రస్థాయిలో అమలుపరిచి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా ముందడుగు వేశారన్నారు. రైతు సంక్షేమమే పరమావధిగా వ్యవసాయ అవసరాలను తీర్చే కేంద్రంగా రైతు భరోసా కేంద్రాలను నిర్మించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి తిక్కిరెడ్డి శ్రీనివాస్, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, మండలాధ్యక్షులు యిళ్ల శేషారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమి మహేష్, మండలపార్టీ అధ్యక్షుడు కొనుకు బాపూజి, వైస్ ఎంపీపీ వడ్డీ గంగ తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్గా వెంకట్రావు


**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2(ప్రభాతవార్త):**



కాకినాడ నగరపాలక సంస్థ నూతన కమిషనర్గా జె.వెంకటరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు నుంచి ఉదయం 10 గంటలకు బాధ్యతలు తీసుకుని విధుల్లో చేరారు. పార్వతిపురం మన్యం జిల్లా డిఆర్వోగా పనిచేస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు. తొలుత ఆయన బాలాత్రిపురసుందరి అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు. అనంతరం కార్పొరేషన్ కార్యాలయానికి విచ్చేసి విధుల్లో చేరిన ఆయనను ప్రస్తుత కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు, వివిధ విభాగాధిపతులు కలిసి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ జే. వెంకట్రావు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు, ప్రజలకు అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్పొరేషన్ ప్రత్యేకాధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపద్యంలో తనపై మరింత ప్రధాన బాధ్యత ఉందన్నారు. ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా జరిగేలా కృషి చేస్తానన్నారు. కమిషనర్ కలిసిన వారిలో ఎస్ఈ సత్యకుమారి, కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, స్మార్ట్సిటీ ఎస్ఈ వెంకటరావు, ఎంహెచ్వో డాక్టర్ పృద్వీచరణ్, ఏసీపీ నాగశాస్త్రులు, ఈఈ మాధవి, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, ఉధ్యాన సహాయ సంచాలకులు టి.వి.శిరిల్, ఏవో శిరీష్, మెప్మా సిటీమిషన్ మేనేజర్ దేగల వెంకటరాజు, పలువురు డిఈలు, ఏఈలు, వివిధ విభాగాధిపతులు, సూపరింటెండెంట్లు కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

# నష్టపరిహారంపై మత్స్యకారులు ధర్నాలో పాల్గొన్న కృష్ణారావు

**యానాం ఫిబ్రవరి 2,ప్రభాత వార్త:**



యానాం నియోజకవర్గం యానాం చమురు కార్యకలాపాల వల్ల తీవ్రంగా నష్టపోతున్న యానాం నియోజకవర్గ మత్స్యకారులకు సంబంధిత ఎన్సీసీ సంస్థ నష్టపరిహారం చెల్లించేవరకు పోరాటం ఆగదని పుదుచ్చేరి ప్రభుత్వ ఢీల్లీ ప్రతినిధి యమ్ కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ఒఎన్ జి సి ఆన్ షోర్ టెర్మినల్ సమీపంలో గిరియాంపేట రహదారిలో మత్స్యకారుల ధర్నాలో ఆయన పాల్గోని మాట్లాడారు. దేశంలోనే చేపలవేటనష్టపోతున్న మత్స్యకారులకు నష్టపరిహారం చమురు సంస్థలు ఇవ్వడం తొలిసారని ఆవిధంగా పోరాటం వల్లే సాధ్యమయ్యిందన్నారు. 24 నెలలకు గాను రూ.150కోట్లును రెండేళ్లకు డిపాజిట్ చేయాలని తాను ప్రభుత్వాన్ని కోరానన్నారు. కాని 19నెలలకు మాత్రమే ఇస్తామని ఒఎన్ జిసి సంస్థ చెప్పిందన్నారు. ఆంధ్రా,యానాం అనే ప్రస్తావన లేకుండా అందరికి పరిహారం చెల్లించాలని కోరామన్నారు. ఈ సమస్యపై సిఎం, కలెక్టర్, ఫిషరీస్ డైరెక్టర్ తదితర అధికారులకు వినతిపత్రం ఇచ్చునన్నారు. అదేవిధంగా లబ్దిదారుల జాబితాను మార్చడం అన్యాయమని మొత్తం లబ్దిదారులందరికి నష్టపరిహారం వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో అత్యధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

# కులగణన సర్వేలో నగదు విత్ డ్రా అవాస్తవం

## - విచారణ అనంతరం అధికారులు వెల్లడి

**రావులపాలెం, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త) :**

కులగణన సర్వేలో వేలిముద్రలు వేస్తే బ్యాంకు అకౌంట్ల నుంచి డబ్బులు విత్ డ్రా అయినట్టు కొందరు చేసిన ఫిర్యాదులపై అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన పోలవరపు శ్రీను కులగణన అనంతరం తన బ్యాంకు అకౌంట్ నుంచి తన ప్రమేయం లేకుండా సొమ్ము విత్ డ్రా అయిందని ఫిర్యాదు చేయడంతో కొత్తపేట ఆర్డీవో ఎం.ముక్కంటి, ముఖ్య ప్రణాళికా అధికారి పి.వెంకటేశ్వర్లు, డిఎస్పీ కె.వి.రమణ, రూరల్ సీఐ రామ్ కుమార్, ఎంపీడీవో జి. రాజేంద్రప్రసాద్, బ్యాంక్ అధికారులు పొడగట్లపల్లి గ్రామంలో విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా కులగణన సర్వేకు సంబంధించి సమాచారం సేకరించిన సమయంలో ఎటువంటి నగదు ఉప సంహరణ జరగలేదని నిర్ధారణ అయ్యిందని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. నగదు ఉపసంహరణ జరిగినట్లు ఒక వ్యక్తి ఆరోపించినా దానికి కులగణన సర్వేతో ఎటువంటి సంబంధం లేదని నిర్ధారణ అయ్యిందన్నారు. మిగిలిన వారికి ఇతర కారణాల వల్ల నగదు ఉపసంహరణ జరిగిందని దీనిపై డీఎస్పీ పూర్తి విచారణ చేపడతారని తెలిపారు.




# కనకదుర్గా ఐరెన్ ఫ్యాక్టరీ వల్ల కోట్లలో నష్టం....

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమీక్షలో ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో దొమ్మేటిపేట ఇండస్ట్రియల్ కాలనీలో పాత ఇనుమును కరిగించే కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్ ఫ్యాక్టరీ యాజమాన్యం విద్యుత్ వాడకంలో అక్రమాలకు పాల్పడటంతో ప్రభుత్వానికి సుమారు రూ.25 కోట్లనుంచి రూ.30 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం జరిగిన పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యానాం లో జరిగిన ప్రజాపనులకు సంబంధించి ఆడిట్ జరిగిందని దానిలో భాగంగా కనకదుర్గా ఐరెన్ కాస్టింగ్స్ ఫ్యాక్టరీ చేసిన విద్యుత్ అక్రమాల వల్ల ప్రభుత్వానికి కోట్లలో నష్టం వాటిల్లిందని ఈ నేపథ్యంలో అక్రమాన్ని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు బట్టబయలు చేశారన్నారు. ప్రస్తుతం దానిని మూసివేసినప్పటికి అప్పటికే ఆ సంస్థ కోట్లాది రూపాయిల మేర విద్యుత్ ను అక్రమమార్గంలో వినియోగించిందన్నారు. అయితే సంబంధిత సంస్థపై కేసు నమోదుచేసినప్పటికి ఆ సంస్థ కోర్టునుంచి స్టే తెచ్చుకోవడం వల్ల వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆడిట్ అధికారులు తెలిపారన్నారు. ఈ కంపెనీయే కాకుండా మరో రెండు కంపెనీలు సైతం ఇదే పరిస్థితిల్లో ఉన్నాయన్నారు.



# విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 2( ప్రభాతవార్త )**

గ్రామీణ ప్రాంత రైతులు, ప్రజలందరికీ నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందించడానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. ఆయన తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సూపర్నెంట్ ఇంజనీర్ టీవీఎస్ ఎన్ మూర్తి తో కలసి ఆత్రేయపురం మండలం అంకంపాలెం గ్రామంలో గారపాటి అబ్బులు చౌదరి, గంగారాం చౌదరి కుటుంబ సభ్యులు భూమి విరాళంతో రూ 2.9 కోట్లు ప్రభుత్వ నిధులతో నిర్మించిన విద్యుత్ సబ్స్టేషన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్. ఇ.మూర్తి మాట్లాడుతూ సబ్స్టేషన్ నిర్మాణానికి స్థానిక ప్రజలు అందించిన సహకారం మరువలేనిది అని అన్నారు. ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యేచి ర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాబోయే కాలంలో కొత్తపేట నియోజకవర్గంలో విద్యుత్ సమస్యలను సమూలంగా నివారించడానికి, ప్రజలందరికీ నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించడానికి130కే. వి. సబ్ స్టేషన్ నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరికీ సంక్షేమం ప్రత్యక్షంగా అందించి, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి నిరంతరం అందుబాటులో ఉంటున్న ఈ ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాల్సిందిగా ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమాలలోఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ నిపుణులు ఎం రవి కుమార్, డి శ్రీనివాస్, బీవీ ఆచార్యులు, వై డేవిడ్, స్థానిక ఏ ఈ బాపిరాజు, వెంకట్, జడ్పిటిసి సభ్యులు బోనం సాయిబాబు, ఎంపీపీ కొండ అన్నపూర్ణ,ఎంపీడీవో ఎస్ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పి బంగార్రాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కనుమూరి శ్రీను రాజు, గారపాటి గంగారాం చౌదరి,కప్పల శ్రీధర్, పట్టాభి, కే నాగిరెడ్డి, గాదిరాజు రామకృష్ణ రాజు,మెర్ల వెంకటేశ్వ ర రరావు, పి సత్యనారాయణ రాజు, కొరుప్రోలు వెంకటేశ్వరరావు, పీఎస్ఆర్ జైపాల్,మండల పరిషత్ ఏవో సురేంద్ర రెడ్డి,ఈవోపీఆర్ అండ్ ఆర్డి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి కృష్ణ,పెద్ద సంఖ్యలో మహిళలు, నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.




# కొత్తపేటలో రూ.24 లక్షలతో సిమెంటు, గ్రావెల్ రోడ్ల నిర్మాణం

## - శంకుస్థాపన చేసిన సర్పంచ్ బూసి జయలక్ష్మి

**కొత్తపేట ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ శివారు ప్రాంతాల్లో రూ.24 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టే సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ బూసి జయలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేసారు. చినగూళ్ళ పాలెంలో రూ.6 లక్షలతో గ్రావెల్ రోడ్డు, పెదగూళ్లపాలెంలో రూ.6 లక్షలతో సిసి రోడ్డు, రెడ్డప్ప వారి పేటలో రూ.4 లక్షలతో సిసి రోడ్డు, రాణి వారి తోటలో రూ.4 లక్షలతో గ్రావెల్ రోడ్డు, ఏనుగు మహల్ లో రూ.4 లక్షలతో గ్రావెల్ రోడ్డు నిర్మాణాలకి సర్పంచ్ బూసి జయలక్ష్మి పంచాయతీ వార్డు సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో పంచాయతీలకు అందిస్తే కొత్తపేటలో మరిన్ని రోడ్లు, డ్రైన్లు నిర్మాణానికి చర్యలు చేపడతామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంఠంశెట్టి శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ ధర్నాల రామకృష్ణ, ఎంపిటిసి పల్లి శాంతి, దేవస్థాన చైర్మన్ బందరు సూర్య నారాయణమూర్తి, పంచాయతీ కార్యదర్శి వి.వి .రామన్, కాశి ధనరాజ్, బండి రాజు, బయ్యే రాంబాబు, జిల్లా టీడీపీ కార్యదర్శి యల్లమెల్లి జగన్మోహన్, పార్లమెంట్ గౌడ సంఘం కన్వీనర్ మిద్దె ఆదినారాయణ, మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కముజు వెంకటేశ్వరరావు, కొత్తపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి సత్యనారాయణ, టీఎన్టీయూసీ కార్యదర్శి బూసి విష్ణుమూర్తి, టిడిపి నేతలు రాయుడు శీను, ముద్రగడ ఫణి, మామిడిశెట్టి వెంకటేష్, కముజు శ్రీనివాసరావు, కముజు తాతాజీ, శీలం సూర్యచంద్రరావు, నక్కా విజయ్, మాజీ ఎంపీటీసీ దూనబోయిన సత్యనారాయణ, వాసంశెట్టి మురళి, పాలంగి ఆశీర్వాదం, పాలంగి శ్రీను, చింతపల్లి కృష్ణ, కేతా శ్రీను, దూనబోయిన హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# మసీదు నూతన కమిటీ ఎన్నిక.

**మామిడికుదురు.ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.**



మామిడికుదురు సున్నీ జామియా మసీదు నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా హాజీ మసూద్ మొహిద్దీన్,ఉపాధ్యక్షుడిగా హాజీ నూరుద్దీన్ అహ్మద్,కార్యదర్శిగా హాజీ సయ్యద్ అబ్దుల్ కలాం, కోశాధికారిగా అహ్మద్ అలీషా తో పాటు తొమ్మిది మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎండివై షరీఫ్,కిషోర్ మొహిద్దీన్, షేక్ కరీముల్లా,చమ్మీజాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా మత్స్యసంపద లభ్యం

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**

ఉప్పాడ, అమీనాబాదు తీర ప్రాంతంలో మత్స్యకారులకు శుక్రవారం భారీగా మత్స్య సంపద లభించడంతో తీరం కళకళలాడింది. కోణాం చేపలు అధికంగా లభించడంతో సుమారు రూ.20 లక్షల లావాదేవీలు జరిగినట్లు మత్స్యకారులు తెలిపారు. కేజీ కోణాం సుమారు రూ. 450-600 వరకూ పలికింది. కొనుగోలు చేసిన మత్స్య సంపద కేరళ, కర్నాటక రాష్ట్రాలకు ఎగుమతి జరుగుతుందని మత్స్యకారులు తెలిపారు.





# శ్రీ బాల బాలాజీ స్వామివారి ఆదాయం రూ.35.76 లక్షలు.

**మామిడికుదురు.ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.**

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామివారి హుండీల ఆదాయాన్ని శుక్రవారం లెఖించారు.64 రోజులకు గాను రూ.34,73,639లు, అన్నదానం హుండీల ద్వారా రూ.1,03,013లు వెరసి మొత్తం ఆదాయం రూ.35,76,652లు వచ్చినట్టు ఆలయ అసిస్టెంట్ కమీషనర్ జి.మాధవి తెలిపారు. దీంతో పాటు 14 గ్రాముల బంగారం 143 గ్రాముల వెండి సమకూరినట్టు ఆమె తెలిపారు.హుండీల లెక్కింపు కార్యక్రమంలో అమలాపురం తనిఖీదారు జె.రామలింగేశ్వరరావు ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ,పిఏసీఎస్ చైర్మన్ గెడ్డం కృష్ణమూర్తి, ధర్మ కర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు,గూటం శ్రీను,కొమ్ముల సూరిబాబు బత్తుల విజయ గంగారత్నం,పెదమల్లు ఉషారాణి,దేవస్థానం సిబ్బంది,సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీ పాళ్ళమ్మ అమ్మవారి ఆలయానికి భారీ విరాళం

**మామిడికుదురు.ఫిబ్రవరి 02 ప్రభాతవార్త**



మండలం లోని ఈదరాడ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పాళ్ళమ్మ అమ్మవారి ఆలయానికి స్థానికులు మాజీ సర్పంచ్ చిక్కం రాంబాబు కుమారుడు డాకర్ట్ సత్య సంజీవ్ చిక్కం ( సంజీవ్ హెూమియో కేర్ ) సురేంద్ర చిక్కం లు ఆలయ పునః నిర్మాణానికి భారీ విరాళం అందించారు.ఒక లక్ష రూపాయల నగదుతో పాటు 54 వేల రూపాయలు విలువ చేసే రెండు కంచు గంటలు,50 వేలు రూపాయలు విలువ చేసే 3 శిఖరాలు. ,అన్న సమారాధన కి బియ్యం అన్ని కలిపి వాటి విలువ రూ.లక్షలు 2,20,000 ఉంటుందని దాతలు తెలిపారు.అమ్మవారి ఆలయానికి విరాళం అందించిన దాతలను ఆలయ కమిటీ,గ్రామస్తులు అభినందించారు.

# మామిడికుదురు తహశీల్దార్ గా మేరీ కమ్మ.

**మామిడికుదురు.ఫిబ్రవరి 02 ప్రభాతవార్త.**



మామిడికుదురు మండల తహశీల్దార్ గా ఎం.మేరీ కమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.తహశీల్దార్ కు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, వీఆర్వో లు ఘనంగా స్వాగతం పలికారు.మేరీ కమ్మ కొవ్వూరు ఆర్.డీ.ఓ.కార్యాలయం నుంచి బదిలీ పై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఇక్కడ తహశీల్దార్ గా పనిచేసిన రియాజ్ హుస్సేన్ పూర్వపు కృష్ణాజిల్లా ఏ.కొండెపి కి బదిలీ అయ్యారు.

# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ

## : పాల్గొన్న డ్రామా పీడీ వెంకటలక్ష్మి

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పీడీ అడపా వెంకటలక్ష్మి అధ్యక్షతన సామాజిక తనిఖీ నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పలు అంశాలను ప్రజావేదికలో చర్చించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి వెంకటలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ పది రోజుల్లో నుండి గ్రామస్థాయిలో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పనులు, పని దినాలు చెల్లింపులు సందర్శించడం జరిగిందన్నారు. నూతనంగా రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం, ప్రతి మండలానికి 60 లక్షల సిసి రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు అందాయని తెలిపారు. గులాబీ, మల్లె తోట, మునగ రైతులకు ప్రోత్సాహం అందించి పూర్తిస్థాయిలో సహకరిస్తామని అన్నారు. రైతుల పాడి పశువులకు షెడ్డు నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గత సంవత్సరం సుమారు 10 కోట్ల 17 లక్షల రూపాయలు నిధులు ఖర్చు చేయడం జరిగిందని, ఉపాధి హామీ సిబ్బందిపై జరిమానా రూపంలో 15 వేల రూపాయలు రికవరీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ నాయుడు, అంబుడ్స్ మాన్ జ్యోతి, క్వాలిటీ కంట్రోల్ డిఇ సంతోష్ కుమార్, ఏ పీ ఓ కొండలరావు, ఏవివో రాజేష్ రవిశంకర్ శ్వేత బాలాజీ మండల స్థాయి అధికారులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.





**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**(Rule 8(1)) స్వాధీనతా ప్రకటన** ( స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, విశాఖపట్నం** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ జీను మాణిక్యాలరావు,** తండ్రి : జీను చిన వెంకటరావు, డి.నెం.10-213, జీను వారి వీధి, జగ్గంపేట గ్రామం, కాకినాడ జిల్లా - 533435. **వేరొక చిరునామా: శ్రీ జీను మాణిక్యాలరావు,** తండ్రి : జీను చిన వెంకటరావు, జె.వి.ఆర్. కాంప్లెక్స్, పద్మనాభ నగర్, జగ్గంపేట గ్రామం, కాకినాడ జిల్లా - 533435. **శ్రీ జీను మహేష్ బాబు (హామీదారు),** తండ్రి: శ్రీ జీను చిన వెంకటరావు, డి.నెం.10-176, జెవిఆర్ కాంప్లెక్స్, జగ్గంపేట, కాకినాడ జిల్లా - 533435 వారు **తేది. 21-07-2023** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.1,24,18,145/-** (అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ మరియు ఖర్చులు మొదలగునవి కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.24-07-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్,2002 నందలి రూల్సు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.01-02-2024న స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.21-07-2023** నాటికి **రూ.1,24,18,145/-** (అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల నూట నలభై ఐదు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**చర/ స్థిరాస్తుల వివరములు**

**పార్ట్-1: హైపోథికేషన్‌లో ఉన్న చరాస్తులు**

**పార్ట్-2: రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ డాక్యుమెంట్ నెం.2637/2017, తేది.24.08.2017 ప్రకారం శ్రీ జీను మాణిక్యాలరావు, తండ్రి : శ్రీ జీను చిన వెంకటరావు గారి పేరున గల ఆస్తి షెడ్యూలు- డాక్యుమెంట్ ప్రకారం గల షెడ్యూలు :** తూర్పు గోదావరి జిల్లా, జగ్గంపేట మండలం, జగ్గంపేట సబ్ రిజిస్ట్రార్, జగ్గంపేట గ్రామ పంచాయితీ, జగ్గంపేట గ్రామం, సమీప డి.నెం.7-374, ఆర్.ఎస్.నెం. 178/1 లోని ఎ.11.40 సెంట్ల మొత్తం విస్తీర్ణంలో తూర్పు వైపున ఎ.3.00 సెంట్ల విస్తీర్ణం మొత్తంలో ఎ.0.85 సెంట్లు లేదా 4121 చ॥గ॥లు లేదా 3445.56 చ॥మీ॥ల భాగం విస్తీర్ణం గల జిరాయితీ మాగాణి భూమి మరియు అందు పూర్తిగా నిర్మించిన అపార్ట్‌మెంట్ మరియు మొత్తం అపార్ట్‌మెంట్స్ హద్దులు అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥ వాటితో సహా కలవు. **హద్దులు : తూర్పు** : గుణ్ణం అరుణ దేవి మరియు ఇతరుల స్థలం - 231 అ॥లు, **దక్షిణం** : 33 అ॥ల వెడల్పు కలిగిన రోడ్డు కొంతమేర మరియు జీను మాణిక్యాలరావు మరియు జీను మహేష్ బాబు గార్లకు చెందిన భూమి కొంతమేర - 173 అ॥లు, **పడమర** : జీను రామ్ గోపాల్ మరియు ఇతరులకు చెందిన స్థలం - 240 అ॥లు, **ఉత్తరం** : జీను మహేష్ బాబు వాటాకు పడిపోయిన పార్టీషన్ డీడ్ లోని ఐటమ్ నెం.2 స్థలం - 142 అ॥లు.

తేది : 01-02-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం — స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB, విశాఖపట్నం


Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# శ్రీ స్వామి వివేకానంద యోగాశ్రమం సేవలు అభినందనీయం

## - బండారు సంజీవ్

## - ఊబలంకలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**రావులపాలెం, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త) :**

రావులపాలెం మండలం ఊబలంక శ్రీ సత్యసాయి సేవాసంస్థలు, రావులపాలెం శ్రీ స్వామి వివేకానంద యోగాశ్రమం సేవలు అభినందనీయం అని బండారు హోండా అధినేత, టీడీపీ నేత బండారు సంజీవ్ అన్నారు. రావులపాలెం శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం ఆధ్వర్యంలో శుక్రవారం బండారు సంజీవ్ సహకారంతో ఊబలంక శ్రీ సత్యసాయి సేవాసంస్థల ద్వారా ఇంటింటికి భోజనం క్యారేజీలు అందించే నిత్య అన్నదాన కేంద్రం వద్ద భోజన క్యారేజీలు అందుకునే 155 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో యోగా గురువు, ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్, శ్రీసత్యసాయి సేవా సంస్థల సమన్వయకర్త మన్యం పర్వత వర్ధనరావు, గ్రామ పెద్దలు మల్లిడి చిట్టిరెడ్డి, శ్రీ స్వామి వివేకానంద యోగాశ్రమం అధ్యక్షుడు గునిశెట్టి నాగేంద్ర, యోగా సభ్యులు కొండారెడ్డి, విళ్ల రాము, పసుపులేటి రాధాకృష్ణ, సాధనాల శ్రీను, సిద్దిరెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 4న చిదంబర శాస్త్రికి ఘన సత్కారం

## - ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు

**రావులపాలెం, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త) :**

అయోధ్య రామాలయంలో బాలరాముడి విగ్రహానికి ప్రాణ ప్రతిష్టలో అతి ముఖ్యమైన యంత్ర నిర్మాణ కర్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బ్రహ్మశ్రీ అన్నదానం చిదంబర శాస్త్రికి కోనసీమ ముఖద్వారం రావులపాలెంలో ప్రగతి భారతమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీ ఆదివారం ఘన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ ఛైర్మన్, బీజేపీ నేత తమలంపూడి రామకృష్ణారెడ్డి తెలిపారు. రావులపాలెం బీజేపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలో లక్షల మంది పండితులు ఉన్నా జనవరి 22వ తేదీన ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన అయోధ్య బాలరాముని ప్రతిష్ట కార్యక్రమానికి యంత్రం తయారు చేసే అవకాశం తెలుగు వారైన చిదంబర శాస్త్రికి దక్కడం మనందరికీ గర్వకారణం అన్నారు. 2014 నుంచి ఒక బంగారు పలకపై ఆరు కోట్ల జపం చేసి బాలరాముని ప్రతిష్టకు యంత్రం తయారు చేసారన్నారు. ఆయనను రావులపాలెం పార్కు సమీపంలో ఉన్న ముసలి రామాలయం వద్ద ఈనెల 4వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు బ్రహ్మశ్రీ గరికపాటి నరసింహారావు చేతులమీదుగా సన్మానించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గరికపాటి శ్రీ బాల రామ లీలలు అనే అంశంపై ప్రసంగిస్తారని చెప్పారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు నడింపల్లి సుబ్బరాజు, కొవ్వూరి వెంకట కృష్ణారెడ్డి, మంచిగంటి కృష్ణ, ఈశ్వర్ రెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 'విజయ' సోపానాలు అధిరోహించాలి..

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాథ్ బాబు..

**అంబాజీపేట,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త..**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం మొదలెట్టి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి పదవులు చేపట్టిన చిన్నం బాల విజయరావు మరిన్ని 'విజయ' సోపానాలను అధిరోహించాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు అన్నారు. మండలంలోని ఇరుసుమండ గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు,రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిన్నం బాల విజయరావు పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగృహం వద్ద టిడిపి,జనసేన పార్టీ నాయకులు గురువారం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన పార్టీల నాయకులు మాట్లాడుతూ రాబోయే రెండు మూడు నెలలలో ఎన్నికలు రానున్న దృశ్యా టిడిపి,జనసేన పార్టీలకు చాలా కీలకమని, నాలుగేళ్ల 9 నెలల కాలంగా ఇరు పార్టీలకు నియోజకవర్గ ఇన్చార్జి లేకపోయినా పార్టీ పునాదుల్ని బలం చేయడంతో పాటు గెలుపు దిశగా తీసుకురావడం అభినందనీయమన్నారు. రాబోయే ఎన్నికల్లో పి.గన్నవరం నియోజకవర్గంలో టిడిపి, జనసేన పార్టీల ఉమ్మడి జెండాను ఎగరవేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అంతకుముందు పుట్టినరోజు కేకును కోసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు, స్థానికులకు పంచారు. అనంతరం పార్టీ మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన నూతన వస్త్రాలను పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, పుల్లేటికుర్రు సర్పంచి జల్లి బాలరాజు, మాజీ సర్పంచ్ లు చిన్నం లక్ష్మి, రాష్ట్ర ఫుడ్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగాబత్తుల శ్రీనివాసరావు, నూకపెయ్యి చిన్న, పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, నాయకులు గణపతి వీర రాఘవులు,బొంతు పెదబాబు, రవణం రాము, నాగాబత్తుల వెంకట సుబ్బారావు,నేదునూరి వెంకటరమణ, పళ్ళ శ్రీనివాసరావు, దువ్వూరి సురేష్, యడ్లపల్లి తుక్కియ్య, సుంకర గణపతిరావు, ఆకుల సూరిబాబు, గుమ్మడి వెంకటేశ్వరరావు,గెల్లా అశోక్, కాసా నాగమల్లేశ్వరరావు, కొప్పినీడి ఈశ్వరరావు,నాగవరపు అన్నవరం, కొప్పినీడి సాయి సూర్య తదితరులు పాల్గొన్నారు.



# యానాం సాయ్ స్పోర్ట్స్ సెలక్షన్స్

**యానాం ఫిబ్రవరి 2,యానాం నియోజకవర్గం**

యానాం లో కేంద్రప్రభుత్వ ఆధీనంలోని స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా(సాయ్)లో వివిధ క్రీడాంశాల్లో శిక్షణకు ఎంపికపోటీలను ఈనెల 5,6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు శుక్రవారం సెంటర్ ఇన్చార్జి ఎన్ ఉదయకుమార్ ప్రకటనలో తెలిపారు. జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బాడ్మింటన్, స్విమ్మింగ్ క్రీడాంశాల్లో సెలక్షన్స్ జరుగుతాయన్నారు. ఎంపికై టాలెంటెడ్ క్రీడాకారులకు రెసిడెన్సియల్, నాన్ రెసిడెన్సియల్ స్కీమ్ లో డాక్టర్ వైఎస్ఆర్ ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం ఆవరణలో సాయి లో శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు ఫోన్:0884-2950063, 8885176888 నెంబర్లుకు వివరాలు తెలుపవచ్చునన్నారు.

# విద్య ద్వారానే గుర్తింపు

## బలుసు సత్యనారాయణ

**దేవరపల్లి ఫిబ్రవరి2 (ప్రభాతవార్త)::**

మండలంలోని పల్లంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు కెరిర్ గైడెన్స్ కార్యక్రమం ప్రధాన ఉపాధ్యాయులు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యార్థుల నైతిక విలువలు కార్యక్రమానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణమే మానవత ధ్యేయమని ఒక్క విద్య ద్వారా మాత్రమే సమాజంలోని పేదరికం, అసమానతలు, రుగ్మతలు తొలగిపోయి ఉత్తమ సమాజం ఏర్పడుతుందని ప్రగాఢ విశ్వాసంతో అనేక విద్యా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మానవత కన్వీనర్ మరియు తణుకు ప్రభుత్వ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ బోయపాటి రామలక్ష్మి విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభావంతులైన విద్యార్థులకు షీల్డ్, మెడల్స్, సర్టిఫికేట్స్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్స్ బుక్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మానవత ఉపాధ్యక్షులు ఆచంట సుభాష్ చంద్ర బోస్, డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ, నల్లమాటి లలిత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు .




# ఉప్పలపాడులో వైసీపీకి భారీ షాక్

## -పంచాయతీ వ్యవస్థని నిర్వీర్యం చేసిన ఘనుడు జగన్ రెడ్డి

## -జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వైసీపీకి భారీ షాక్ తగిలింది.వైసిపికి చెందిన సర్పంచ్ అడబాల రామాంజనేయులు, ఉప సర్పంచ్ రాయుడు జ్యోతి, వార్డ్ మెంబర్లు ధారా వెంకటరమణ, జక్కంపూడి వెంకన్న, మేడిబోయిన అమ్మాజీ, మామిడాల పెద్దకాపు, సర్పంచ్ రామాంజనేయులు అనుచర గణంతో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ నెహ్రూ పార్టీ కండువాలతో స్వాగతం పలికారు.ముందుగా జ్యోతుల నెహ్రూకు భారీ ఊరేగింపుగా నాయకులు కార్యకర్తలు అభిమానులు బాణాసంచా కాల్పులతో గ్రామా సచివాలయం వరకు మహిళల మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో సర్పంచ్ గా పనిచేయుటకు బాధపడుతున్నామని పంచాయతీ నిధులన్నీ పక్కదారి మళ్లించి సర్పంచులను ఏ పని చేయకుండా పంచాయతీరాజ్ వ్యవస్థని నాశనం చేసి ఆఖరికి సైడ్ కాలువలు మట్టి తీయలేని పరిస్థితిలోకి వచ్చామని రేపు రాబోయే తెలుగుదేశం పార్టీలో పంచాయతీలకు మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని అన్నారు.నా కార్యకర్తలను, మా అనుచరులను కేసులు పెట్టి వేధిస్తున్నారని ఇప్పుడు జాయిన్ అవుతున్న వారిని ఇబ్బందులు గురిచేయాలంటే నన్ను దాటి వెళ్లాలని అధికార పక్షానికి సవాల్ విసిరిన రామాంజనేయులు.జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఇక్కడ అడబాల భాస్కరరావు తో కలిసి గ్రామానికి కావలసిన కార్యక్రమాలన్నీ పూర్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ నాకు కొండంత అండగా ఉన్న నా మిత్రుడు అడబాల భాస్కరరావు నేను ఏ నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయాన్ని కట్టుబడి ఉన్నాడని అడబాల కుందరాజు జీవితకాలం కాంగ్రెస్ నే నమ్ముకుని పనిచేశాడని ఈరోజు వారి కుమారుడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు పార్టీలో చేరడం పార్టీ గెలుపుకు శుభ సూచకమని ఆంజనేయులు, భాస్కరరావు ఆధ్వర్యంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. పంచాయతీ వ్యవస్థలు నిర్వీర్యం చేసి గ్రామ స్వరాజ్యానికి తూట్లు ఘంటసాల పొడిచాడని ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, అడబాల భాస్కరరావు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, కోర్పు సాయితేజ, అడబాల వెంకటేశ్వరరావు, జీను మణిబాబు,కందుల బాబ్జి,తమటం వీరభద్రరావు రావు, చావ నరసింహమూర్తి, అవసరాల బాల సుబ్రహ్మణ్యం, సుంకవిల్లి రాజు, బొల్లం రెడ్డి రామకృష్ణ, జోషుల రాంబాబు, దాపర్తి సీతారామయ్య,యర్రంశెట్టి బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## సిఐటియు కార్యదర్శి భగత్

**దేవరపల్లి ఫిబ్రవరి 2(ప్రభాతవార్త)::**

ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ చార్జీలను పెంచాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో దేవరపల్లి లోని స్థానిక ఎంఈఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్లులు సక్రమంగా రాకపోవడం వల్ల మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల్లో కార్మికులకు 10,000 వేతనం ఇస్తావని ఇచ్చిన హామీని అమలు చేయాలని, వంట వండడానికి అనువైన పాత్రలు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పదవి విరమణ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దుగ్గిన రత్న మాణిక్యం కె. రాజకుమారి ఎండి రంజాని ఎం నాగ సుబ్బలక్ష్మి ఎం రాణి ప్రత్తిపాటి కుమారి టీ సుజాత సిఐటియు నాయకులు కె. రత్నాజీ తదితరులు పాల్గొన్నారు




# 'ఆడుదాం ఆంధ్రా'లో ప్రత్యేక స్థానానికి కృషి..

## రాష్ట్ర రవాణా శాఖ మంత్రి విశ్వరూప్..

## క్రికెట్ లో నైపుణ్యం కలిగిన పురోహితులను ఐపీఎల్ కు ఎంపిక చేయాలి..

**అంబాజీపేట,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త..**

బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్ కు 'ఆడుదాం ఆంధ్రా'లో ప్రత్యేక స్థానం కల్పించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళతామని రాష్ట్ర రవాణాశాఖామంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు.అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంట్ ముగింపు,బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి మంత్రి విశ్వరూప్ తో పాటు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్, రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ చైర్మన్ పీకేరావు, అమలాపురం పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జి గంటి హరీష్ మాధుర్ లు పాల్గొన్నారు. ఉపద్రష్ట నాగాదిత్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ మారుతున్న కాలంలో క్రీడలు మానసికోల్లాసానికి, ఉత్సాహానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. నిత్యం దైవకార్యాలు, వైధిక విధుల్లో నియగ్నులై ఉండే పురోహితుల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సాహించేందుకు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అభినందనీయులన్నారు. శ్రమతో పాటు, అధిక వ్యయం అవసరం కావడంతో ప్రభుత్వం కూడా సహకరించాలని, 'ఆడుదాం ఆంధ్రా' క్రీడా బడ్జెట్ నుండి పురోహిత క్రికెట్ టోర్నమెంట్ కు నిధులు మంజూరు నిర్వాహకులు కోరడంతో వచ్చే ఏడాది జరగబోయే ఆడుదాం ఆంధ్రా పోటీలలో బ్రాహ్మణ పురోహిత క్రికెట్ టోర్నమెంటు కు ప్రత్యేక స్థానం కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ వర్గీయులు మాట్లాడుతూ స్వయం ఉపాధిగా నిర్వహించే పౌరోహిత్యంను బ్రాహ్మణ కులవృత్తిగా ప్రభుత్వం ప్రకటించి సంక్షేమ పథకాలను అందించాలని, వేదవ్యాస్ లో వేదం అభ్యషించే విద్యార్థులకు అమ్మఒడి వర్తింపచేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని మంత్రి విశ్వరూప్,ఎమ్మెల్యే విష్ణువర్ధన్ లను కోరారు. దేవాలయాల ట్రస్ట్ బోర్డులలో నాయీ బ్రాహ్మణులకు స్థానం కల్పించినట్లే, ఆలయ అర్చకులను కూడా ట్రస్టీలోకి తీసుకోవాలని కోరారు. ఏపీతో పాటు తెలంగాణా రాష్ట్రం నుండి 20 టీంలు పాల్గొన్నాయని, శుక్రవారం జరిగిన కాకినాడ రుద్రాస్-గాయత్రి కొవ్వూరు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్లో కాకినాడ ఈ జట్టు విజయం సాధించిందన్నారు. ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన విజేతకు ట్రోఫీతో పాటు, రూ.50 వేలు నగదు, రన్నర్కు ట్రోఫీ, రూ.30 వేలు నగదు, సెమీస్ లో పాల్గొన్న ఇరు జట్లకు చెరో రూ.10 వేలును అధితుల చేతుల మీదుగా అందజేసారు. బెస్ట్ బ్యాట్స్ మన్ రూ. 5 వేలు, బెస్ట్ బౌలర్ రూ. 5 వేలు, మేన్ఆఫ్ సీరీస్ రూ.5 వేలు, ఫెయిర్ ద ప్లేకు రూ.5 వేలు అందించారు. అంపైర్లుగా వంశీ, సందీప్, నాగేంద్ర లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పి.రఘురాం, మేడవరపు లక్ష్మణరావు, అయినవిల్లి జడ్పిటిసి సభ్యులు గన్నవరపు శ్రీనివాసరావు, అంబాజీపేట సొసైటీ అధ్యక్షులు దొమ్మేటి సత్యమోహన్, పేరి శ్రీనివాస్, గణపతి వీర రాఘవులు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, రవణం రాము, గంటి శ్రీరామ్మూర్తి, కరరా బాబి, ఉపద్రష్ట విజయ్, మహేంద్ర, గండికోట సాయి, పోచినపల్లి అక్షయ్, సుసర్ల ఫణి తదితరులు పాల్గొన్నారు.



# కోరం లేక వాయిదా పడ్డ మండల సమావేశం

## - సమీక్షను సైతం అడ్డుకున్న సభ్యులు

## ఆధిపత్యం కోసం జడ్పిటిసి పాకులాట

**రౌతులపూడి, ఫిబ్రవరి 2 ( ప్రభాతవార్త ):**

రౌతులపూడి మండల పరిషత్ సమావేశం ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి వచ్చిన ఎంపిటిసి సభ్యులు ఎనిమిది మంది హాజరు పట్టికలో సంతకాలు చేశారు. అయితే సమావేశ హాల్లోకి టిడిపి సభ్యులు మినహా అధికార ఎంపిటిసి సభ్యులు రావడానికి నిరాకరించారు. ఎంపీపీ తో కలిపి ములగపూడి, రౌతులపూడి టు ఎంపిటిసి సభ్యులు మాత్రమే ఉండడంతో కోరం లేక వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ ప్రకటించారు. హాజరైన సర్పంచులు సమావేశ హాలు నుండి వెనిదిరిగారు.అధికారులు పూర్తిస్థాయిలో హాజరు కావడంతో ఆయా శాఖల సమీక్షకు ఉపక్రమించారు. తొలుత వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు ఆ శాఖ యొక్క ప్రగతిని తెలియజేశారు. విద్యాశాఖ అధికారి గాడి కొండబాబు విద్యాశాఖ పై వెల్లడించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఎంపీపీ సూచించారు. వైద్య శాఖ పై వైద్యాధికారిణి సరోజ ములగపూడి పిహెచ్సి ద్వారా అందిస్తున్న సేవలను తెలిపారు. ఆమె మాట్లాడుతుండగా బాయ్ కాట్ చేసి బయట ఉన్న అధికార ఎంపిటిసి సభ్యులు, జడ్పిటిసి సమావేశ హాల్లో కొచ్చి అధికారులతో సమీక్ష ఎలా నిర్వహిస్తారని ఎంపీపీని ప్రశ్నించారు. కోరం లేదని సమావేశం వాయిదా వేసారు కదా? అని వారు అడిగారు. బడ్జెట్ సమావేశం వాయిదా వేశాను. సమీక్ష నిర్వహిస్తే తప్పు ఏమిటని ఎంపీపీ అన్నారు. ఒక దశలో దీనిపై వాగ్వాదం జరిగింది. ఆదిపత్యం కోసం జడ్పీటీసీ పాకులాట పడుతున్నారని టిడిపి సభ్యులు ఆరోపించారు. సరైన గౌరవం లేదని బాయ్ కాట్ చేసినట్లు అధికార సభ్యులు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం ఎవరికి ఇచ్చే గౌరవం వారికి ఇస్తున్నామని ఎంపీపీ పేర్కొన్నారు. తొలుత ఇటీవల అకస్మాత్తుగా మరణించిన గిడజాం ఎంపీటీసీ సూర్య కళ, బలరాంపురం సర్పంచ్ తాతాజీ, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆనందరావు మృతికి సంతాపం తెలిపారు. ఈ సమావేశంలో ఎం డి ఓ ఎం గోవిందు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

**అల్లవరం, ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త) :**

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని 23 గ్రామ సచివాలయాలలో సుమారు రెండువేల ఇళ్ళ పట్టాలు పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓ లు, లబ్దిదారుల ఈకెవైసీ ద్వారా రిజిస్ట్రేషన్ శాఖ కార్డ్ వెబ్ సైట్ లో త్వరితగతిన రిజిస్ట్రేషన్ లు చేయాలని ఎంపీడీవో బి కృష్ణ మోహన్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు, వి ఆర్ ఓ లు, డిజిటల్ అసిస్టెంట్స్ లతో శుక్రవారం మండలపరిషత్ కార్యాలయంలో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అల్లవరం 2 సచివాలయంలో ఈ ప్రక్రియను ఎంపీడీవో స్వయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతోపాటు సబ్ రిజస్ట్రార్ ఆర్.ఎస్.రాణి, కార్యదర్శి రాజ్ మోహన్, డిజిటల్ అసిస్టెంట్స్, వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.



# 4న కాకినాడ అంబేడ్కర్ భవన్ లో అవగాహన సదస్సు

## -గ్రూప్స్,డివైఈఓ అభ్యర్థులకు యుటిఎఫ్ పిలుపు

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

జిల్లా కేంద్రమైన కాకినాడ అంబేడ్కర్ భవన్ లో ఈ నెల4 వతేదీ ఆదివారం సాయంత్రం4 గంటల నుండి 7 గంటల వరకు గ్రూప్స్, డివైఈఓ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు నిర్వహిస్తున్న ఉచిత అవగాహన సదస్సు జయప్రదం చేయాలని యుటిఎఫ్ గండేపల్లి మండల శాఖ తెలిపింది.ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు ఎమ్.సుభాష్, ప్రధాన కార్యదర్శి డి.రాజబాబు లు మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్ నిపుణులు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు సారధ్యంలో ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు (ఐవి) ఆధ్వర్యంలో యుటిఎఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రూప్స్, డివైఈఓ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ అభ్యర్థులు అంబేడ్కర్ భవన్ కి రావాలన్నారు. సదస్సు అనంతరం భారత సమాజం, ఆంధ్రుల చరిత్ర, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ సబ్జెక్టులకు సంబంధించిన మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తామన్నారు. కావున గ్రూప్స్, డివైఈఓ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# బడదనాంపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త.**

అల్లూరిజిల్లా రాజవొమ్మంగి మండలం, బడదనాంపల్లిలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని రాజవొమ్మంగి పి.హెచ్.సి డా. నాగార్జున ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిర లక్ష్యాలను ఎంపీడీవో విజయరంగారావు వివరించారు. 162 మంది రోగులకు డా.నాగార్జున, జడ్డంగి పి.హెచ్.సి డా.నాగార్జున, అడ్డతీగల డా. అనిల్ సంయుక్తంగా 162 మందికి వైద్య పరీక్షలను చేసి మందులను ఇచ్చారు. దోమతెరలను ప్రతి ఒక్కరూ వినియోగించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్ అవగాహన కల్పించారు. కంటి వైద్య నిపుణులు నానాజీ కంటి పరీక్షలను చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయరంగారావు, డా. నాగార్జున, డా. అనిల్, డా. నాగార్జున, సెక్రటరీ కోటేశ్వరరావు, హెచ్.వి రమాబాయి, ఎల్.టి. సి.హెచ్ వెంకటలక్ష్మి, ఏ. శివకుమార్, ఏ.హెచ్.ఏ ఏసుబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ డి.కుశరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ అమరేష్, ఏఎన్ఎమ్ లు కే.బాలమ్మ, మల్లీశ్వరి, ఎమ్.ఎల్.హెచ్.సి సంపత్ కుమార్, 104 డిఈఓ ఎం. శ్రీనివాస్, ఫార్మసిస్ట్ అప్పలరాజు, పైలెట్ శివకనకరాజు, హెల్త్ అసిస్టెంట్ నానిబాబు పాల్గొన్నారు.




# సామూహిక ఎలుకల నివారణతో సత్ఫలితాలు

## -మండల వ్యవసాయాధికారి సద్గురు మూర్తి

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలంలోని దాళ్వా వరి సాగు గ్రామాల్లో శుక్రవారం నాడు సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్ద ఎలుకలు మందు కలిపిన నూకలు పొట్లాల్ని పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సద్గురుమూర్తి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పండించిన ధాన్యంలో 15- 25 శాతం పొలాల్లో మరియు నిల్వ సమయంలో ఎలుకలు ద్వారా నష్టం వాటిల్లుతుందని దీని నివారణ కేవలం సామూహికంగా రైతులు ఒకే రోజు చేపట్టడం ద్వారా సత్ఫలితాలు పొందుతారని తెలిపారు.ఈ మందుకు రంగు, రుచి, వాసన లేనందున ఎలుకలు సులభంగా తిని వారం రోజులు తర్వాత గుంపుకు దూరంగా చనిపోవడం వల్ల త్వరగా ఎలుకలు నివారణ సాధ్యపడుతుంది అని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# తహసిల్దారుగా విమల కుమారి..

**అంబాజీపేట,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త..**



అంబాజీపేట తహసీల్దారుగా జె. విమల కుమారి శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. సాధారణ ఎన్నికల బదిలీలో భాగంగా కృష్ణాజిల్లా నాగాయలంక నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన టి. మంగతాయారు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందడంతో డిప్యూటీ తహసిల్దార్ పద్మ ఇన్చార్జి తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్నారు.విమల కుమారి మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు మండల ప్రజల సహాయ, సహకారాలు తీసుకుంటూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన విమల కుమారిని డిప్యూటీ తాసిల్దార్ పద్మ, ఆర్ఐ ఇబ్రహీం విఆర్వోలు, వీ ఎ వో లు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు.

# ఆదిత్య కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ సదస్సు

**గండేపల్లి ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో మొదటి రోజు అంతర్జాతీయ సదస్సు విజయవంతంగా పూర్తయింది. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జ్యోతిప్రజ్వలన తో ప్రారంభమైన మొదటి రోజు కార్యక్ర క్రమంలో జె. యన్. టీ. యు కాకినాడ సి.ఎస్.ఇ విభాగం లో ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డా. యం. హెచ్. యం. కృష్ణ ప్రసాద్ ముఖ్య ఉపన్యాసకులు గా వ్యవహరించి మల్టీ మోడల్ డేటా ఎనాలసిస్ అనే అంశం పై విశ్లేషణాత్మక ఉపన్యాసం చేశారు.ఎన్.ఐ. టీ పుదుచ్చే రి లో సి.ఎస్.ఇ విభాగం లో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న బి. సురేంద్రన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే అంశం పై వివరణాత్మకమైన విశ్లేషణ ఇచ్చారు.వివిధ పరిశోధనలకు చెందిన రీసెర్చ్ పేపర్స్ ఈ సదస్సులో ప్రదర్శించబడ్డాయి మొదటి రోజు ముగింపు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. యం. శ్రీనివాస రెడ్డి,ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డోలా సంజయ్,ఆదిత్య కాలేజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్, డీన్ అకడమిక్ డా.ఎస్. రమాశ్రీ, డీన్. ఆర్.%డ% డి. డా. కె.వి.రామచంద్రమూర్తి , విభాగాధిపతి డా. ఏ. వానతి కోఆర్డినేటర్ డా. వి. రవి కిషోర్ సీ.ఎస్.ఇ డిపార్ట్మెంట్ కు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.



# అధికారమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

## టిడిపి ఇన్చార్జ్ సత్యప్రభ

## పార్టీలో చేరిన సొసైటీ అధ్యక్షులు

## పార్టీని మరింత బలోపేతం చేయాలి

**శంఖవరం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని లింగం పర్తి గ్రామ సొసైటీ అధ్యక్షులు చిక్కాల లక్ష్మణ రావు, ఏలేశ్వరం వైస్ ఎంపీపీ చిక్కాల రాజ్య లక్ష్మి దేవి వైస్సార్సీపీ కి రాజీనామా చేసి, టీడీపీ లో చేరారు... నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా వీరికి పార్టీ పార్టీ లోకి ఆహ్వానించారు....వీరితో పాటు గ్రామానికి చెందిన 50 వైస్సార్సీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇరువురికి సత్య ప్రభ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు నెలల్లో రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందని తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఆవిర్భవిస్తుంది అన్నారు. చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయిన తర్వాత అందరి సంక్షేమానికి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారన్నారు కొత్త పథకాలు వల్ల ప్రతి పేదవాడి ఆదాయం రెట్టింపు చేస్తారని తద్వారా పేదలు ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేస్తారన్నారు. యనమల కృష్ణుడు మాట్లాడుతూ. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం జనసేన పార్టీలను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీసాల రాజు అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు



# ముద్దాయికి సంవత్సరం జైలు శిక్ష

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**

ఆలయంలో చోరీకి పాల్పడిన ముద్దాయికి పిఠాపురం కోర్టు న్యాయమూర్తి ఎం. సుధారాణి ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. మండలంలోని శ్రీరాంపురం దుర్గా దేవి అమ్మవారి ఆలయంలో 23మార్చి 2023లో ఆభరణాల దొంగతనం కేసులో ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన ద్వారం రవి ప్రసాద్ ను అప్పటి అప్పటి ఎస్సై రామలింగేశ్వర్రావు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఏపీపీ ఏ. ఎల్. ఎన్ రోజా కేసు వాదించగా ముద్దాయికి ఒక సంవత్సరం జైలు శిక్ష పడినట్లు ఎస్సై స్వామి నాయుడు తెలిపారు.

# ఉదయ కృష్ణ మృతి తీరని లోటు..

**అంబాజీపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త..**



ఎమ్మార్పీఎస్ మండల నాయకుడు తొత్తరమూడి ఉదయ్ కృష్ణ అకాల మృతి తీరనిలోటని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. ఉదయ్ కృష్ణ గురువారం అర్ధరాత్రి దాటిన సమయంలో అకాలంగా మృతి చెందారు. అంబాజీపేటలో ఉదయ్ కృష్ణ (39) మృతదేహం వద్ద శుక్రవారం నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు.మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి హృదయకృష్ణ అందించిన సేవలు ఎనలేనివని ఇజ్రాయిల్ చెప్పారు. హృదయ కృష్ణ మృతి పట్ల ఉందుర్తి ఆనందబాబు, కొల్లి సూర్యారావు, ఉందుర్తి నాగబాబు,తెన్నేటి కిషోర్, నేదునూరి వీర్రాజు, యార్లగడ్డ సత్తిబాబు, పెదపూడి శ్రీనివాస్, మంద రాజేష్ తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు. హృదయకృష్ణ అకాల మృతి జనసేన పార్టీకి తీరని లోటు.. ఎమ్మార్పీఎస్ నాయకుడు, జనసేన పార్టీ మండల శాఖ ప్రధాన కార్యదర్శి తొత్తరమూడి హృదయ కృష్ణ అకాల మృతి పార్టీకి తీరని లోటని ఉమ్మడి తూర్పు జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు అన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. జనసేన, టిడిపి నాయకులతోపాటు స్థానికులు హృదయ కృష్ణ మృతదేహానికి నివాళులర్పించారు.

# అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాకతాన్

## -ఐఎస్.టిఎస్ ఛైర్మన్ ఉపేంద్ర రెడ్డి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):**



అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హాకతాన్ నిర్వహించడం జరిగిందని ఐఎస్.టిఎస్ ఛైర్మన్ ఉపేంద్ర రెడ్డి తెలిపారు.స్థానిక ఐఎస్.టిఎస్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజీ ఛైర్మన్ కే. ఉపేందర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా సిఎస్ఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో 5 రోజుల బూట్ క్యాంపు మరియు 24 గంటల హాకతాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మొదటి రోజు నుండి బ్రెయినో విజన్ కంపెనీ తో ఐఎస్.టిఎస్ తో ఎంఓయు లో భాగం గా ఆధునిక టెక్నాలజీ ఐన డేటా సైన్స్ లో టూల్స్ ఆధారంగా పైథాన్ ప్రోగ్రామింగ్ ద్వారా వర్క్ షాప్ నిర్వహించి హాకతాన్ లైవ్ ప్రాజెక్ట్స్ ని అభివృద్ధి చేశారు.మరిన్ని ప్రాజెక్ట్స్ ని ప్రోత్సహించడానికి విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. ఛైర్మన్ కె.ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ టెక్నాలజీ కి కావాల్సిన అన్ని టెక్నికల్ వర్క్ షాప్స్, కోడింగ్ కి కావాల్సిన అన్ని సదుపాయాలను కాలేజీ సమకూరుస్తుంది అని చెప్పారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజా శ్రీ ,వైస్ ప్రిన్సిపాల్ సూరి బాబు,అనిల్ ,చిన్న,ఏఓ ఇక్బాల్, విద్యార్థిని లు పాల్గొన్నారు.




# కొత్తపల్లి తహశీల్దారుగా రాజ్ కుమార్

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**



కొత్తపల్లి మండల తహశీల్దారుగా కే. రాజ్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు జిల్లా మండవల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు! ఇప్పటి వరకూ ఇక్కడ పనిచేసిన జీవిఎస్ ప్రసాద్ బదిలీ పై పోలవరం వెళ్ళారు.

# ఇళ్ళ స్థలాలు ఇంకెప్పుడు అప్పగిస్తారు?

## - కొత్తపేట మండల పరిషత్ సమావేశంలో వాడపాలెం సర్పంచ్ బాబు

**కొత్తపేట, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

కొత్తపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ మార్గన గంగాధరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను వివరించారు. అనంతరం గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడిపై మందపల్లి ఎంపీటీసీ సిద్దంశెట్టి సత్యనారాయణ ప్రశ్నించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని సంబంధిత అధికారులు సమాధానమిచ్చారు. వాడపాలెం సర్పంచ్ త్సామా బాబు మాట్లాడుతూ పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీకీ సంబంధించి గ్రామ సభలు నిర్వహించకుండా లబ్ధిదారులను ఎలా ఎంపిక చేసారని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వంలో గ్రామ సభలు లేవని ఎంపీపీ గంగాధరరావు సమాధానమిచ్చారు. చాలా గ్రామాల్లో లబ్ధిదారులకు పట్టాలు ఇచ్చారని, కానీ స్థలాలు అప్పగించలేదని ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇంకెప్పుడు స్థలాలు అప్పగిస్తారని నిలదీసార. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ వచ్చేది కూడా జగన్ ప్రభుత్వమే అని అందరికీ స్థలాలు అప్పగిస్తామని చెప్పారు. అలాగే పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, ఎంపీడీవో కందుల వాణి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.




# రాజమండ్రి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి

## - అభినందనలు తెలిపిన ఎంపీ భరత్, రుడా ఛైర్మన్ రౌతు తదితరులు..

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త**



రాజమండ్రి పార్లమెంటు స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాసరావును ఆ పార్టీ అధిష్టానం శుక్రవారం రాత్రి ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడగానే నగరంలో ఆ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలోను, తిలక్ రోడ్డులో గల ఆ పార్టీ అర్బన్ నియోజకవర్గ కార్యాలయంలో వైసీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి ఎంపీ భరత్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. డాక్టర్ గూడూరికి పుష్పగుచ్ఛం అందజేసి ఎంపీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు డాక్టర్ గూడూరిని పూలదండలతో ముంచెత్తి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్ సమస్యలను తెలుసుకుంటున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ

### సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**రామాయంపేట మున్సిపాలిటీ (తూప్రాన్), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా తూప్రాన్ రెసిడెన్సియల్ స్కూల్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ ఉన్న సమస్యలపై స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. 640 మంది విద్యార్థులు చదువుతున్న రెసిడెన్సియల్ పాఠశాల ఆవరణ శుభ్రంగా లేకపోవడం, విద్యార్థుల హాస్టల్ వసతి, క్లాస్‌రూం గదులు ఒకే రూంలో ఉండడంతో అధికారులను పిలిపించి మాట్లాడారు. అంతే కాకుండా అప్పటికప్పుడు ఆర్డీవో జయ చంద్రశేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఖాజా మొయినుద్దిన్, తహశీల్దార్ విజయలక్ష్మిని పిలిపించి స్కూల్ సమస్యలపై ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు మంత్రి దృష్టికి తేగా వెంటనే స్కూల్‌లో వాటర్‌ప్లాంట్ మరమత్తుల కోసం స్వయంగా 50 వేల రూపాయలను పాఠశాల సిబ్బందికి అందించారు. స్కూల్‌కు ప్రహారిగోడ లేకపోవడంతో కుక్కలు వస్తున్నాయని సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. కాగా విద్యార్థులు కొంతమంది చెట్లకింద చదువుతుండడంపై ఆరాతీసిన మంత్రి పొన్నం వెంటనే అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశంతోపాటు రెసిడెన్సియల్ స్కూల్స్ కమీషనర్ రమణబాబు, మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాలతో ఫోన్‌లో మాట్లాడారు. స్కూల్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు బెడ్స్ ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఆర్డీవోను ఆదేశించారు. తాగునీటి సౌకర్యంతోపాటు వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణంపై మున్సిపల్ కమీషనర్ దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. స్కూల్‌లో ప్రతి తరగతి గది తిరుగుతూ విద్యార్థులతో ముచ్చటించారు. 10వ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్నందున చక్కగా చదువుకొని మంచి ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల సిబ్బంది సైతం విద్యార్థుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం చేశారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ అదనపు తరగతులు, హాస్టల్‌కి కుక్కలు రావడం, బెడ్స్ డర్మిటరీ లేకపోవడం, డ్రింకింగ్ వాటర్ సమస్య, కాంపౌండ్ కూలిపోయిన సమస్యలు ఉన్నాయన్నారు.

## బల్దియా సర్వసభ్య సమావేశం పెట్టాలని ఆదేశించండి

### హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్‌ఎంసి) సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మల్కాజిగిరి బిజెపి కార్పోరేటర్ శ్రవణ్ ఊరపల్లి ఈ పిటిషన్ దాఖలు చేశారు. కౌన్సిల్ ఏర్పాటై మూడు సంవత్సరాలు కావస్తోందని, చట్ట ప్రకారం మూడు నెలలకు ఒక సారి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా 6 నెలలకు ఒకసారి కూడా నిర్వహించడం లేదని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఇప్పటి వరకు 7 సార్లు మాత్రమే పాలక మండలి సమావేశాలు జరిగాయని, అవి కూడా నామమాత్రంగా జరిగాయని, ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అధికార పక్షం అడ్డుకుందని నివేదించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేదని విన్నవించారు. నిబంధనల మేరకు సమావేశాలు నిర్వహించాలని మేయర్, కమీషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేదని శ్రవణ్ నివేదించారు. సమావేశాలు క్రమబద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు.

## యువతను మళ్లీ మోసం చేసిన మోడీ సర్కారు

### భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం యువతను మరోసారి మోసం చేసిందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్‌ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మండిపడింది. ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం ప్రవేశ పెట్టిన మధ్యంతర బడ్జెట్ లక్షలాది భారతీయ యువకులను మోసం చేసేవిధంగా ఉందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు విమర్శించారు. ఆర్థిక మంత్రి ప్రసంగం పొడవునా ఉద్యోగాల సృష్టి అనే పదం పదే పదే ప్రస్తావించినా, వాస్తవంగా ఎన్ని ఉద్యోగ అవకాశాలు కల్పించారో అస్పష్టంగానే ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీతో నిండిపోయాయని, మంత్రి వాగ్ధానాలు కేవలం ఎన్నికల ముందు వాక్చాతుర్యంలా కనిపిస్తున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం గతంలో ఇలాంటి నెరవేర్చని వాగ్ధానాలను ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించకుండా మోసిం చేసిందని గుర్తు చేశారు. అదేవిధంగా 2023 గ్లోబల్ హంటర్ ఇండెక్స్ 125 దేశాల్లో భారతదేశానికి 111వ ర్యాంక్ ఇచ్చిందని.. ఇది దేశానికి తీవ్రమైన ఆకలి తీవ్రతను సూచిస్తుందన్నారు. గత సంవత్సరం ర్యాంక్ 107 నుంచి ఇంకా పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక శాఖ మంత్రి తన ప్రసంగంలో ఆహారం గురించి ఆందోళనలు తొలగిపోయాయని పేర్కొనడం సరైంది కాదన్నారు. బడ్జెట్ మొత్తం వాస్తవానికి దూరంగా ఉందని అన్నారు. యువతను ప్రజలను విస్మరించిన మోడీ ప్రభుత్వం బడ్జెట్‌ను నిరసిస్తూ నేడు(శనివారం) రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయనున్నట్లు వారు తెలిపారు.

## రేపు జరిగే పాలస్తీనా సంఘీభావసభకు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### పాలస్తీనా రాయబారి అద్నాన్ మహమ్మద్ జబెర్ అబోల్ హాయిజా

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఈ నెల 4న హైదరాబాద్‌లో నిర్వ హిస్తున్న పాలస్తీనా సంఘీభావ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హాజరుకానున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 6 గంటలకు జరిగే సభకు సీఎంని ఆహ్వానించగా అందుకు సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా పాల్గొంటారని వెల్లడించారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ మారణ హోమం సాగిస్తున్నదని.. ఈ నేపథ్యంలో పాలస్తీనా పౌరులకు ప్రపంచమంతా అండగా ఉన్నదని తెలిపారు. ఈ సభకు పాలస్తీనా రాయ

## జిఒ నం. 55 రద్దు కోరుతూ వ్యవసాయ వర్సిటీలో విద్యార్థుల నిరసన

**హైదరాబాద్ (మైలార్‌దేవ్‌పల్లి), ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వ విద్యాలయంలో శు క్రవారం విద్యార్దులు నిరసన చేపట్టారు. హైకోర్టు భవన నిరా ్మణానికి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 55ను రద్దు చేయాలని గత 25 రోజులుగా విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్దులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్దులు శు క్రవారం వ్యవసాయ విశ్వ విద్యాలయం బంద్‌కు పిలుపు నిచ్చారు. రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్దులు పరీక్షలు రాస్తుండగా ఆంధోళన కారులు వెళ్లి అడ్డుకున్నారు. ఉద్యోగులు విధులకు హాజరు కాకుండ గేట్లను మూసివేశారు. విద్యార్దులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం విద్యార్దులు మాట్లాడుతూ జీవో నెంబరు 55ను రద్దు చేయాలని గత ఇరవై ఐదు రోజుల నుంచి నిరసన వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించటం లేదని తెలిపారు. ఇక్కడకాకుండ వేరే ప్రాంతంలో హైకోర్టు భవనాన్ని నిర్మించాలని విద్యార్దులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్దులు నిర్వహించిన ర్యాలీలో రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

### డిజిపి రవి గుప్తా

**హైదరాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతున్న సైబర్ నేరాల విషయంలో అందరు నిరంతరం అప్రమత్తంగా వుండాలని డిజిపి రవి గుప్తా అన్నారు. ఇందులో ఎవరికీ మినహాయింపు లేదని, తమ వరకు రాదులే అనుకోవడం సరికాదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సైబర్ నేరాల నివారణ అనే అంశంపై విస్తృతస్థాయి వర్క్‌షాప్ జరిగింది. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ గల ఆడిటోరియంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌కు డిజిపి రవి గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు అనేది ఏ ఒక్క రంగానికో పరిమితం కాలేదని, అన్ని రంగాలకు వ్యాపించిందని అన్నారు. సైబర్ నేరగాళ్లు బరితెగించిన తీరు ఆందోళనకరంగా వున్న తరుణంలో ఏమాత్రం అజాగ్రత్త పనికిరాదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్ల దాడికి అన్ని రంగాల వారు బాధితులుగా వున్నారని, తమ వరకు వచ్చినపుడు చూద్దాంలే...అనే ధీమా ఎంతమాత్రం సరికాదని ఆయన తెలిపారు. బహుమతులు, లాటరీలు, వీడియోలకు లైక్‌లు చెప్పమనడం, ఆఖరుకు కరెంటు బిల్లు కట్టలేదని, మున్సిపల్ టాక్స్ కట్టలేదని వెంటనే చెల్లించి ఓటిపి చెప్పాలని లేకుంటే విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, తీవ్ర చర్యలుంటాయని హెచ్చరికలు చేస్తూ సైబర్ నేరగాళ్లు దోచుకుంటున్న తీరుపై నిరంతరం అప్రమత్తంగా వుండాల్సిన అవసరం వు ందని ఆయన అన్నారు. ఇలా అనేక రూపాల్లో సైబర్ నేరగాళ్లు అన్ని వర్గాల వారిని దోపిడి చేస్తున్నారని డిజిపి తెలిపారు. ఈ తరహా నేరాల నివారణకు గుర్తు తెలియ ని వ్యక్తులు చేసే ఫోన్లకు స్పందించకూడదని,
అపరిచితులు ఫోన్‌చేసి మేము ప్రభుత్వ విభాగాలకు చెందిన వారిమని, ఏదైనా విషయంలో ఓటిపి చెప్పాలని అడిగితే చెప ్పకూడదని డిజిపి వెల్లడించారు. బ్యాంకుల ఖాతాల వివరాలు ఎవరికీ చెప్పకూడదని రవి గుప్తా తెలిపారు. సైబర్ నేరాల నివారణకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూ రో చేస్తున్న కృషిని డిజిపి కొనియాడారు. ఈ విభాగం దేశంలోనే అత్యుత్తమ విభాగమని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పటిష్టమైన వ్యవస్థ లేదని ఆయన అన్నా రు.

## శింగనమల నియోజకవర్గంలోని వైస్సార్సీలో భగ్గుమన్న విభేదాలు

### సమన్వయకర్తను మార్చాలని అనమ్మతినేతలు పట్టు

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో త్వరలో జరగబోతున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ జొన్నలగడ్డ పద్మావతికి అదిష్టానం నిరాకరించడంతో కొత్తవారికి అందులో మాదిగ సామాజిక వర్గానికి చెందినవారికి ఇవ్వాలని అదిష్టానం భావిస్తున్న తరణంలో ఆలూరు సాంబశివారెడ్డి నియోజకవర్గంలోని వైసీపీ నాయకులను సంప్రదించకుండా వారితో అభ్యర్థి గురించి మాట్లాడకుండా ఏకపక్ష నిర్ణయంతో సాంబశివారెడ్డి నేతృత్వలో వైసీపీ సమన్వయకర్తగ ఎం.వీరాంజనేయులను అదిష్టానం ప్రకటించేవిదంగా చేశారని. అప్పటినుండి ఇప్పటివరకు నియోజకవర్గంలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం, నార్పల, పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని వైసీపీ నేతల్లో భగ్గుమన్న వర్గవిబేదాలతో ఉన్నారు. వైసీపీ అసమ్మతినేతలందరు శుక్రవారం అనంతపురంలో సమావేశం ఏర్పాటుచేసుకొన్నారు. ఈ కార్యక్రమానికి వైసీపీనేతలు మండలంలో పట్టున్న నాయకుల్లో నార్పల సత్యనారాయణరెడ్డి, బుక్కరాయసముద్రం రాజశేఖర్‌రెడ్డి, సింగిల్ విండో మాజి అధ్యక్షులు నాగలింగారెడ్డి, గువ్వల పెద్దవెంకటరెడ్డి, జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు రామక్రిష్ణ, బోనా నాగలింగారెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, మాజిఎమ్మెల్యే యామినీబాల, వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రదానకార్యదర్శి చామలూరు రాజగోపాల్, మిద్దెకుళ్ళాయప్ప, శింగనమల వంశీగోకులరెడ్డి, మాజిజడ్పిటీసీ రామక్రిష్ణ, గాండ్లకార్పరేషన్ డైరెక్టర్ నరసయ్య, మండల కన్వీనర్ నగేష్, పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ శింగనమల నియోజకవర్గం 1978 సంవత్సరంలో ఎస్సీ రిజర్వ్వేషన్ ప్రకటించారు. శింగనమల నియోజకవర్గం సెంటిమెంట్ శింగనమల నియోజకవర్గంలో ఏ పార్టీ అభ్యర్థి గెలుపొందుతారో ఆ పార్టీ ప్రభుత్వంను ఏర్పాటు చేయడం అప్పటి నుండి ఇప్పటివరకు ఆనవాతిగా వస్తానేవుంది. మానాయకుడు జగన్మోహన్‌రెడ్డి ని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవడం మా అందరి భాద్యత. ప్రస్తుతం ఈ తరుణంలో వైసీపీ నియోజకవర్గంలో పట్టుకోల్పోతుందని భావించి సమన్వయకర్తను మార్చాలంటు ముఖ్యమంత్రి దృష్థికి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రరెడ్డి దృష్థికి తీసుపోతాం, అభ్యర్థిని మర్చకపోతే జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున ఆందోళచేపడుతామన్నారు. మాకు అదిష్టానం మీద నమ్మకం ఉందని భావిస్తున్నాం.
నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తల మనోభావాలను తెలుసుకోకుండ ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు తీసుకున్న నిర్ణయంతో ఇబ్బందులు పడుతున్నారు. 2019లో జొన్నలగడ్డ పద్మావతి కి 47వేల మెజారిటీతో గెలిపించుకున్నాం. అభ్యర్థిని మారిస్తే అంతకన్న ఎక్కువ మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ దాసరి సునీత, నార్పల జడ్పిటీసీ నాగరత్నమ్మ, దొంగల పెద్దిరెడ్డి, బుల్లే నారాయణస్వామి, తోపాటు నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైయిన నాయకులు కార్యకర్తలు

## కంచికామకోటి పీఠాధిపతుల అనుబుతోమఠం శివాలయ జీర్ణోద్ధరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ప్రాచీన మఠం శివాలయ జీర్ణోద్ధరణ పనులను కంచికామకోటి పీఠాధిపతుల అనుజ్ఞతో చేపట్టాలని డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్షి ్మ సూచించారు. జగ్గయ్యపేట పాలేటి ఒడ్డునగల శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి శివ పంచాయతన క్షేత్రం (మఠం శివాలయం) జీర్ణోద్ధరణకు సంకల్పించిన కమిటి సభ్యులు, దేవస్థాన భక్తబృందం సభ్యులు, హిందూ ధార్మిక సంస్థల సభ్యులు శుక్రవారంజగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్‌లో వెంకటరమణను కలుసుకని శివాలయ జీర్ణోద్ధరణ పనుల నిర్వహణ గురించి, ఇప్పటి వరకు జరిగిన పురోగతి గురించి వివరించారు. ఈక్షేత్రం ఎంతో విశిష్టమైనదని, ఆలయ పనుల గురించి కంచికామకోటి పీఠాధిపతులకు తెలియజేసి వారి అనుజ్ఞతో ముందుగు సాగటం అందరికీ శ్రేయస్కరంగా ఉంటుందని వెంకటరమణ సూచించారు. భక్తులు, ప్రజలందరి యోగక్షేమాలను పరిగణలోకి తీసుకుని ఏరీతిలో చేయ సంకల్పించారు, ఏవిధంగా చెయ్యాలి అనే విషయాలపై కంచి స్వామివారికి విన్నవించి వారి అనుజ్ఞ ప్రకారం ముందుకు సాగాలని భక్తబృంద సభ్యులకు వెంకటరమణ సూచించారు. అనంతరం తీర్థప్రసాదగోష్టి నిర్వహించారు.



ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులను కలుసుకున్న జగ్గయ్యపేట మఠం శివాలయ జీర్ణోద్ధరణ కమిటి సభ్యులు, పట్టణ ప్రముఖులు.

## వంద రోజుల్లో హామీలు నెరవేర్చకుంటే పోరాటం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వంద రోజుల్లో నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బీఆర్‌ఎస్ పోరాటం చేస్తుందని సిరిసిల్ల ఎమ్మెల్యే-బీఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని సీబీఎస్ కన్వెన్షన్‌హాలులో శుక్రవార ం మేడ్చల్ నియోజకవర్గం ఉమ్మడి ఘట్‌కేసర్ మండలం బీఆర్‌ఎస్ పార్టీ విజయోత్సవ సభ నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హజరై ప్రసంగించారు. రేవంత్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కృష్ణానది జలాల వాటాలను తేల్చడంలో పది సంవత్సరాలుగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పార్లమెంట్‌లో ప్రశ్నించడం లేదని బీఆర్‌ఎస్ ఎంపీలు గెలిస్తే కృష్ణాజలాల వాటాపై నిలదీస్తారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కేఆర్‌ఎంబి విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ వైఖరి వల్ల ఇండియా కూటమి నుంచి నితిష్‌కుమార్, కేజ్రీవాల్, సీపీఎం,

# విద్య, వైద్యంపై సర్కారు ప్రత్యేక దృష్టి

### వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ



ధర్మపురిలోని బ్రామ్మణ సంఘం భవనంలో శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి దృశ్యం

**ధర్మపురి,ప్రభాతవార్త :** సామాన్య ప్రజలు తమకు మెరుగైన విద్య,వైద్యం లభించాలని కోరుకుంటారని వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్య,వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుందని వైద్య ఆరోగ్య శాఖ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో కలిసిశుక్రవారం దర్శించుకున్నారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో నిర్వహించిన హోమం, స్వామి వారి కళ్యాణ కార్యక్రమంలో ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని, లక్ష్మినరసింహస్వామి తమ ఇంటి దైవమని, స్వామివారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ధర్మపురిలో వైద్య సేవలు ఏర్పాటు కోసం ప్రభుత్వం విప్, స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ తమ దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. పేద సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఒక ప్రణాళిక ద్వారా ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. సిఎస్‌ఆర్ నిదులు విద్య, వైద్యానికి అందాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లో సిబ్బంది విషయంలో సరైన క్యాడర్‌తో పాటు అవసరమైన పరికరాలు ఉన్నప్పుడే మెరుగైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించే విషయంలో తగిన చర్యలు తీసుకోలేదని, కేవలం భవనాలు నిర్మిస్తే వైద్య సేవలు అందించినట్లు కాదని అన్నారు. బారాస ప్రభుత్వం పదేళ్ల పాలించి నియంతృత్వ పోకడతో వ్యవహరించిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 60 రోజులు పూర్తి కాకముందే తమ ప్రభుత్వాన్ని భరోసా నాయకులు విమర్శించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.
ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందించినప్పటికీ నియంతృత్వ ధోరణిని తెలంగాణ ప్రజలు ఆమోదించరని, పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలు నిర్భందంలో ఉన్నారని, నియంతృత్వ పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పిస్వేచ్ఛ ప్రపంచంలోకి వచ్చారని అన్నారు.
అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం స్పష్టంగా ఉందని, ఎవరికీ చెందాల్సి న హక్కులు వారికి చెందినప్పుడే న్యాయం జరుగుతుందని అన్నారు. ధర్మపురిలో వైద్య పరంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ధర్మపురి పుణ్యక్షేత్రమని పుణ్యక్షేత్రంలో ధర్మపురితోపాటు చుట్టుప్రక్కన ఉన్న మండలాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. ఈ

## నారాయణఖేడ్ అవిశ్వాస తీర్మానంలో నెగ్గిన కాంగ్రెస్ సభ్యులు

**నారాయణఖేడ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కైవసం చేసుకున్నారు. గతంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన సభ్యులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా పని చేశారు. నారాయణఖేడ్ పట్టణ మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల కొరకు బిఆర్‌ఎస్ పార్టీపై కాంగ్రెస్ కౌన్సిలర్లు శుక్రవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు గెలుపొందారు. సంగారెడ్డి జిల్లా కలెక్టరు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిశ్వాస తీర్మాన సమావేశం నిర్వహించారు. కలెక్టరు ఆదేశాను సారం ప్రిసెడింగ్ అధికారి నారాయణఖేడ్ ఆర్డీఓ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలో 15 మంది కౌన్సిలర్లు, ముగ్గురు ఎక్స్ అపిసియో సభ్యులుగా ఉన్నారు. కోరానికి 12 మంది సభ్యులు హాజరైతే కోరం ఉన్నట్లు లెక్క. కోరానికి అవసరమైన సభ్యులు 13 మంది సభ్యులు హాజరయ్యారు.
మొత్తం కోరానికి 13 మంది కాంగ్రెస్ సభ్యులు చేతులు ఎత్తడంతో కాంగ్రెస్ సభ్యులు తీర్మానంలో నెగ్గినట్లు ప్రిసిడింగ్ అధికారి ఆర్డీఓ వెంకటేష్ ప్రకటించారు. మొత్తం మీద నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ పదవులు కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టరు పట్లోళ్ల సంజీవరెడ్డి, కౌన్సిలర్ 1వ వార్డు పుటాల కవిత, దారం శంకర్‌సేట్ మూడవ వార్డు, నాల్గవ వార్డు కర్ర రాజేష్, ఆరవ వార్డు ఆనంద్ స్వరూప్‌శెట్కార్, ఏడవ వార్డు సంధ్యరాణి, 8వ వార్డు నర్సింలు, తొమ్మిదవ వార్డు సవిత, పదవ వార్డు పర్వీనా బేగం, 11వ వార్డు లక్ష్మిదేవి, 12వ వార్డు మాజీద్, 13వ వార్డు వివేకానంద, అధికారులు



ఛైర్‌పర్సన్ అవిశ్వాస తీర్మాన సమావేశంలో గెలుపొందిన కాంగ్రెస్ సభ్యులు

# రసాయనాలున్నాయేమో !

**ముఖాన్ని శుభ్రపరిచే క్లెన్సర్స్, లిక్విడ్ సోప్స్ సహా మాయిశ్చరైజర్లు పలురకాల సౌందర్యోత్పత్తుల్లో రసాయనాల వినియోగమెక్కువ ఉంటుంది. ఈ ఉత్పత్తులను కొనేటప్పుడు రసాయనాల శాతాన్ని గుర్తించడం మంచిదంటున్నారు నిపుణులు.**

లేదంటే చర్మసంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. సౌందర్య, చర్మ సంరక్షణ ఉత్పత్తులు ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి పారాబెన్స్ వినియోగిస్తారు. ఇవి హార్మోన్ల పని తీరును భంగపరిచి పలురకాల అనారోగ్యాలను తెచ్చిపెడతాయి. సింథటిక్ సెంట్స్ లోని రసాయానాలు చర్మంపై ఇరిటేషన్ కలిస్తాయి. ఆ పరిమళాలు వెనుక అలర్జీలు పొంచి ఉంటాయి. అందుకే ఆర్గానిక్ లేదా రసాయనాల శాతం తక్కువగా ఉండే పరిమళం ఎంపిక సరైనది. అలాగే పలురకాల క్రీములు, లిప్‌స్టిక్ ఫ్లేవర్లలో రసాయనాలుంటాయి. వీటి ఎంపిక రసాయనరహితంగా ఉండాలి. కొన్ని ఉత్పత్తులపై ఆ తయారీలో వినియోగించిన పదార్థాలు లేదా రసాయనాల వివరాలు పూర్తిగా ఉండవు. అలాంటి వాటికి దూరంగా ఉండటం మంచిది. ఏదైనా కొత్త ఉత్పత్తిని వినియోగించాలంటే ముందుగా చెవి వెనుక రాసి చెక్ చేసుకోవాలి. ఎలర్జీ కలగడం లేదని తెలిసిన తర్వాతే వాడటం మంచిది.

✦ క్లెన్సర్, షాంపూ, సబ్బుల వంటివాటిలో సోడియం లారిల్ సల్ఫేట్ ఎక్కువగా ఉంటుంది. కొనేముందు దీని వివరాలను పరిశీలించి ఎంచుకోవాలి. లేదంటే చర్మంలోని సహజనూనెలను ఈ రసాయనం దూరం చేస్తుంది. చర్మం పొడారి, ఇరిటేషన్‌కు దారి తీస్తుంది.

✦ సన్ స్క్రీన్, ఫేస్ పౌడర్లకు మృదుత్వాన్ని అందించి, ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు థాలేట్స్ రసాయనాన్ని వినియోగిస్తారు. ఇది ఇన్ఫెక్షన్లకు కారణమవ్వడంతో పాటు హార్మోన్ల పనితీరుపై ప్రతికూల ప్రభావాన్నీ చూపిస్తుంది.

✦. చర్మసంరక్షణ క్రీములూ, మాయిశ్చరైజర్ల తయారీలో ఫార్మాల్డిహైడ్ వినియోగం ఎక్కువ. ఇది మంచి బ్యాక్టీరియాను నియంత్రించి, రాషెస్, అలర్జీలు వచ్చేలా చేస్తుంది.

✦ చర్మసంరక్షణ క్రీములూ, మాయిశ్చరైజర్ల తయారీలో



ఫార్మాల్డిహైడ్ వినియోగం ఎక్కువ. ఇది మంచి బ్యాక్టీరియాను నియంత్రించి, రాషెస్, అలర్జీలు వచ్చేలా చేస్తుంది.

✦ చర్మ సంరక్షణ క్రీముల తయారీలో ఎక్కువగా వాడే మినరల్ నూనెల వల్ల చర్మరంధ్రాలు పూడుకుపోయి మచ్చలు, మొటిమలొస్తాయి. ముఖానికి రాసే క్రీములు, మాయిశ్చరైజర్లలో ఐసోప్రొపైల్ ఆల్కహాల్ వంటివి లేకుండా చూసుకోవాలి. లేదంటే చర్మాన్ని సంరక్షించే పొర దెబ్బతింటుంది. □

# చక్రాల కుర్చీ నుంచి కలెక్టర్ సీట్లోకి..



**కష్టాలు మన ఓర్పును, సహనాన్ని పరీక్షించడానికే వస్తాయేమో అనిపిస్తుంటుంది. మరి, ఇలాంటి అవరోధాల్ని ధైర్యంగా, చాకచక్యంగా ఎదుర్కొన్నప్పుడే జీవితాన్ని గెలవగలం అని తన విజయంతో నిరూపిస్తోంది. రాజస్థాన్‌కు చెందిన ఉమ్ముల్ ఖేర్. తన చదువుకు అడ్డుపడాలనుకున్న ఆర్థిక పరిస్థితుల్ని, లక్ష్యానికి అవరోధంగా మారిన ఆరోగ్య సమస్యల్ని జయించి మరీ తన జీవిత గమ్యాన్ని చేరుకుందామె. చిన్న తనం నుంచి ఐఎఎస్ చదవాలని కలలు కన్న ఉమ్ముల్.. తొలి ప్రయత్నంలోనే తన కలను నెరవేర్చుకోవడం విశేషం. తనకున్న అరుదైన ఆరోగ్య సమస్యను ఎదిరించి ఈ కలెక్టరమ్మ తన జీవితాన్ని గెలిచిన వైనం ఎంతోమంది మహిళలకు స్ఫూర్తిదాయకం!**

ఉమ్ముల్ సొంతూరు రాజస్థాన్.. కానీ ఢిల్లీలోని నిజాముద్దీన్ అనే మురికివాడలో పుట్టి పెరిగిందామె. ఆమె తల్లిదంఽనరదులిద్దరూ వీధి వర్తకులు. ఆమెకు చిన్న వయసు నుంచే ఎముక విరుపు వ్యాధి ఉంది. దాంతో ఆటలాడినా, ఏ మాత్రం బరువులెత్తినా శరీరంలోని ఎముకలు విరుపు వ్యాధి ఉంది. దాంతో ఆటలాడినా, ఏ మాత్రం బరువులెత్తినా శరీరంలోని ఎముకలు విరిగిపోయేవి. దీంతో తీవ్రమైన నొప్పితో విలవిల్లాడిపోయేదామె. ఈ క్రమంలోనే పలుమార్లు ఆమెకు శస్త్రచికిత్సలు కూడా జరిగాయి. వీటి కారణంగా ఒకానొక సమయంలో చక్రాల కుర్చీకే పరిమితమైన ఆమె.. ఆపై నెమ్మదిగా కోలుకుంది.

**చదువుల తల్లి !.....** ఇలా ఉమ్ముల్ అరుదైన ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నప్పటికీ.. చదువంటే ప్రాణం పెట్టేది. అలాగని కార్పొరేట్ స్కూళ్లలో చదివించే ఆర్థిక పరిస్థితి ఆమె తల్లిదండ్రులకు లేదు. దాంతో స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకుందామె. ఆపై తన టీచర్ సహాయంతో 9వ తరగతి కోసం ప్రైవేట్ స్కూల్లో చేరిన ఉమ్ముల్. పదో తరగతి పరీక్షల్లో మంచి మెరిట్ సంపాదించింది. ఓ వైపు పిల్లలకు ట్యూషన్లు చెబుతూనే.. ఆ వచ్చిన డబ్బుతో ఇంటర్మీడియట్ పూర్తిచేసింది. ఉమ్ముల్. ఇంటర్‌లో 91 శాతం మెరిట్ సంపాదించిన ఆమె.. ఢిల్లీ యూనివర్శిటీకి చెందిన గార్గి కాలేజీలో డిగ్రీ పూర్తిచేసింది. ఆపై జెఎన్‌యూలో 'అంతర్జాతీయ వ్యవహారాలు' సబ్జెక్టులో మాస్టర్స్ చేసిన ఆమెకు.. ఇదే విశ్వవిద్యాలయంలో 'జూనియర్ రీసెర్చ్ ఫెలో'గా అవకాశమొచ్చింది. ఇందులో భాగంగా నెలనెలా పాతిక వేల రూపాయలు స్టైపెండ్‌గా అందుకోవడంతో ఆమె ఆర్థిక కష్టాలు కాస్త గట్టెక్కాయి. ఇక 2014లో జపాన్ ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ ట్రెనింగ్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన ఆమె. ఈ ఘనత సాధించిన నాలుగో భారతీయురాలిగా కీర్తి గడించింది. టెనింగ్ పూర్తిచేసుకొని భారత్‌కి తిరిగొచ్చాక. జెఎన్‌యూలో పిహెచ్‌డి కోర్సుకు అప్లై చేసుకుంది ఉమ్ముల్. మరోవైపు యూపిఎస్సీ పరీక్షలకూ సన్నద్ధమవ్వాలనుకుంది.

**తొలి ప్రయత్నంలోనే ! ...**

పట్టుదల, కష్టపడేతత్వం ఉంటే ఎంత కఠినమైన లక్ష్యమైనా సునాయాసంగా చేరుకోవచ్చంటారు. ఇందుకు ఉమ్ముల్‌ని ప్రత్యక్ష ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఓ వైపు పిహెచ్‌డి చేస్తూనే.. మరోవైపు సివిల్స్‌కు ప్రిపరేషన్ ప్రారంభించిన ఆమె. గంటల తరబడి చదువుకు సమయం కేటాయించేది. రోజూ ఆయ సబ్జెక్టుల్లోని ప్రధానాంశాల్ని నోట్ చేసుకుంటూ.. మరుసటి రోజు వాటిని పునశ్చరణ చేసుకుంటూ.. ఇంకొన్ని అంశాల్ని నేర్చుకుంటూ.. ఇలా తన ప్రిపరేషన్ కొనసాగించిందామె. ఈ కృషే 2017లో యూపిఎస్సీ పరీక్షల్లో 420వ ర్యాంకు సాధించేలా చేసింది. ఇలా తొలి ప్రయత్నంలోనే ఐఎఎస్ కావాలన్న తన చిన్ననాటి కలను నెరవేర్చుకుంది కలెక్టరమ్మ. జీవితంలో ఎదగాలంటే చదువే ముఖ్యమనుకున్నా. అదే చదువుతో నా కుటుంబ ఆర్థిక స్థితిని చక్కదిద్దుతూనే ప్రజల జీవితాల్నీ మార్చాలని సంకల్పించుకున్నా.. ఐఎఎస్‌తో నా కల నెరవేరింది. ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు సహజం. వాటినే తలుచుకుంటే అక్కడే ఆగిపోతాం. అదే వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకుంటే మనమేంటో నిరూపించుకోగలుగుతాం. అంటోన్న ఉమ్ముల్.. ప్రస్తుతం 'కేంద్ర ఆర్థిక శాఖ', ఇండియన్ రెవెన్యూ సర్వీస్'లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తోంది. ఉమ్ముల్ స్ఫూర్తిదాయక వక్త కూడా! మహిళలు సంబంధించిన ప్రత్యేక సందర్భాల్లో ఆయా వేదికలపై ప్రసంగిస్తూ ఎంతో మందిలో ప్రేరణ కలిగిస్తోంది. □




# అందమైన దేశీయ కాటన్స్



చలి ప్రభావం తగ్గుతూ ఎండ ప్రతాపం చూపడానికి రెడీ అవుతున్నట్టుగా ఉంది ప్రస్తుత వాతావరణం. మనం కూడా అందుకు రెడీగా ఉండకతప్పదు. ఫాస్ట్ ఫ్యాషన్‌ను వదిలేసి మనవైన దేశీయ కాటన్ దుస్తులతో వార్డ్‌రోబ్‌ను సిద్ధం చేసుకుంటే రాబోయే వేసవి రోజులను ఫ్యాషనబుల్‌గానూ హాయి హాయిగా, కులాసాగానూ గడిపేయచ్చు. మనవైన చేనేతలు కాటన్ అనగానే మనకు ముందుగా ఖాదీ గుర్తుకు వస్తుంది. ఖాదీ చీరలు, షర్ట్‌లే కాదు ఇండో వెస్ట్రన్ స్టైల్స్ కూడా ఇందులో వస్తున్నాయి. దీనితో పాటు నారాయణ్‌పేట్, ఇక్కత్, గద్వాల, వంటి చేనేతలు సంప్రదాయ వేడుకల సందర్భాల్లోనూ ధరించడానికి బాగుంటాయి.









# ములక్కాడల ఆవకూర



ములక్కాడ రుచే సూపర్ ! టొమాటో, వంకాయ, చిక్కుడు.. ఇలా దేనితో కలిపి వండినా అద్భుతమే. పప్పుచారుకి ప్రత్యేకత తెచ్చేస్తుంది. దోసకాయ కూర రుచి పెంచేస్తుంది. ములక్కాడలతో ఆవకూర రుచికరమో. తయారీ అంత సులువు. ఎలా చేయాలంటే.. ములక్కాడలను వేలెడంత ముక్కలుగా కోసి.. నీళ్లలో వేయాలి. బంగాళదుంపలు చెక్కు తీసి అంగుళమంత ముక్కలు కోసుకోవాలి. ఉల్లి, టొమాటో కూడా చిన్న ముక్కలుగా కట్ చేయాలి. కడాయిలో నూనె వేసి.. ఆవాలు, మినపప్పు, జీలకర్ర, వెల్లుల్లి, ఇంగువలు వేయాలి. అవి వేగాక.. ఉల్లి తరుగును దోరగా వేయించాలి. అందులో బంగాళదుంప, టొమాటో, ములక్కాడ ముక్కలు ఉప్పు, పసుపు, ధనియాల పొడి, మిరియాల పొడి, ఆవాల పొడి, అల్లం పచ్చిమిర్చి ముద్ద.. అన్నీ వేసి కలియ తిప్పి ఉడికించాలి. దగ్గరపడిన తర్వాత కొత్తిమీర తరుగు వేయాలి. దించే ముందు కాస్త నిమ్మరసం కూడా వేస్తే సరిపోతుంది. ఈ ములక్కాడల ఆవకూర రుచిగానూ ఉంటుంది. ఆరోగ్యానికీ మంచిది. ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు తగ్గిపోతాయి. నచ్చితే. మీరూ ఒకసారి చేసి చూడండి. □

# పిల్లల్లో కండ్ల కలక



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి




కంటి తెల్లగుడ్డు, కనురెప్పల లోపలి భాగాన్ని కప్పి ఉంచే పల్చటి పొరని కంజెక్టయివా అంటారు. ఈ కంజెక్టయివాకి వచ్చే వాపునే కండ్లకలక అంటారు. దీన్నే కంజెక్టవైటిస్, పింక్ ఐ, మద్రాస్ ఐ అని అంటారు. ఇది ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా కాని ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాపించే అంటువ్యాధి. ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 6 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 మిలియన్ల పిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 మిలియన్లపిల్లలు కండ్ల కలకతో బాధపడుతున్నారని అంచనా. ఇది 5 సంవత్సరాల లోపు పిల్లల్లో ముఖ్యంగా మగ పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**కారణాలు :** రోగి వయస్సు, కారణాల్ని బట్టి కండ్లకలక రెండు విధాలుగా వస్తుంది.

**న్యూబర్న్ కంజెక్టివైటిస్ :** ఇది చంటి పిల్లలు, సంవత్సరంలోపు పిల్లల్లో వచ్చే కండ్లకలక ఇది 3 రకాలుగా వస్తుంది.

**ఎ. కెమికల్ కంజెక్టివైటిస్ :** ఇది అరుదుగా వచ్చేస్తుంది. ఐనరడాప్స్ వాడిన కొన్ని గంటలకి కళ్ళ వాపు వచ్చి 2-4 రోజుల్లో అదే తగ్గిపోతుంది.

**బి.గోనోకాకల్ కంజెక్టివైటిస్ :** తల్లికి గనేరియా ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, కాన్పు సమయంలో జననేంద్రియ స్రావాల వల్ల పుట్టిన 2-5 రోజులు కళ్ళు ఎర్రబడి వాపుతో చిక్కటి స్రావంతో కన్పించి 1-2 వారాలకి తగ్గుతుంది.

**సి. ఇన్‌క్లూజన్ కంజెక్టివైటిస్ :** క్లామెడియా ట్రాకోమాటిస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల కళ్ళు ఎర్రబడి నీళ్ళు కారుతాయి. ఇది 5-14 రోజులకి తగ్గిపోతుంది.

**చైల్డ్‌హుడ్ కంజెక్టివైటిస్ :** ఇది స్కూల్‌కి పోయే పిల్లల్లో కన్పిస్తుంది. ఇది 3 రకాలుగా వస్తుంది.

**ఇన్ఫెక్షువస్ కంజెఇక్టవైటిస్ :** ఇది బాక్టీరియా మరియు వైరస్ వంటి పిల్లల్లో స్టఫలోకాకస్. స్ట్రెప్టోకాకస్, నాసీరియా గోనోకాక్లై, క్లామిడియా, హీమోఫిలియ వంటి బాక్టీరియా ఇన్ఫెక్షన్స్ వల్ల వచ్చేదాన్ని బాక్టీరియల్ కంజెక్టివైటిస్ అంటారు. 13% మంది పిల్లల్లో ఎడినో వైరస్, హెర్పిస్, ఎంటరో వైరస్,ఇన్ఫెక్షన్స్ వల్ల, వచ్చే దాన్ని వైరల్ కంజెక్టివైటిస్ అంటారు. ఇది బ్రారికైటిస్, న్యూమోనియా చికెన్‌పాక్స్, కోవిడ్ ఎ, మీజల్స్, ఇన్‌ఫ్లుయెంజా, మొలస్కామ్ కంటెజియమ్ వ్యాధుల వల్ల కూడా కంజెక్టివైటిస్ వస్తుంది.

**బి. అలెర్జిక్ కంజెక్టివైటిస్ :** దుమ్ము, ధూళి, పూల పుప్పొడి, సుగంధ ద్రవ్యాలు, గడ్డి, జంతువుల చెత్త, వెంట్రుకాలు, పక్షుల ఈకలు, హే ఫీవర్ మొదలైన వాటి వల్ల వచ్చే కండ్ల కలకనే అలెర్జిక్ కంజెక్టివైటిస్ అంటారు.

**సి. టాక్సిక్ లేదా ఇరిటెంట్ కంజెక్టివైటిస్ :** వాతావరణ కాలుష్యం, సిమ్మింగ్ పూల్స్‌లోని క్లోరిన్, కెమికల్ ఎఫెక్ట్ వల్ల పొగ, మంచు కమికల్స్, కాంటాక్ట్ లెన్స్ వాడేవారిలో, ఎక్కువ రోజులు ఐ నరడాప్స్, మందులు, నదులు, బావులు, మురికి గుంటలలో ఈత కొట్టడం వల్ల, సరిపడని ఇరిటెంట్స్ వల్ల వచ్చే దీన్ని ఇరిటెంట్ కంజెక్టివైటిస్ లేదా టాక్సిక్ లేదా కెమికల్ కంజెక్టివిఐటిస్ అంటారు. □

# ఎలా ఉండాలో చెప్పారా?

**ఎదిగే చిన్నారుల్ని అనుక్షణం కాపలా కాచుకోవాలంటే కష్టమే అలాగని వారి భద్రతను పట్టించుకోకుండానూ ఉండలేం. పిల్లలు ఇంటా, బయటా ఎలా ఉండాలో తెలియజేయాలి. ఆపదలు ముంచుకొచ్చినప్పుడు తమని తాము ఎలా రక్షించుకోవాలో చెప్పాలి. అదెలాగంటారా?**

◦. అమ్మ కొంగు చాటున పెరిగే చిన్నారులకు.. బయట విషయాల గురించి పెద్దగా తెలియకపోవచ్చు. అందరూ మనవాళ్లే అనుకుని ప్రమాదాల్లో పడొచ్చు. అందుకే, కొత్త వారితో ఎలా మెలగాలో నేర్పించాలి. తెలిసినవారే అయినా.. అసహజ ప్రవర్తనతో తమను ఇబ్బంది పెడుతుంటే దాచి పెట్టకూడదు అన్న విషయాన్ని ఆ చిన్ని బుర్రలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాదు, చిన్నారులపై దాడుల్ని అరికట్టాలంటే.. వారు మీతో ప్రతి విషయానీ పంచుకునే స్వేచ్ఛ ఇవ్వాలి. సమస్యలను చెప్పినప్పుడు ఓపిగ్గా విని.. ధైర ం చెప్పగలగాలి. అప్పుడే ఆపద ముంచుకొచ్చినప్పుడు మీకు చెబుతారు.

◦ ఒక్కోసారి అనుకోని ఆపదలు ఎదురుకావొచ్చు. ఇటాంటప్పుడు ఎక్కడ ఉన్నా.. తిరిగి ఇంటికి చేరుకునేలా వారికి కొన్ని సూచనలు చేయాలి. గుర్తులు చెప్పాలి. అంతేకాదు, స్కూలు నుంచి ప్రైవేట్ ఆటో, క్యాబుల్లో ప్రయాణించాల్సి వచ్చినప్పుడు.. ఇంటి రూటు జ్ఞాపకం ఉంచుకునేలా, దారి మారితే గుర్తించేలా చేయాలి. అత్యవర నంబర్లనూ మరిచిపోనివ్వొద్దు. వీలైతే వారి షర్ట్ కాలర్ వెనకాలో, ఖర్చీఫ్‌లోనో చిన్న ఎంబ్రాయిడరీతో ఫోన్‌నంబర్ కుట్టించండి. ఆపత్కాలంలో ఉపయోగపడుతుంది.

◦ పిల్లల పనులను ప్రతి క్షణం కనిపెట్టుకుని ఉండటం కష్టం కావొచ్చు. అలాగని వారికి ప్రాథమిక అవసరాలు, నియమాలు..తెలియకపోతే ఎలా? అందుకే సామాజిక పరిస్థితులూ అర్థమయ్యేలా చేయాలి. నలుగురిలో ఎలా నడుచుకోవాలో తెలియాలి. అంటే, రోడ్లు దాటడం, బస్సులు ఎక్కడం, దిగడం, పోస్టాఫీసుని వినియోగించుకోవడం, వస్తువుల కొనుగోలు వంటివన్నీ నేర్పించండి. భవిష్యత్తులో వారు స్వతంత్రంగా అన్ని పనులూ చేయగలుగుతారు. మంచి వ్యక్తిత్వమూ అలవడుతుంది. □



# అనంత జ్ఞానప్రదాత



**దత్తాత్రేయుని రూపం అపురూపమైంది.** అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగు శునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతార లీల. □

ఆధ్యాత్మికం

# పాత్రల్ని మెరిపిద్దామిలా..



**ఉదయాన్నే ఓ పక్క వంట, ఇంకోపక్క పిల్లలను రెడీ చేస్తుంటాం.** రెండూ ఏకకాలంలో చేయడంతో ఒక్కోసారి పాలు, అన్నం, కూరలు అడుగంటడం, మాడిపోవడం వంటివి తరచూ జరుగుతాయి. వీటిని మామూలుగా వదిలించాలంటే కష్టమే.కానీ ఈ చిట్కాలను ఉపయోగిస్తే సులభంగా కొత్తవాటిలా మెరిపించవచ్చు.

◦ పాత్రలో మాడు ఉన్నంత వరకు నీటిని నింపి, పావు కప్పు వెనిగర్ కలపాలి. తర్వాత స్టౌ మీద పెట్టి మీడియం మంటపై మరిగించాలి. ఇలా మరుగుతున్నప్పుడు పాత్రకు పట్టి ఉన్న ఆహారపదార్థాలు, మొడిమరకలు నెమ్మదిగా పాత్ర నుంచి వేరవుతాయి. తర్వాత స్క్రబ్బర్ లేదా పీచుతో శుభ్రం చేస్తే సులభంగా తొలగిపోతాయి.

◦ నిమ్మకాయలను ముక్కలుగా కోసి పాత్రని సగం నీటితో నింపి, మరిగించి పీచుతో శుభ్రం చేయాలి. నిమ్మలో ఉండే యాసిడ్ గుణాలు పాత్రకు అంటుకున్న మొండి మరకలు, వాసనను తొలగిస్తాయి.

◦ పాత్రలో నీటిని నింపి తగినంత బేకింగ్ సోడా వేసి పదినిమిషాలు మరిగించాలి. లేదా బేకింగ్ సోడాలో వెనిగర్‌ను కలిపి పేస్టులా తయారు చేసి, ఈ మిశ్రమంతో పాత్రలను శుభ్రపరిచినా మంచిదే.

◦. మాడు మరకలను వదిలించడానికి మరకలున్న పాత్రలో ఉల్లితొక్కలను నీటిలో వేసి పావుగంట వేడిచేయాలి. తర్వాత రోజూ ఉపయోగించే సబ్బుతో శుభ్రపరిస్తే సిరి. కొత్తవాటిలా మెరుస్తాయి. □

# రెండోటెస్ట్ తొలిరోజు చెలరేగిన జైస్వాల్



## 179 పరుగులతో జట్టును ఆదుకున్న యువ క్రికెటర్

### తొలిరోజు ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులు

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తో భారత్ జట్టు ఢీకొన్న తొలిరోజు రెండో టెస్టుమ్యాచ్‌లో యువ క్రికెటర్ యశస్విజైస్వాల్ చెలరేగిపోయాడు. అద్భుతమైన సెంచరీ సాధించి జట్టుకు స్కోరు పెంచాడు. విశాఖ వేదికగా ప్రారంభం అయిన రెండో టెస్టులో మొత్తం బ్యాటర్లు సమిష్టిగా రాణించారు. భారత్‌ను ఓపెనర్ జైస్వాల్ ఆదుకున్నాడు. ఇతర బ్యాటర్లు త్వరగానే ఔట్ అవుతున్నా నిలబడి జట్టుస్కోరును 300 దాటించాడు. ఇతర బ్యాటర్లు కనీసం 35 పరుగులు కూడా చేయలేకపోయినా 22 ఏళ్ల జైస్వాల్ ఇదే పిచ్‌పై 179 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. తొలిరోజు ఆటముగిసే సరికి భారత్ ఆరువికెట్ల నష్టానికి 336 పరుగులుచేసింది. ఈమ్యాచ్ కోసం భారత్ తుదిజట్టులో మూడు మార్పులతో బరిలోకి దిగింది. కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, మహమ్మద్ సిరాజ్‌స్థానాల్లో రజత్‌పటీదార్, ముకేష్‌కుమార్, కుల్దీప్ యాదవ్‌లు సైతం జట్టులోకి వచ్చారు. ఓపెనర్లు రాణించడంతో డ్రింక్స్ సమయానికి భారత్ 40/0తో నిలిచింది. ఆ తర్వాత వెంటనే రోహిత్‌శర్మ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. ఇతర బ్యాటర్లు సైతం ఇన్నింగ్స్‌ను షురూచేసినా భారీ స్కోర్లు చేయలేకపోయారు. శుభమన్‌గిల్ 34, శ్రేయస్ అయ్యర్ 27, రజత్‌పటీదార్ 32, అక్షర్‌పటేల్ 27, శ్రీకర్‌భరత్ 17పరుగులుచేసి త్వరత్వరగా ఔట్ అయిపోయారు. భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. ఇతర బ్యాటర్లు విఫలం అవుతున్నా యశస్వి మాత్రం బాధ్యతాయుతంగా బ్యాటింగ్‌చేసాడు. 151 బంతుల్లోనే మూడంకెల స్కోరుచేసిన జైస్వాల్ చివరకు అదేజోరు కొనసాగించాడు. మొత్తంగా తొలిరోజు మొత్తం ఈ యంగ్‌ప్లేయర్ క్రీజులోనే ఉన్నాడు.

257 బంతులు ఎదుర్కొని సుమారు 70కిపైగా స్ట్రైక్‌రేటుతో 179 పరుగులుచేసాడు. తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆరువికెట్ల నష్టానికి భారత్ 336 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్‌తోపాటు రవిచంద్రన్ అశ్విన్ ఐదు పరుగులతోక్రీజులో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్‌బషీర్ రెండు, రెహాన్ అహ్మద్ రెండు జేమ్స్ ఆండర్సన్ ఒకటి, టామ్ హర్టీ ఒక వికెట్‌తీసారు.





## అండర్19లో టీమిండియా క్రికెటర్ల జోరు!

**బ్లూఫౌంటీన్:** దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ టీమ్‌లో భారత్ ఆటగాళ్లు జోరు చూపిస్తున్నారు. మెగా టోర్నీలో ఇప్పటివరకూ అజేయంగా కొనసాగుతున్న భారత్‌నేపాల్‌తో శుక్రవారం జరిగిన సూపర్‌సిక్స్ మ్యాచ్‌లో కూడా చెలరేగింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌చేసిన భారత్ కెప్టెన్ ఉదయ్ సహారన్ 100, సచిన్‌దాస్ 116 సెంచరీలతో కదం తొక్కడంతో నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 297 పరుగులుచేసింది. భారత ఇన్నింగ్స్‌లో ఆదర్శ్‌సింగ్ 21, అర్షిన్‌కులకర్ణి 18, ప్రియాన్షు మోలియా 19 పరుగులుచేసి ఔట్‌కాగా ఈ టోర్నీలో రెండు సెంచరీలు ఒకఅర్థసెంచరీచేసి లీడింగ్‌రన్ స్కోరర్‌గా కొనసాగుతున్న చిచ్చరపిడుగు ముషీర్‌ఖాన్ తొమ్మిది పరుగులతో అజేయంగా నిలిచాడు. నేపాల్ బౌలర్లలో గుల్షన్‌షా మూడు వికెట్లు తీయగా ఆకాశ్‌చాంద్ ఒక వికెట్‌తీసాడు. ఈమ్యాచ్‌లోగెలిస్తే యువభారత్ దర్జాగా సెమీస్‌కు చేరుతుంది. మరో రెండు సూపర్‌సిక్స్ మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా, శ్రీలంక, ఆస్ట్రేలియా వెస్టిండీస్‌జట్లు తలపడుతున్నాయి. శ్రీలంకతో జరుగుతునన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్లనష్టానికి 232 పరుగులుచేసింది. ప్రిటోరియస్ 71, రీలే నార్టన్ 41 నాటౌట్‌గా రాణించారు. లంక బౌలర్లలో విశ్వలాహిరు, తిరుపతి, వడుగే తలోరెండు వికెట్లు తీసారు. విండీస్‌తో జరుగుతున్న మరో సూపర్‌సిక్స్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులుచేసింది. సామ్ కొన్‌స్టాస్ 108తో కదం తొక్కాడు. విండీస్ బౌలర్లలో ఎడ్వర్డ్స్ 3, థోర్న్ రెండు వికెట్లుతీసారు.





## ఇద్దరు దిగ్గజ ఫుట్‌బాలర్ల జట్లమధ్య ఫ్రెండ్లీ మ్యాచ్

**రియాద్:** ఫుట్‌బాల్‌లో ఇద్దరుదిగ్గజాలు ప్రాతినిధ్యం వహిస్తున్న క్లబ్‌లమధ్య నిన్న ఫ్రెండ్లీమ్యాచ్ జరిగింది. రియాద్‌లోజరిగిన ఈమ్యాచ్‌లో ఆర్జెంటీనా స్టార్ లియోనల్ మెస్సీ, పోర్చుగల్ ఐకాన్ క్రిస్టియానో రొనాల్డోప్రాతినిధ్యం వహిస్తున్న ఇంటర్‌మయామీ(అమెరికా) అల్‌నస్రన్(సౌదీ అరేబియా) జట్లు పోటీపడ్డాయి. ఈ మ్యాచ్‌లో రొనాల్డోజట్టు ఆల్‌నస్ర్ మెస్సీ జట్టు ఇంటర్ మయామీపై 6-0 గోల్స్‌తేడాతో విజయం సాధించింది. గాయం కారణంగా క్రిస్టియానో రొనాల్డో ఈమ్యాచ్ మొత్తంలో పాల్గొనలేదు. మెస్సీ మాత్రం కాసేపు అభిమానులను అలరించాడు. సమయపరిమితి నిబంధన కారణంగా మెస్సీగేమ్ చివరిలో కొద్దినిమిషాలు మైదానంలో కనిపించాడు.

రొనాలోనడమెస్సీ ఆడకపోయినా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఫుట్‌బాల్‌ఫ్యాన్స్ ఈమ్యాచ్‌ను ఎంతో ఆసక్తితో తిలకించారు. రొనాల్డో స్టాండ్స్‌లో కూర్చుని మ్యాచ్‌వీక్షించాడు. మ్యాచ్ జరుగుతున్న సమయంలో రొనాల్డో మెస్సీ ముఖాల్లోని హావభావాలకు సంబంధించిన విడియోలు ఫోటోలు నెట్‌లో హల్‌చల్‌చేసాయి. ఈమ్యాచ్‌లో అల్‌నస్ర్ ఆటగాడు బ్రెజిల్‌కు చెందిన టలిస్క హ్యాట్రిక్‌గోల్స్ సాధించగా టెల్లెస్ ఆక్టేవియో, లాపోర్టే తలో గోల్ కొట్టారు.

## ఒలింపిక్స్ టార్చ్‌బేరర్‌గా అభినవ్‌బింద్రా



**న్యూఢిల్లీ:** ఒలింపిక్స్‌లో బంగారు పతకంతో చరిత్రసృష్టించిన షూటర్ అభినవ్‌బింద్రాకు అరుదైన గౌరవం దక్కింది. ఈఏడాది పారిస్ విశ్వ క్రీడల్లో బింద్రా భారత టార్చ్ బేరర్‌గా ఎంపికయ్యాడు. ప్రస్తుతం అథ్లెట్స్ కమిషన్ ఆఫ్‌ది ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ సభ్యుడిగా ఉన్న బింద్రా ఒలింపిక్‌జ్యోతిని వెలిగించనున్నాడు. ఈ గౌరవం దక్కడంతో ఈ మాజీ షూటర్ పట్టలేనంత సంతోషంలో ఉన్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో టార్చ్ బేరర్‌గా ఎంపికయినందుకు చాలా హ్యాపీగా ఉంది. ఒలింపిక్ జ్యోతి శాంతి పట్టుదలకు ప్రతీక. ఈ కాగడా మనందరి ఐక్యత, కలలకు ప్రతిరూపంగా ఉంటుంది.

ఈ గౌరవం నిజంగా చాలా గొప్పది అని బింద్రా తన సోషల్‌మీడియా హ్యాండిల్‌పై పోస్టుపెట్టాడు. ఈజ్యోతిని ఒలింపియాలో మొదట వెలిగిసానతరు. తర్వాత ఆదేశంలో ముగిసాక ఆజ్యోతిని సముద్ర మార్గం గుండా పెద్ద ఓడలో ఫ్రాన్స్‌కు తరలిసానతరు. ఏప్రిల్ 16 నుంచి జులై 26 వరకూ ఒలింపిక్ టార్చ్ రిలే జరగనుంది. ఈ రిలేలో బింద్రా ఒలింపిక్ కాగడానున వెలిగించనున్నాడు. 68 రోజులపాటు జరిగే ఈ రిలే వివిధ దేశాలకు చెందిన పదివేలమంది అథ్లెట్లు పాల్గొంటారు. 2018 బీజింగ్ ఒలింపిక్స్‌లో బింద్రా రికార్డుసాధించాడు. 10 మీటర్లఎయిర్‌పిస్టల్ విభాగంలో స్వర్ణపతకంతో మువ్వన్నెల జెండాను రెపరెపలాడించాడు. వెండిపతకంతో రాజ్యవర్ధన్‌సింగ్‌రాతోడ్ నెలకొల్పిన రికార్డునుబ్రేక్‌చేసాడు. జులై 26వ తేదీన పారిస్‌లో ఒలింపిక్స్ షురూ అవుతున్నాయి. ఆగస్టు 11వ తేదీ ఈ మెగా టోర్నీ ముగుస్తుంది.

## ఆమూడు టెస్టులకూ కోహ్లీ అనుమానమే!



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు వ్యక్తిగత కారణాలతో దూరమైన టీమిండియా స్టార్ బానయటర్ విరాట్‌కోహ్లీ మిగిలిన మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటాడా అన్నది సందేహంగానే ఉంది. కోహ్లీప్రస్తుతం భారత్‌లో లేదని, చివరి మూడు టెస్టుల్లో ఆడేది అనుమానమేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో ఓటమి, మరోవైపు గాయాల బెడద టీమిండియాను కలవర పెడుతున్నాయి. ఇప్పటికే కెఎల్‌రాహుల్, జడేజాలు జట్టుకు దూరం అయ్యారు. కోహ్లీ మిగతా మ్యాచ్‌లకు అందుబాటులోకి రాకపోతే టీమిండియాకు పెద్ద లోటే. తొలిరెండు టెస్టులకు గాయం వల్లఎంపికకాని షమీ ఎప్పుడూ అందుబాటులోకి వచ్చేదీ తెలియడంలేదు. మిగిలిన సిరీస్‌కోసం జడేజా తిరిగి జట్టులోకి రావడం కూడా అనుమానమే అని అంటున్నారు. ఇంగ్లండ్‌తో రెండో టెస్టు విశాఖలోనరపారంభం అయింది. తుదిజట్టులో సర్ఫరాజ్‌కు అవకాశం దక్కలేదు. రజత్‌పటీదార్ అరంగేట్రంచేసాడు. యశస్వి సెంచరీతో ఆకట్టుకున్నాడు. తొలిటెస్టులో ఓటమి పాలయిన టీమిండియా సిరీస్‌లో వెనకబడిపోకుండా ఉండాలంటే ఈ టెస్టులో గెలిచి తీరాలి.

# వాణిజ్యం

## ఈక్విటీల్లో ఒక్కనెలలోనే 3.01 బిలియన్ డాలర్లు విత్‌డ్రా

**ముంబై, , ఫిబ్రవరి 2:** స్టాక్ మార్కెట్లలో జనవరి నెలలోనే 301 కోట్ల డాలర్ల ఈక్విటీ వాటాలను విక్రయించడం వల్ల మార్కెట్లలో ఒత్తిడిపెరిగింది. ఇన్వెస్టర్లు జాగ్రత్తగా ట్రేడింగ్ చేస్తూ లాభాల స్వీకరణకే మొగ్గుచూపిస్తున్నారు. మొత్తంగా చూస్తే ఇన్వెస్టర్లు 2023లో 21.4 బిలియన్ డాలర్ల విలువైన వాటాలకు పెట్టుబడులు పెట్టారు. గడచిన మూడేళ్లలో అత్యంత ఎక్కువ మొత్తం ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చింది. దీన్నిబట్టి చూస్తే 40శాతం విదేశీ పెట్టుబడులు చివరి రెండునెలల్లోనే వచ్చినట్లు తెలుస్తోంది. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ కూడా 19శాతానికిపైగా లాభాలబాటన పడింది. వరుసగా ఎనిమిదో సారి మార్కెట్లు భారీ ఎతున లాభాలు చవిచూసాయి. చైనాకు విదేశీ నిధుల రాక తగ్గడం ఆ ప్రభావం కాస్తా భారత్ మార్కెట్లకు వరంగా మారడంతోజనవరిలో పెట్టుబడులు కొన్ని విత్‌డ్రా అయినా ఏడాది మొత్తంగా చూసుకుంటే విదేశీ పెట్టుబడులు భారీగా సమకూరాయి. విదేశీ ఇన్వె స్టర్లు ఒక్క జనవరి నెలలో మాత్ర మే అమ్మకాలు జరిపారు. ఎందుకంటే అమెరికా ట్రెజరీ రాబడులు పెరుగుతున్నాయి. అందు లోనూ యుఎస్ ఫెడ్ రిజర్వు మార్చిలో వడ్డీరేట్ల కోత ఉండవచ్చన్న అంచనా లతో పెట్టుబడులన్నింటినీ ఇతర విభాగాలకు మళ్లించారు. వీటికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు కూడా ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ జరిపేందుకు కారణం అవు తున్నాయి. డిసెంబరులో కొంత మేర పెట్టుబడులు తగ్గినా విదేశీ ఇన్వెస్టర్లు 66,135 కోట్లవరకూ పెట్టుబడులు ఏడాది మొత్తంగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టడంతో కొంతమేర రికవరీ అయింది. సంస్థాగత విదేశీ ఇన్వెస్టర్లు 25,744 కోట్లరూపాయలు జనవరిలో విత్‌డ్రా చేసారు. ఒక ఏడాదిలో ఇంత పెద్దభారీ మొత్తం విత్‌డ్రాచేయడం ఇదే మొదటి సారని



జాతీయ సెక్యూరిటీ డిపాజిటరీ నివేదికలు చెపుతున్నాయి. విదేశీ ఇన్వెస్ట ర్లు గడచిన రెండేళ్లుగా ఒక్క జనవరిలో నే పెట్టుబడులను విత్‌డ్రా చేస్తున్నారు. ఎఫ్‌పిఐలు 28,252 కోట్ల రూపాయల వరకూ గత ఏడాది జనవరిలో విత్‌డ్రా చేసారు. అదే ధోరణి 2022లో కూడా కొనసాగింది. ఆ ఏడాది 33,303 కోట్లు ఈక్విటీ మార్కెట్లనుంచి విత్‌డ్రాచేసా రు. ఇతరవర్ధమాన మార్కెట్లతో పోలిస్తే భారత్‌లోనే జనవరిలో ఎక్కువ పెట్టు బడులను విత్‌డ్రా చేసుకున్నారు. ఒక్కనెలలోనే 3.14 బిలియన్ డాలర్లవరకూ విత్‌డ్రా అయినట్లు మార్కెట్ నిపుణులు అంచనావేసారు. వాస్తవానికి భారత్‌కు విదేశీపోర్టుఫోలియో పెట్టుబడులు భారీమొత్తంలో వస్తుంటాయి. థాయిలాండ్, ఫిలిప్పైన్స్, ఇండోనేసియా, మలేసియా, వియత్నాం దేశాల్లో విదేశీ ఇన్వె స్టర్లు ఎక్కువశాతంవాటాలు విక్రయిస్తుంటారు. కరెన్సీమార్కెట్లలో ఎఫ్‌పిఐలు ఎక్కువ విక్రయిస్తున్నారు. ఆటోమొబైల్, ఆటో విడిభాగాలు, మీడియా వినోదరంగం, ఐటి రంగాల్లోనే ఎక్కువ విత్‌డ్రాచేసుకుంటున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 440 పాయింట్లు పెరిగి 72,085 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 156పాయింట్లు పెరిగి 21,853 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, నెస్లే ఇండియా, టాటామోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఏసియన్ పెయింట్స్, ఎస్‌బిఐఎన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐసిఐసిఐ బాంకు,మారుతి సుజుకి, టైటాన్ కంపెనీ, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అలాగే వాహనాల ధరలను కూడా పెంచింది. టాటా మోటార్స్ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో నికరలాభం, ఆదా యంలో బలమైన వృద్ధిని చూసే అవకాశం ఉండడంతో టాటా మోటార్స్ షేర్లు పెరిగాయి. అక్టోబరు-డిసెంబరు కాలానికి ఎంఫాసిస్ ఏకీకృత నికర లాభం రూ.373.6 కోట్ల రూపాయలుగా నమోదు చేసింది. బలహీనమై ఆపరేటింగ్ నంబర్ల కారణంగా గత త్రైమాసికంతో పోలిస్తే 4.7శాతం పడిపోయింది. ఈ త్రైమాసికంలో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం వరుసగా 1.9శాతం పెరిగి 3,338 కోట్ల రూపాయలకు చేరుకుంది. పేటిఎం షేర్లు శుక్రవారం కూడా భారీగా పడిపోయాయి. స్టాక్ 20శాతం పడిపోయి లోయర్ సర్క్యూట్‌కు చేరింది. జెఎస్‌డబ్ల్యూ, విప్రో, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, సన్ ఫార్మా, డాలర్, ట్రెజరీ దిగుబడులు తిరోగమించడంతో శుక్రవారం బంగారం ధరలు పెరిగాయి. స్పాట్ బంగారం 0.1 శాతం పెరిగి ఔన్స్‌కు 2,056కి చేరుకుంది. బులియన్ ఈ వారంలో ఇప్పటి వరకు దాదాపు రెండు శాతం పెరిగింది.



## కేంద్రానికి ఆర్‌బిఐ రూ.87వేల కోట్ల డివిడెండ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** కేంద్ర ప్రభుత్వానికి యేటా భారీ డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ బ్యాంకు ఆఫ్ ఇండియా ముందుకొస్తునే ఉంటుంది. తమ వద్ద ఉన్న మిగులు నిధుల నుంచి రూ.87,416 కోట్లు డివిడెండ్‌గా చెల్లించేందుకు ఆర్‌బిఐ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ బృందం గతేడాది మే నెలలో ఆమోదం తెలిపింది. 2022తో పోలిస్తే ఈ మొత్తం మూడింతలు అధికం కావడం విశేషం. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనూ ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థలనుంచి రూ.1.02 లక్షల కోట్ల డివిడెండ్ రానుందని బడ్జెట్‌లో ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో రూ.1.04 లక్షల కోట్ల డివిడెండ్ ఆదా యాన్ని ప్రభుత్వం పొందే అవకాశం ఉంది. ఇది కిందటేడాది బడ్జెట్‌లో వేసిన అంచనా రూ.48వేల కోట్ల కంటే చాలాఎక్కువ. సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ (సిపిఎస్‌ఇ)ల నుంచి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.43 వేల కోట్ల డివిడెండ్ ఆదాయం వస్తుందని బడ్జెట్ అంచనా వేసింది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో ఆర్‌బిఐ, ప్రభుత్వ ఫైనాన్షియల్ సంస్థల నుంచి రూ.39,961 కోట్ల డివిడెండ్‌ను కేంద్రం అందుకుంది. మొత్తంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్‌బిఐ, ప్రభుత్వ బ్యాంకులు, ఇతర గవర్నమెంట్ కంపెనీల నుంచి కేంద్రానికి రూ.1,54,407 కోట్ల డివిడెండ్ ఆదాయం రాబో తుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2024-25లో ఈ మొత్తం డివిడెండ్ రూ.1.50 లక్షల కోట్లు అందుతుందని తెలిసింది.



## ఆటోమొబైల్ సేల్స్‌లో మారుతి హవా!




**ముంబై,, ఫిబ్రవరి 2:** ప్యాసింజర్ కార్ల అమ్మకాల్లో జనవరి నెలలో వివిధ కంపెనీలు కొంతమేర మెరుగుపడ్డాయి.. దేశంలోనే అతిపెద్ద కంపెనీగా ఉన్న మారుతి సుజుకి 13.2శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. అమ్మకాలు పెరగడాన్ని బట్టిచూస్తే వినియోగదారుల్లో ఎక్కువ కొనుగోలు ఆసక్తి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సుమారు 50శాతానికిపైగా కార్ల కొనుగోళ్లపై ఆసక్తి పెరిగిందని దీనివల్ల ఆటోమొబైల్ రంగంలో ఆర్థిక పరిపుష్టి కూడా పెరుగుతున్నట్లు ఈ రంగ నిపుణులు చెపుతున్నారు. జనవరి నెలలో మారుతిసుజుకి విక్రయాలు 13.2శాతం పెరిగి 1,66,802 యూనిట్లు దేశీయ మార్కెట్లలోనే నవిక్రయించింది. పోటీ సంస్థ హుండై కూడా 14శాతం అమ్మకాలు పెంచుకోగలిగింది. 57,115 యూనిట్లను విక్రయించింది. అదేవిధంగా టాటా మోటార్లు కూడా 12శాతం అమ్మకాలు పెంచుకుంది. జనవరిలో 54,033 యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించిన సంస్థ గత ఏడాది ఇదే జనవరిలో 48,289 యూనిట్లు విక్రయించింది. అలాగే మహీంద్రా అండ్ మహీంద్ర ఎస్‌యువి ప్రత్యేకత ఉన్న కంపెనీ మొత్తంగా అమ్మకాలు 31శాతం పెరిగాయి. 43,068 యూనిట్లకు పెరిగింది. టయోటా కిర్లోస్కర్ మోటార్స్ కూడా నెలవారీ యూనిట్లు 92శాతం పెరిగాయి. 24,609 యూనిట్లు విక్రయించింది. ఈ ఏడాది మార్కెట్లను మరింతగా విస్తరించాలని చూస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిపై కంపెనీ ఎక్కువ ఫోకస్ పెంచింది. హోండా కార్లలో అమ్మకాలు 11శాతం వార్షిక వృద్ధిని నమోదుచేసింది. 8681 యూనిట్లు విక్రయించింది. కొత్తమోడళ్ల రాక తమకు మార్కెట్ వాటాను పెంచిందని కంపెనీ అధిపతులు పేర్కొంటున్నారు. గత ఏడాదితోపోలిస్తే ఈ ఏడాది జనవరిలో మొత్తంగా కీలకమైన ఆటోమొబైల్‌కంపెనీలన్నీ కూడా కార్ల అమ్మకాల్లో వృద్ధిని నమోదుచేసాయని ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య సియామ్ పేర్కొంటోంది.

## 'పేటిఎం పనిచేస్తోంది'..యూజర్లకు సంస్థ సిఇఒ భరోసా..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షల వల్ల పేటిఎం కార్యకలాపాలపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో సంస్థ వ్యవస్థాపకుడు విజయ్‌శేఖర్ శర్మ స్పందించారు. పేటిఎం పనిచేస్తోందని, ఫిబ్రవరి 29 తర్వాత యధావిధిగా కొనసాగుతుందని శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. 'పేటిఎంకు మద్దతుగా నిలుస్తున్న ప్రతి వినియోగదారుడికీ సెల్యూట్ చేస్తున్నా. ప్రతి సవాల్‌కూ ఓ పరిష్కారం ఉంటుంది. నిబంధనలకు లోబడి దేశానికి సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నాం. చెల్లింపుల వ్యవస్థలో భారత్ తీసుకొస్తున్న వినూత్న ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు లభిస్తూనే ఉంటాయి' అని విజయ్ శేఖర్ వ్యాఖ్యా నించారు. ఈ నెల 29 తర్వాత డిపాజిట్లు స్వీకరిం చొద్దని, వాలెట్‌లు- ఫాస్ట్ ట్యాగ్‌లు టాప్‌అప్ చేయొ ద్దంటూ పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. అయితే దీనివల్ల ప్రస్తుతం రుణాలు, బీమాపంపిణీ, ఈక్విటీ బ్రోకింగ్ లాంటి ఆర్థిక సేవలపై ప్రభావంఉండదని పేటిఎం గురువారం స్పష్టం చేసింది. పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్ బాక్స్, పేటిఎం కార్డుమెషీన్ లాంటి ఆఫ్‌లైన్ మర్చంట్ పేమెంట్ నెట్‌వర్క్‌సేవలు యధాతథంగానే కొనసాగుతాయని, కొత్త ఆఫ్‌లైన్ మర్చంట్స్‌ను నియమించుకుంటామని తెలిపింది. పిపిబిఎల్‌పై ఆర్‌బిఐ ఆంక్షల నేపథ్యంలో వన్97 కమ్యూనికేషన్స్ షేరు వరుసగా రెండోరోజు శుక్రవారం కుదేలైంది. బిఎస్ఇలో 20శాతం క్షీణించి రూ.487.05 వద్ద లోయర్ సర్క్యూట్‌కు చేరింది. ఎన్ఎస్ఇలోనూ 20శాతం క్షీణించి రూ.487.20కి చేరింది. ఫలితంగా పేటిఎం మార్కెట్ విలువ 30,941.15 కోట్ల రూపాయలకు పరిమితమైంది.




## శాంసంగ్‌ను దాటేసిన ఆపిల్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2:** ఆపిల్ సంస్థ తాజాగా త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా కంపెనీ సిఇఒ టిమ్ కుక్ భారత్‌లో కంపెనీ పనితీరుపై స్పందించారు. ఆదాయపరంగా గత త్రైమాసికాల రికార్డును అధిగమించినట్లు తెలిపారు. ఇది భారత్‌లో ఆపిల్ ఉత్పత్తులకు పెరుగుతున్న ఆదరణను సూచిస్తుందన్నారు. ఆదాయంలో శాంసంగ్‌ను ఆపిల్ దాటేసిందని కొద్దిరోజుల క్రితం కౌంటర్ పాయింట్ అనే టెక్నాలజీ మార్కెట్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. దీనిపై తాజాగా టిమ్ స్పందించారు. 'అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో కంపెనీ రెండెంకెల వృద్ధిని సాధిస్తోంది. మలేసియా, మెక్సికో, ఫిలిప్పీన్స్, పోలండ్, తుర్కియే, ఇండోనేషియా, సౌదీ అరేబియా, చిలీ సహా భారత్‌లోనూ డిసెంబరు త్రైమాసికంలో ఆపిల్ అమ్మకాలు రికార్డుస్థాయిలో జరిగాయి' అని తెలిపారు. గత యేడాదిలో కోటి యూనిట్ల సరఫరాతో తొలిసారిగా ఆదాయ పరంగా అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. కొన్నేళ్లుగా భారత్ మార్కెట్‌పై దృష్టిసారించిన ఆపిల్ ఢిల్లీ, ముంబై నగరాల్లో స్టోర్‌లను ప్రారంభించింది. 2027 నాటికి మరో మూడు చోట్ల ఏర్పాటు చేయనుంది. అమెరికా, యూరప్ తర్వాత ఆసియా ప్రాంతంలో ఆపిల్ రిటైల్ మార్కెట్‌ను విస్తరించాలనే లక్ష్యంతో వీటిని నెలకొల్పనున్నట్లు కంపెనీ తెలిపింది.

## ఇండిగో నికరలాభం రూ.2998 కోట్లు

**ముంబై, ఫిబ్రవరి :** ప్రైవేటు రంగంలోని విమానయాన సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ నికరలాభాలు వరుసగా మూడో త్రైమాసికంలో మార్కెట్ నిపుణుల అంచనాలు అధిగమించాయి. ఇండిగో నికరలాభం 19శాతం పెరిగి 2998 కోట్ల రూపాయలు నమోదయింది. మార్కెట్ నిపుణులు అంచనాలప్రకారం చూస్తే 2519 కోట్ల రూపాయలు ఉంటుందన్న అంచనాలు మరింతపెరిగి 2998కోట్లకు లాభాలను చేర్చింది. రాబడులు 30శాతం పెరిగి 19,452కోట్లకు చేరాయి. అదే మార్కెట్‌సర్వేల్లో 18,266 కోట్ల వరకూఉన్నాయి. పన్నుల చెల్లింపులకుముందు లాభాలు 40శాతం పెరిగి 5200కోట్లుగా ఉన్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.